డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-కాశినాయన

రాష్ట్రంలో రెండు లక్షల పైగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సిపిఎస్ ఉద్యోగులకు డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సిపిఎస్ రాష్ట్ర కన్వీనర్ యు.సుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ పిఆర్‌సి, డిఎ బకాయిలు వారి పిఎఫ్ ఖాతాలో జమ చేశారని, సిపిఎస్ ఉద్యోగులకు మాత్రం 10 శాతం వారి ప్రాన్ అకౌంట్లకు, 90 శాతం వారి వ్యక్తిగత అకౌంట్లకు జమ చేయకుండా కాలయపన చేయడం సమంజసం కాదని తెలిపారు. ఇప్పటికీ ఒక్కొక్క ఉద్యోగికి లక్షల్లో చెల్లించాల్సి ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బకాయిలను జమ చేయాలని కోరారు.

వామ్మో..ఇసుక

జిల్లాలో ఇసుక ధర బంగారాన్ని తలపిస్తోంది. జిల్లాలోని ప్రధాన నదీ పరీవాహక ప్రాంతాల్లో వరదలు ప్రవహిస్తున్న నేపథ్యం ధరల పెరుగుదలకు కారణమవుతోంది. కడప జిల్లాలో రెండు, అన్నమయ్య జిల్లాలో మూడు రీచ్‌ల్లోనే ఇసుక లభ్యమవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా జిల్లా అవసరాలకు సరిపడా ఇసుక లభించడం లేదు. జిల్లాలో ఇసుక కొరత ఏర్పడిన నేపథ్యంలో సామాన్యులకు అందని మానిపండును తలపిస్తోంది. టిప్పర్ ఇసుక రీచ్ దగ్గరే రూ.28 వేలు చెల్లించాల్సి వస్తోందనే వాదన వినిపిస్తోంది. ఇసుక రీచ్‌ల దగ్గర నుంచి వినియోగదారునికి చేరువయ్యే సరికి రెట్టింపు ధరల్ని చెల్లించాల్సి రావడం ఆందోళన కలిగిస్తోంది.

రెండు రీచ్‌ల్లోనే లభ్యత
టిప్పర్ ధర రూ.28 వేలు!
స్టాక్ పాయింట్లు వెలవెల

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాల్లో 8.15 లక్షల టన్నుల ఇసుక సేకరణకు ప్రతి పాదనలు మైన్స్ జిల్లా అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. కడప జిల్లాలో మూడు లక్షల టన్నులు, అన్నమయ్య జిల్లాలో 5.15 లక్షల టన్నుల ఇసుక నిల్వ చేయాలని ప్రతిపా దించింది. ఉమ్మడి జిల్లాలో 11 స్టాక్‌పాయింట్ల ద్వారా రూ.340 నుంచి రూ.587 ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీల వసూలుకు ప్రణాళికను సిద్ధం చేసింది. సీనరేజీ, స్టాక్ పాయింట్ల నిల్వ, డిఎంఎఫ్ పన్ను, సెక్యూరిటీ తదితర ఐదు రకాల పన్నులతో కూడిన విధానాన్ని ప్రకటించింది. ఇసుక విధానం ప్రకారం ధరల్ని పరిశీలిస్తే పాత విధానానికి భిన్నంగా ఏమీ లేదనే విమర్శవినిపిస్తోంది. రెండు నెలల కిందట నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పన్నులు వసూలు చేస్తూ ఉచిత ఇసుక విధానం ఎలా అవుతుందని సభ్యులు నిలదీయడంతో మంత్రి మండిపల్లి నీళ్ల నమిలిన సంగతి తెలిసిందే. ఎన్నికల ముంగిట వైసిపి సర్కారు నిల్వ చేసిన ఇసుక డంపులను ఖాళీ చేయడంతో స్టాక్ పాయింట్లలో ఇసుక సమస్య ఉత్పన్నమైంది. ఇసుక లభ్యత ప్రశ్నార్థకంగా మారింది. రెండ్రోజుల కింద ఓ గ్రూపు టెండరు దక్కించుకుని 25 వేల క్యూబిక్ మీటర్ల మేరకు స్టాక్ పాయింట్లకు తరలించడం ఊరట కలిగించడం మినహా ఎటువంటి ప్రయోజనం చేకూరలేదు.

మదనపల్లెలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక

ఇసుక రీచ్‌లు రెండే!

జిల్లాలో పెన్నా, కుందూ, పాపాఘ్ని, బహుదా, చిత్రావతి నదీ పరీవాహక ప్రాంతాలు ఉన్నాయి. నదీ పరీవాహక ప్రాంతాల కింద 13 నుంచి 16 ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. కానీ వర్షాకాలం, వరద ప్రవాహాలు రానున్న నేపథ్యంలో జిల్లాలోని కొండాపురం, గండికోట, చిత్రావతి నదీ పరీవాహక ప్రాంతాల పరిధిలోని ఏటూరు, పి.అనంతపురం ఇసుక రీచ్‌లకు పరిమితం కావాల్సి వస్తోంది. అన్నమయ్య జిల్లాలో రాజంపేట మండల పరిధిలోని ఆర్,బుడుగుంటపల్లి-1,ఆర్, బుడుగుంటపల్లి-2, ఆర్, బుడుగుంటపల్లి-3 ఇసుక రీచ్‌లు ఉన్నాయి. సదరు రీచ్‌ల నుంచి జిల్లా నలుమూలలకు ఇసుకను సరఫరా చేయాల్సి వస్తోంది. కొండాపురం, గండికోట, చిత్రావతి నదీ పరీవాహక ప్రాంతాల నుంచి ట్రాక్టర్ రూ.ఆరు వేలు, టిప్పర్ ఇసుక రూ.28 వేలు చెల్లించుకోవాల్సి వస్తోంది. సదరు ఇసుక రీచ్‌ల నుంచి కడప జిల్లా సరిహద్దు ప్రాంతాలకు చేరుకునే సరికి రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు ముట్టజెప్పుకో వాల్సి వస్తోందనే వాదన వినిపిస్తోంది.

జోరుగా అక్రమ రవాణా!

జిల్లాలోని ఇసుక రీచ్‌ల నుంచి అక్రమ రవాణా జోరుగా సాగు తోంది. స్టాక్ పాయింట్ల నుంచి ట్రాక్టర్ రూ.ఆరు వేల చెల్లించాల్సి వస్తోంది. కొందరు ఇసుకాసురులు రూ.ఆరు వేల ఇసుకను రూ.రెండు వేలకు తరలిస్తూ పెద్దఎత్తున సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వైసిపి హ యాంలో టిప్పర్ ఇసుక రూ.28 వేలు చెల్లించాల్సి రావడం తెలిసిందే. తాజాగా కూటమి సర్కారు హయాంలోనూ రూ.28 వేలు చెల్లించాల్సి రావడంలో వ్యత్యాసమేమీ కనిపించకపోవడం లేదని వాపోవడం గమనార్హం. దీనిపై కడపకు చెందిన ఓ రియల్టర్ స్పందిస్తూ వైసిపి హయాంలోని టిప్పర్ ఇసుక ధరను రూ.28 వేలను పోల్చి డైరీలోని ఇసుక ధరల లెక్కలను చూపించడం ధరల పెరుగుదల తీవ్రతకు అద్దం పడుతోంది.

ఇసుక రీచ్‌లు పెంచాలి

ఇసుక రీచ్‌లను పెంచితే సమస్య తీవ్రత తగ్గుతుంది. అక్టోబర్ 15 వరకు రివర్ బెడ్లలో ఇసుక తవ్వకాలు చేపట్టరాదనే సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేయలేదు. ఫలితంగా ఇసుక కొరత, ధరలతో ఇబ్బందులు ఉన్నాయి. **- రవిప్రసాద్, మైన్స్ ఎడి, కడప.**

పారదర్శకంగా ఇసుక సరఫరా : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ విధానం జిల్లాలో చట్టబద్ధంగా, సజావుగా, సులభతరంగా సాగేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జెసి అదితి సింగ్‌తో కలిసి కలెక్టర్ ఇసుక రవాణా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 22న ఇసుక రవాణా కాంట్రాక్టర్లు, జిల్లా రవాణా శాఖ అధికారులు, మైనింగ్ అధికారులతో కలిసి ఇసుక స్టాక్ పాయింట్ నుంచి వినియోగదారుని ఇంటి వరకు ఇసుకను సరఫరా చేసేందుకు రవాణా చార్జీలను నిర్ణయించామని పేర్కొన్నారు. టన్ను ఇసుకను స్టాక్ పాయింట్ నుండి వినియోగదారుల ఇంటి వరకు చేర్చేందుకు కిలోమీటరుకు రూ.9 ల చొప్పున రవాణా ఛార్జీలు తీసుకుంటారని తెలిపారు. ఇసుక పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం ఇసుక నిర్వహణ ఛార్జీలు మాత్రమే తీసుకుంటోందని, ప్రజలపై ఎలాంటి పన్ను భారం మోపడం లేదని స్పష్టం చేశారు.జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ఇసుక రవాణా చార్జీలను అతిక్రమించి అదనపు ఛార్జీలను వసూలు చేస్తే.. టోల్ ఫ్రీ నెం : 08562 246344 (జిల్లా కలెక్టరేట్ లోనికంట్రోల్ రూమ్) కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఇసుక అందుబాటులో ఉన్న ఎర్రబల్లి (విఎన్ పల్లిమండలం) కె.వెంకటాపురం (కొండాపురం మండలం), పి అనంతపురం (కొండాపురం మండలం), జ్యోతి (సిద్దవటం మండలం), పగడాలపల్లి (పెండ్లిమర్రి మండలం) మొదలైన 5 స్టాక్ పాయింట్ల నుండి ఇసుక సరఫరా జరుగుతోందన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినా, ఇసుకను బ్లాక్ మార్కెట్ చేసినా ఎవరిని ఉపేక్షించేది లేదని, చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ప్రతి మండల తహశీల్దార్లు, ఎంపిడిఒలు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోతో సమన్వయం చేసుకుంటూ వెళ్తున్నామన్నారు. ఇసుక రవాణాలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా, ఇసుక డిపోల వద్ద ట్రాన్స్‌పోర్టు వాహనాల క్యూ అధికంగా లేకుండా ప్రజలకు పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. సమావేశంలో శాండ్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ విమలమ్మ, డిటిసి మీరా ప్రసాద్, శాండ్ స్టాక్ స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

ఐదేళ్లు చాలా ఇబ్బంది పెట్టారు

'నన్ను బెదిరించిన' సిసి ఫుటేజ్ ఏమైంది?
'వివేకా' హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి

ప్రజాశక్తి - కడప అర్బన్

వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారానని కోపంతో అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, భారతిరెడ్డి, దేవిరెడ్డి శంకర్‌రెడ్డి తనను టార్గెట్ చేసి ఐదేళ్ల చలా ఇబ్బంది పెట్టారని అప్రూవర్ దస్తగిరి రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప సెంట్రల్ జైల్లో 2023, నవంబర్ 28న తాను జైల్లో ఉన్న సమయంలో దేవి రెడ్డి చైతన్య రెడ్డి నన్ను బెదిరించిన సిసి ఫుటేజీ ఏమైందని ప్రశ్నించారు. తన తోటి ఖైదీలను కూడా విచారించవచ్చని పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవి ఆరోజు జైల్లోనే ఉన్నారని తెలిపారు. ఆయన్ను సాక్షి కింద వేసుకుని విచారించాలని కోరారు. వీటన్నిటిపై కోర్టుకు వెళతానని పేర్కొన్నారు. ఎస్‌పి దృష్టికి కూడా తీసుకు వెళతానని చెప్పారు. కూటమి ప్రభుత్వానికి వైఎస్ వివేకానంద కేసు చాలెంజ్‌గా తీసుకుందని తాను భావిస్తున్నానని తెలిపారు. ఈ విషయాన్ని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ప్రస్తావించారని గుర్తు చేశారు. వివేక హత్య కేసులో తాను కూడా తప్పు చేశానని పేర్కొన్నారు. తన పైనా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సిబిఐని ఎందుకు అడ్డుకున్నారు, బెదిరించారని ప్రశ్నించారు. జైల్లో తనను బెదిరించిన వారిపై ఫిర్యాదు చేసేందుకు వచ్చానని చెప్పారు. కొత్త ఎస్‌పి దృష్టికి తన బాధను తెలియజేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిందితులకు శిక్ష పడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కలుస్తానని చెప్పారు. ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న దస్తగిరి

విద్యుత్ అమరవీరుల
సంస్మరణ సభను జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్

వామపక్షాల ఆధ్వర్యంలో కడప నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఈనెల 28న నిర్వహించే విద్యుత్ అమరవీరుల సంస్కరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామనూరు శ్రీనివాసులు రెడ్డి, బి. దస్తగిరి రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న ఆనాటి పాలకులు ప్రపంచ బ్యాంకు షరతులో భాగంగా విద్యుత్ ఛార్జీల పెంపునకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. దీనికి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం వామపక్షాలు, కాంగ్రెస్ శ్రేణులు కలిసి పెద్ద ఎత్తున పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఉద్యమం నిర్వహించాయని పేర్కొన్నారు. ఆ ఉద్యమం అనంతరం చలో హైదరాబాద్ పిలుపునిచ్చారని తెలిపారు. 60 మంది శాసనసభ్యులు ఆమర నిరాహార దీక్ష చేస్తున్నా అప్పటి ప్రపంచ బ్యాంకు విధానాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రదర్శన చేస్తున్న కార్యకర్తల పైన లాఠీలు, తూటాలు ఉపయో గించారన్నారు. ఈ దాడుల్లో సిఐటియు, సిపిఎం, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు ముగ్గురు ప్రాణాలు అర్పించారని పేర్కొన్నారు. వారికి స్ఫూర్తిగా బుధవారం జరంగబోయే సంస్కరణ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నేటి పాలకులు తిరిగి విద్యుత్తులో స్మార్ట్ మీటర్ల వ్యవస్థను తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రక్రియ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు, నివాస గృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిం దన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాదేశాలకు లొంగి రాష్ట్రంలోని నివాస గృహాలకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెట్టాలని గత వైసిపి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అదే విధానాన్ని తెలుగు దేశం కూటమి ప్రభుత్వం అమలుకు సిద్ధపడడం సరికాదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కొనసా గించడానికి నిర్ణయించు కోవడం ఏమిటని ప్రశ్నించారు. విజయవాడతో సహా పలు ప్రాంతాల్లో అదానీ సంస్థకు చెందిన మీటర్లను తెచ్చి విద్యుత్ కార్యాలయాల్లో భద్రపరుస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. ఆదాని, షిర్డీ సాయి తదితర కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని పేర్కొన్నారు. బిగించిన మీటర్లను తొలగించాలని తెలిపారు. అప్పుడే నిజమైన విద్యుత్ ఉద్య మంలో అమరులైన వారికి మనం నివాళులు అర్పించడం అవుతుందని చెప్పారు. కార్యక్రమానికి వామపక్ష జిల్లా కార్యదర్శి, ప్రజాతంత్ర వాదులు పాల్గొ ంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఎద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు-నేడు పనులలో ప్రభుత్వ సొమ్ము కాజేసిన ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఇంటర్మీడియట్ డివిఇఒ వెంకటసుబ్బయ్యకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వం నాడు - నేడు పనులు కోసం రూ.1.15 కోట్లు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కానీ అక్కడ పూర్తిస్థాయిలో పనులు జరగలేదని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ రూ.53 లక్షలు ఇంతవరకు వచ్చిందని, ఇంకా మిగతా బకాయి రావాలని తెలిపారని, కానీ ఎస్‌ఎఫ్ఐ నాయకులు అక్కడ వెళ్లి చూడగా పాత భవనాలకు రంగులు పూసి ఎటువంటి మరమ్మతులు చేయకుండా, తరగతి గదులలో సీలింగ్ పెచ్చులు ఊడి పడుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఉన్న పాత భవనం మెటీరియల్‌ను నూతన భవనం కోసం వాడి ఎక్కువ మొత్తంలో బిల్లులు పెట్టి పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. కళాశాల ప్రహరీ కూడా నాసిరకంగా కట్టారన్నారు. ప్రభుత్వ సొమ్మును కాజేసిన ప్రిన్సిపల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే సస్పెండ్ చెయాలని డిమాండ్ చేశారు. 75 సంవత్సరాల అతి పురాతన భవనం కూల్చి అందులోని విలువైన దులాలు వంటి వాటిని అమ్ముకున్న ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ నాయకులు కౌశిక్, ఇంద్రేష్ పాల్గొన్నారు.

మేయర్ ఇంటి వద్ద చెత్త వేసిన టిడిపి నాయకులు

- నగరంలో వైసిపి నాయకుల ర్యాలీ
- చిన్నచౌక్ పోలీసుస్టేషన్ వద్ద నిరసన
- ఎమ్మెల్యేపై నాన్‌బెయిలబుల్ కేసు నమోదుచేయాలని డిమాండ్
- పోలీసులకు, వైసిపి నాయకులకు మధ్య వాగ్వాదం



చిన్నచౌకు పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న మేయర్, వైసిపి నాయకులు

ప్రజాశక్తి - కడప

నగరంలో చెత్త సేకరణ విషయంలో ఎమ్మెల్యే మాధవి, మేయర్ సురేష్‌బాబు ఒకరినొకరు విమర్శలు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో మంగళవారం టిడిపి నాయకులు మేయర్ సురేష్‌బాబు ఇంటి వద్ద చెత్తకుండీలతో నిరసన చేసి, తరువాత ఆ చెత్తను ఆయన ఇంట్లో పడేశారు. అంతలోనే పోలీసులు విషయం తెలుసుకొని అక్కడికి చేరుకొని నిరసన చేస్తున్న వారిని అక్కడి నుండి పంపించి వేశారు. తన ఇంట్లో చెత్త వేసిన విష యాన్ని తెలుసుకున్న నగర మేయర్ సురేష్ బాబు, వైసిపి కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు, మహిళా నాయ కులు పెద్ద ఎత్తున చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని అక్కడ బైటాయించి ఎమ్మెల్యే మాధవి చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలకు వ్యతి ేకంగా పెద్ద ఎత్తున నినదించారు. మేయర్ ఇంటల్లో ఎమ్మెల్యే చెత్త వేయించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. పోలీసు స్టేషన్‌లోకి వెళ్లే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. వైసిపి శ్రేణులు, పోలీసులు మధ్య చాలాసేపు తోపులాట. వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడి నుంచి ఎమ్మెల్యే ఇంటికి వెళ్లేందుకు యత్నింగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తిరిగి పోలీసు స్టేషన్ వద్దకు వచ్చిన వైసిపి నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు మేయర్‌ను పోలీసుస్టేషన్‌లోకి వెళ్లి సర్దిజెప్పారు.



మేయర్ ఇంటి వద్ద పడేసిన చెత్త

ఈ సందర్భంగా నగర మేయర్ కే. సురేష్ బాబు మాట్లాడుతూ అధికారంలోకి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి మూడు నెలలు కావస్తుందని, నిజంగా రాష్ట్రంలో నియంత, గూండాల, హత్య రాజకీయాల పాలన సాగుతుందన్నారు. కడప నగరంలో కుల మతాలకు అతీతంగా అన్న అన్నదమ్ములా అందరూ కలిసికట్టుగా ఉన్నారన్నారు. మహమ్మారి మాధవి కడప ఎమ్మెల్యే అయిన తరువాత కడప నగరంలో అరాచకాలు సృష్టిస్తుంది అన్నారు. తన ఇంటిలో ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే ఆ పార్టీ కార్యకర్తలు చెత్త వేశారన్నారు. 30 ఏళ్ల రాజకీయ అనుభవం తనకు ఉందన్నారు. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి అన్యోన్యంగా పనిచేసామన్నారు. ఎప్పుడు కూడా వైసిపి దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని ప్రోత్సహించలేదన్నారు. మాధవి ఎమ్మెల్యే అయిన తరువాత కడపలో దౌర్జన్యాలు, అరాచకాలు, హత్య రాజకీయాలు పెరిగిపోయాయి విమర్శించారు. 70 మంది టీడీపీ నాయకులు ఇంటి వద్దకు చెత్త వేసేందుకు వెళుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తన ఇంట్లో చెత్త వేయించిన విషయంపై కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి పై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం కడప నగర మేయర్ సురేష్ బాబుతో పాటు వైసిపి శ్రేణులు, మహిళా నాయకులు, కార్పొరేటర్లు చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ వద్ద నుంచి ర్యాలీగా మేయర్ క్యాంప్ ఆఫీసుకు బయలుదేరి వెళ్లారు.

అవగాహన సదస్సులు నిర్వహించాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

మానవ హక్కుల గురించి సంఘం సభ్యులు తెలుసుకోవాలని ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం వ్యవస్థాపకులు, జాతీయ చైర్మన్ కాసాల కోనయ్య పిలుపునిచ్చారు. మంగళవారం కడప జిల్లా సభ్యులతో సమావేశం జిల్లా చైర్మన్ లోకేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాసల కోనయ్య, మాట్లాడుతూ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ గుర్తింపు కార్డు పొందాలని తెలిపారు. జిల్లా చైర్మన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించుకుని హక్కుల గురించి తెలుసుకుని ప్రజలకు అవగాహన సదస్సుల ద్వారా తెలపాలన్నారు. సంస్థలో నూతన సభ్యుల చేరికలపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టి పనిచేయాలని కోరారు. సభ్యులకు ఎవరికైనా ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 11న అనంతపురంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. జిల్లా నుంచి అన్ని కేడర్లకు సంబంధించిన సభ్యులంతా వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగ చైర్మన్ తాళ్లపాక ఓబులేష్, రాష్ట్ర ఇసి మెంబర్ పాశం రవికుమార్, రాయలసీమ రీజినల్ చైర్మన్ సురేష్ బాబు, రాయలసీమ వర్కింగ్ చైర్మన్ రామకృష్ణ, రాయలసీమ మీడియా విభాగ చైర్మన్ జి.రాఘవ, రాయలసీమ కో-ఆర్డినేటర్ సుబ్బరామయ్య, జిల్లా మహిళా విభాగ చైర్పర్సన్ శిల్పారెడ్డి, జిల్లా మైనార్టీ విభాగ చైర్మన్ జాకిర్, జిల్లా మైనార్టీ విభాగ వైస్ చైర్మన్ గౌస్, కడప మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామయ్య, కమలాపురం ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు, సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘం సభ్యులు

మేయర్ రాజీనామా చేయాలి : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప కార్పొరేషన్‌ను అవినీతిమయం చేసి పారిశుధ్య విషయంలో పూరిగా విఫలమైన మేయర్ సురేష్ బాబు వెంటనే రాజీనామా చేయాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జిలాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం సాయిపేటలోని టిడిపి డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేయర్ తిరిగే కారుకు బాడుగా రూ.45వేలు అయితే, చెత్తను మోసే ఆటోలకు అక్షరాల రూ. 63 వేలా అని ప్రశ్నించారు. ప్రజా ధనాన్ని ఈ విధంగా దుర్వినియోగం చేసే అధికా రం ఎవరు ఇచ్చారని చెప్పారు. ప్రయివేట్ ఏజెన్సి వారి అగ్రిమెంటు ప్రకారం చెత్తను సేకరించే పూర్తి బాధ్యత ఏజెన్సీది అయితే అదనంగా 200 మంది సిబ్బ ందిని ప్రయివేట్ ఏజెన్సీవారికి అప్పగించి కార్పొరేషన్ దాదాపు ప్రతి నెల రూ. 50లక్షల ఎందుకు చెల్లి స్తుందని పేర్కొన్నారు. ఇది ప్రైవేటు వారికి కొమ్ము కాయ డం కాదా అని ప్రశ్నించారు. కడపలో నోటిఫైడ్ స్లమ్ ఏరియాలు ఎన్ని ఉన్నా యో కడప మేయర్ చెప్పగలరా అన్నారు. ఒక్కరోజు కూడా స్పందన కార్యక్ర మంలో కానీ, గ్రీవెన్స్ సెల్‌కు రాని మేయర్, తన అనుభవం గురించి ప్రస్తా వించడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో మహబుల్లా, బిట్ట శ్రీధర్, ఫైరోజ్, మహబూబ్ బాషా, మొహిద్దీన్, ఖాదర్ బాషా, శీను అశోక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

44వ వార్షికోత్సవం

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు,
సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎస్.సుబ్బరాజు యాదవ్
ఉపాధ్యాయులు,
ప్రొద్దుటూరు.

రవీంద్రుడు
ప్రధానోపాధ్యాయులు
పురపాలక ప్రాథమిక పాఠశాల,
హోమస్‌పేట, ప్రొద్దుటూరు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

44వ వార్షికోత్సవం

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి
నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

డా॥ ఎస్.లక్ష్మీనరసయ్య
M.S.,(AIIMS), FAIS., FICS.,
SRINIVASA NURSING HOME
7/304 Holmespeta, Proddatur. Ph: 08564-252906.

హోం మంత్రి అనితతో మాట్లాడుతున్న బిటెక్ రవి

మంత్రుల దృష్టికి పలు సమస్యలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వెంగపూడి సచివాలయంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితను మంగళవారం పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బిటెక్ రవి) కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పులివెందుల నియోజకవర్గంలోని చిత్రావతి రిజర్వాయర్ నుంచి లింగాల కుడికాలువకు నీళ్ళు వదలాలని, రైతులు బోర్లలో నీళ్ళు అడుగంటి పోతున్నాయని వివరించారు. స్పందించిన మంత్రి తక్షణమే చర్యలు చేపడతామని, నీటిని విడుదల చేసేందుకు అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. అనంతరం పలు సమస్యలను బిటెక్ రవి హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లారు.

సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపిడిఒ కృష్ణమూర్తి

ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

చురుకైన, ఆరోగ్యవంత జీవనశైలిని అలవర్చుకోవాలని ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఇఒపిఆర్‌డి పద్మనాభరెడ్డి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం వారు సిబ్బందితో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 30 నిమిషాలపాటు 'నా ఆరోగ్యం, నా ఫిట్నెస్' కోసం కేటాయించాలన్నారు. ఫిట్ ఇండియా మొబైల్ యాప్‌లో ఫిట్నెస్ అసెస్మెంట్ పరీక్షను క్రమం తప్పకుండా నిర్వహిస్తానని ప్రతిజ్ఞ చేయించారు.

చీనీ రైతులను ఆదుకోండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

చీనీ రైతులను దళారుల నుంచి ఆదుకోవాలని, మార్కెట్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కోరారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మార్కెట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న చీనీ కాయల మండీని గాలి చంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులతో మార్కెట్ నిర్వాహకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం చంద్ర మీడియాతో మాట్లాడుతూ వేలంపాట నిర్వహిస్తున్న వ్యాపారస్తులు బయట నుంచి వేలంపాట ఎవరిని వెయ్యకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. వ్యాపారస్తులంతా సిండికేట్‌గా చేరి రైతులకు నష్టం చేకూరుస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ మొదలైనప్పుడు సూటు లేదు గేటు లేదని ప్రచారం చేసి ఇప్పుడు రూ.లక్షకు రూ.8వేలు కమీషన్‌ను రైతుల నుంచి వసూలు చేస్తున్నారని, తద్వారా రైతులను దోచుకుంటున్నారని తెలిపారు. తక్షణమే మార్కెట్ కమిటీ అధికారులు, కలెక్టర్ జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేవారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

డికెటి పట్టాలపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి ప్రభుత్వ పాలనలో అర్హతలేని వ్యక్తులకు డికెటి పట్టాలు పంపిణీ చేశారని, దానిపై విచారణ చేపట్టాలని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షఫీర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి కోరారు. ఆ మేరకు వారు మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ హరినాథ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో సార్వత్రిక ఎన్నికల ముందు వేంపల్లె మండలంలో దాదాపు 700 ఎకరాలకు డికెటి పట్టాలు పంపిణీ చేశారన్నారు. భూమిలేని పేదలకు కాకుండా వైసిపి కార్యకర్తలకు డికెటి పట్టాలు ఇచ్చారని ఆరోపించారు. భూములున్న వారికి డికెటి పట్టాలు పంపిణీ చేశారని పిర్యాదు చేశారు. సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన వారికి భూమి పట్టాలను పంపిణీ చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో టిడిపి ఉపాధ్యక్షుడు బోరెడ్డి జగన్నాథరెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి పుల అల్లాబక్షు, మైనార్టీ ఉపాధ్యక్షుడు అలియాస్, ప్రధాన కార్యదర్శి మహబూబ్ షరీఫ్, భాస్కర్, డాక్టర్ కరిముల్లా, వేంపల్లి టిడిపి యూత్ నాయకుడు యాసిన్, గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో జ్యోత్స్నకు మూడవ స్థానం

చక్రాయపేట : చక్రాయపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న జ్యోత్స్న జిల్లాస్థాయి తెలుగు వ్యాసరచన పోటీలో మూడవ స్థానం వచ్చినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ షేక్ రంతుబాషా తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా జిల్లాస్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా జ్యోత్స్నను ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా నాగమణి

ప్రజాశక్తి - చక్రాయపేట

చక్రాయపేట మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా టి.నాగమణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏపీఎం ఆంజనేయులు తెలిపారు. మంగళవారం చక్రాయపేట మహిళా సమాఖ్య వార్షిక మహాసభ నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. విశిష్ట అతిథిగా హాజరైన ఎపిఎం ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు కృషి చేయాలన్నారు. సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న గృహహింస, హింసాత్మక ఘటనలను సామూహికంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 30న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో మహిళా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. కొత్తగా ఎంపికైన పదాధికారులు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా టి.నాగమణి, ఉపాధ్యక్షులుగా ఎం.రాజేశ్వరి, కార్యదర్శిగా పి.సావిత్రి, సంయుక్త కార్యదర్శిగా ఎస్.షబానా, కోశాధికారిగా విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఎం ఆంజనేయులు

ఆడపిల్లల సంరక్షణ అందరి లక్ష్యం

బహుమతులు ప్రదానం చేస్తున్న సిడిపిఒ, ప్రిన్సిపల్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఆడపిల్లల సంరక్షణ ఐసిడిఎస్ ప్రధాన లక్ష్యమని సిడిపిఒ రాజేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 8,9 తరగతి విద్యార్థులకు చైల్డ్ హెల్ప్ లైన్, ఉమెన్ హెల్ప్‌లైన్ అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముందుగా సిడిపిఒ మాట్లాడుతూ 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ గురించి వివరించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నా.. పిల్లలకు సంబంధించిన ఆపదలు ఏవైనా ఎదురైనప్పుడు 1098 నంబర్‌కు ఫోన్ చేయగలరన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను దూరంగా ఉంచి చదివిస్తున్నారంటే అది వారి నమ్మకం అన్నారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదవాలని విద్యార్థినులకు సూచించారు. ఉన్నత లక్ష్యాల కోసం విద్యను అభ్యసించాలన్నారు. నేటి ఆడపిల్లలే.. రేపటి తల్లుల అనే విషయాన్ని వివరించారు. వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి ఎం.సఫియా, రెండో బహుమతి టి.నారాయణమ్మ, మూడో బహుమతి ఆర్.అనూష పొందారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ ప్రణీత, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, సచివాలయ సిబ్బంది వరలక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - చాపాడు

బాల్య వివాహాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సిడిపిఒ సావిత్రమ్మ తెలిపారు. స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో మంగళవారం బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంత మంది అనాగరికంగా చిన్నతనంలోనే వివాహాలు చేస్తుంటారన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. స్థిరపడిన తర్వాత వివాహాలు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు బలవంతంగా వివాహాలు చేసేందుకు ప్రయత్నిస్తే వెంటనే అంగన్వాడీ సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 8,9వ తరగతులకు చెందిన భవ్య కీర్తి, హాసినికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి, సూపర్వైజర్ సుబ్బరత్నమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న సిడిపిఒ సావిత్రమ్మ

జిఒ 117 రద్దు చేయకపోవడం శోచనీయం

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

జిఒ 117ను చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేయకపోవడం శోచనీయమని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు పాలన 'పంటి నొప్పికి తుంటి మీద తన్నినట్లుందని' అన్నారు. రాష్ట్రంలో 37వేలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలున్నాయని పేర్కొన్నారు. ఇందులో 20 వేల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 10 నుంచి 20 మధ్య ఉందన్నారు. 4,992 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 10 లోపు ఉన్నట్లు తెలిపారు. 501 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి మాత్రమే ఉన్నాడని వివరించారు. రాష్ట్రంలో 12 వేల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గేందుకు జగన్ ప్రభుత్వం 2022 జూన్10న జారీచేసిన జిఒ117 కారణమన్నారు. ఈ జిఒ ప్రకారం ప్రాథమిక పాఠశాలల నుంచి 3,4,5 తరగతులను విడగొట్టి సమీపంలో ఉన్న ప్రాథమికోన్నత లేదా ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో కేవలం 1,2 తరగతుల విద్యార్థులే ఉంటారన్నారు. దీనివల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. అప్పట్లో జిఒ 117ను రద్దు చేయాలని కాంగ్రెస్, వామపక్ష పార్టీలతోపాటు టిడిపి కూడా డిమాండ్ చేసిందని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చి కూడా ఆ జిఒను రద్దు చేయకపోగా.. 10 లోపు విద్యార్థులున్న పాఠశాలలను మూసివేయాలని నిర్ణయించడం సబబుకాదన్నారు. ఆ ప్రకారమైతే రాష్ట్ర వ్యాప్తంగా 4,992 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతేయాల్సి వస్తుందన్నారు. ఈ చర్య విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకమన్నారు. జిఒ 117ను రద్దు చేసి 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోనే కొనసాగించాలని తులసిరెడ్డి కోరారు.

భూసార పరీక్షల మేరకు ఎరువులు వాడాలి

రైతులకు అవగాహన కల్పిస్తున్న డిడిఎ రమణారెడ్డి

పజాశక్తి - మైదుకూరు

భూసార పరీక్షలకనుగుణంగా రైతులు ఎరువులను వాడాలని డిడిఎ రమణారెడ్డి సూచించారు. గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద విత్తనాలు ఇచ్చిన రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా రైతు శిక్షణ కేంద్రం, స్థానిక మండల వ్యవసాయ అధికారి సంయుక్తంగా నిర్వహించారు. నారు మడులు, నాటు వేయడంలో మెలకువలు గురించి క్షేత్ర సందర్శన చేశారు. నారు మడిలో ఒక వారం రోజులకు ముందు కార్బోఫ్యూరాన్ గుళికలను చల్లాలని, నాట్లను తక్కువ నీటిలో పైపైన వేసి 2 లేక 4 కుదుర్లకు చదరపు మీటరుకు 44 కుదుర్లు ఉండేలా చూడాలన్నారు. నారు కొనలను తుంచి నాటడం వల్ల కాండం తొలుచు పురుగును అరికట్టవచ్చన్నారు. ఖరీఫ్-2024కు పంట నమోదు ఇ-పంట ద్వారా చేసుకొని రాబోయే కాలంలో పంటల బీమా, పంట నష్టాలను అధిగమించడానికి ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ అధికారి ప్రసన్న, సిబ్బంది నాగభూషణ్, ఆర్.బేబీ, ఎస్.దేవిప్రియ, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పక చేయించుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

రైతులు తాము సాగు చేసిన పంటల వివరాలను తప్పక నమోదు చేయించుకోవాలని ఎఒ రాజేంద్రప్రసాద్ సూచించారు. మండలంలోని అమ్మగారిపల్లెలో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటను మంగళవారం రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ రైతులకు పలు సూచనలు చేశారు. అలాగే రైతు సేవా కేంద్రాల్లో జరుగుతున్న పంట నమోదుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇ పంట నమోదులో అవకతవకలు లేకుండా సక్రమంగా చేయాలని రైతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జిలను కోరారు. ఇ పంట నమోదు సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. పంట బెట్ట పరిస్థితుల్లో 20 గ్రాముల యూరియా లీటర్ నీటిలో కలిపి 10 రోజుల వరకు పిచికారి చేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందాలంటే పంటలు సాగు నమోదు తప్పనిసరి అన్నారు. ఇ పంట నమోదుపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఎఒ రాజేంద్రప్రసాద్

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ఘనంగా జెఎన్‌టియు ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

జెఎన్‌టియు అనంతపురం విశ్వవిద్యాలయం 2008 ఆగస్టు 18న ఏర్పడిన సందర్భంగా విశ్వవిద్యాలయ వార్షికోత్సవ వేడుకలను ఈనెల 21 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా జెఎన్‌టియు పులివెందులలో ప్రిన్సిపల్ అరుణ క్రాంతి, వైస్ ప్రిన్సిపల్ జివి సుబ్బారెడ్డి, జాతీయ సేవా పథకం కార్యక్రమ ప్రొఫెసర్ శేష మహేశ్వరమ్మ మంగళవారం ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనివర్సిటీ గురించి అవగాహన కల్పించారు. వివిధ విభాగాధిపతులు వారి పాఠ్యాంశాలు, ప్రస్తుత ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని సమగ్ర, సంపూర్ణ జ్ఞానం కోసం నిపుణులచే ఉపన్యాసాలను నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

హెలికాప్టర్ కూలడంపై సందేహాలు

ప్రజాశక్తి - వేముల

పేర్ల పార్థసారథిరెడ్డి

ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కోసం ముంబై నుంచి అధికారులు తీసుకువస్తున్న హెలికాప్టర్ కూలడంపై పలు సందేహాలు ఉన్నాయని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా మంగళవారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వినియోగించే హెలికాప్టర్ పూర్తి భద్రతా ప్రమాణాలతో ఉండాలి కానీ.. 2008 మోడల్ హెలికాప్టర్‌ను అధికారులు అద్దెకు తీసుకురావడం ఏంటని ఆయన ప్రశ్నించారు. దేశంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా అదే విధంగా ప్రతిపక్ష నేతగా చేసిన చంద్రబాబు నేడు దేశంలోనే కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. అలాంటి ముఖ్యమంత్రికి ఎలాంటి భద్రత ఇవ్వాలో కూడా అధికారులకు తెలియకపోవడమా.. లేక అధికారుల సమన్వయ లోపమా అనేది విచారణ చేపట్టి అట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతకు తగు చర్యలు తీసుకోవాలని పార్థసారధి రెడ్డి కోరారు. హెలికాప్టర్ తక్కువ ఎత్తులో నుంచి కూలినప్పుడు పూర్తిస్థాయిలో ధ్వంసం కావడంపై కూడా విచారణ చేసి అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - వేంపల్లె

మలేరియా కేసులపై ఆరోగ్య సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య చెప్పారు. మంగళవారం మండలంలోని తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వాతిసాయి ఆధ్వర్యంలో మలేరియా, వెక్టర్ కంట్రోలర్ తదితర అంశాలపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారి రక్త పూతలు సేకరించాలని కోరారు. సేకరించిన రక్త పూతలను వారానికి 3 సార్లు ల్యాబ్‌కు పంపాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ వెంకటరత్నం, ఎంపిహెచ్ ఇఒ బాబా ఫక్రుద్దీన్, సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మమ్మ, అరుణదేవి, ల్యాబ్ టెక్నీషియన్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

వైసిపి నూతన జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వైసిపి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎంపికైన పి.రవీంద్రనాథ్ రెడ్డికి ఆ పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబు, ఎస్‌సి సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శరత్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం వారు రవీంద్రనాథ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో, జిల్లాలో అరాచకం సృష్టిస్తోందన్నారు. క్యాడర్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

రవిని సన్మానిస్తున్న ఎస్‌సి సెల్ నేతలు

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

ఘనంగా ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి 40వ జన్మదినోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక భాకరాపురంలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో జెసిఎస్ ఇన్‌ఛార్జి, 4వ వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. 80 మంది విభిన్నప్రతిభావంతులకు, అనాథ వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వ్యక్తిగత కార్యదర్శి రాఘవరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అంబకపల్లె నారాయణస్వామి, వీరారెడ్డి, రంగాపురం మధు, చంద్రమౌళి, బలిజ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, బాబయ్య, అంకాలమ్మ తల్లి దేవాలయ చైర్మన్ బాటరీ ప్రసాద్, నూరుల్లా, కోళ్ల భాస్కర్, రాజశేఖర్‌రెడ్డి, కో-ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, హేమలత, మెకానిక్ శేఖర్, విభిన్నప్రతిభావంతుల నెట్‌వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, కనక, గంగాధర్, కృష్ణమూర్తి, జస్వంత్ రెడ్డి, సంపత్, శ్రీరాములు పాల్గొన్నారు.

వేముల : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో అవినాష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి కోగోటం వెంకట బయపురెడ్డి, మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణారెడ్డి, ఎంపిపి చల్లా గంగాదేవి వెంకట నారాయణ, వైస్ ఎంపిపి నరసింహారెడ్డి, యువ నాయకులు నాగెళ్ల హర్షవర్ధన్ రెడ్డి, నాగెళ్ల మహేశ్వర్‌రెడ్డి, రామిరెడ్డి ప్రవీణ్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ చెన్నారెడ్డి, రామాంజనేయరెడ్డి, రామసుబ్బారెడ్డి, నాగప్ప, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ముద్దనూరు :** కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులు నడమల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కోడిగాండ్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న ఏసు కరుణాలయం అనాథాశ్రమంలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ముందుగా అవినాష్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాగమనాయుడు, పుల్లయ్య, కుడాలయ్య, వెంకట్, వాసు, నాగేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు. **వేంపల్లె :** కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కుప్పాలపల్లె గ్రామానికి చెందిన శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జడ్‌పిటిసి రవి కుమార్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి కేక్ కట్ చేశారు. రోగులకు దేవస్థానం మాజీ చైర్మన్ కుర్రాకుల వెంకటేష్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నేతలు రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిశంకర్‌గౌడ్, నిసార్ బాషా, ఉత్తయ్య, శ్రీరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కటిక చంద్రశేఖర్, ముత్యాల ఆంజనేయులు, మునీర్, షెక్షావలి, వెంకట నారాయణరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఖాజీపేట :** కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాచమల్లు రవిశంకర్ రెడ్డి మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ములపాక గ్రామ సమీపంలో ఉన్న లారెన్స్ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ అభిమానులు పాల్గొన్నారు. **కడప :** కడప నగరంలో సంధ్యాసర్కిల్‌లో కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా రహీమ్ ఆధ్వర్యంలో మంగళవారం కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కడప జిల్లా వైసిపి అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, వైసిపి నాయకులు అహ్మద్ బాషా, మాజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, కడప నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ బి.నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. **వైసిపి జిల్లా కార్యాలయంలో..** వైసిపి జిల్లా కార్యాలయంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, కడప నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ బి.నిత్యానంద రెడ్డి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వైసిపి జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు. అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో కమలాపురం వైసిపి ఇన్‌ఛార్జి నరేన్ రామాంజుల రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. **చెన్నూరు :** కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో మంగళవారం విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చెన్నూరు మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పార్టీలకతీతంగా ప్రజాసేవ ముఖ్యముగా పనిచేస్తున్నారని ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. బిసి నాయకులు నిత్య పూజయా, ఎంపిటిసి చంద్ర నాయకులు పాల్గొన్నారు.

25 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - కాశినాయన

మండల పరిధిలోని ఆకుల నారాయణపల్లె గ్రామానికి చెందిన దేరంగుల శ్రీనివాసులు అనే వ్యక్తి నుంచి 25 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ హనుమంతు తెలిపారు. శ్రీనివాసులు అక్రమంగా తరలిస్తుండగా సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. మద్యంతోపాటు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినది

షేక్ షహీన్ గారి నుండి విక్రయించుకొని షేక్ గౌస్‌బాష, తండ్రి రంతుల్లా, డోర నెం.15/ 293, బండ్లమిట్ట వీధి, కడప సిటి, కడప అర్బన్ సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో 1వ పుస్తకం స్కానింగ్ దస్తావేజు నెం.186/2021 గా రిజిష్టరు కాబడిన (16.12.2020వ) విక్రయ దస్తావేజు రీత్యా నాకు సంక్రమించిన కడప టౌన్, పెద్ద బెస్తవీది ఇలాఖ, కటిక వీధిలోని డోర్‌నెం. 15/96 అసెస్మెంటు నెం.101301 6666 గల ఆస్తి దస్తావేజు పోయినది. నేను ప్రాపర్టి పన్ను మార్చుకొనుటకు 25.07.2024వ తేదీన జిరాక్స్ కొరకు అల్మాస్‌పేటలోని జిరాక్స్ షాప్‌కు వచ్చినాను. అక్కడ జిరాక్స్ తీసుకొని సదరు జిరాక్స్ షాపు నుండి తీసుకొని తిరిగి వచ్చు సమయంలో ఒరిజినల్ దస్తావేజు మరియు ఇతర పత్రములు వున్న కవరు పోయినది. కనుక సదరు దస్తావేజు విషయమై మీకు తెలిసిన యెడల మాకు సమా చారం ఇచ్చి సదరు దస్తావేజులను నాకు ఇవ్వగల రని కొరుచున్నాను.

ఇట్లు : షేక్ గౌస్‌బాష,
సెల్: 6304353663.

పాస్‌పోర్ట్ పోయినది

కడప జిల్లా వేంపల్లె మండలం, వేంపల్లె గ్రామంలోని శ్రీరాంనగర్ వీధిలోని 13-1048 లో నివాసం ఉంటున్న జరిపిటి హరి ప్రసాద్, S/o జరిపిటి వెంకట రమణకు చెందిన (J8366931) చెందిన పాసు పోర్ట్ పోయింది. నేను ఇల్లు మారే సమయంలో వేంపల్లెలోని శ్రీరాంనగర్ ప్రాంతంలో నా పాసు పోర్టు కింద పడి పోయింది. ఎవరికైనా దొరికినచో ఈ అడ్రస్‌కు ఇవ్వాలి.

8688061587 నెంబర్‌కు ఫోన్ చేయాలి.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA.
I.P.NO.23/2024

Between:
Govindaya Palli Gurappa, Govindaya Palli Gurappa, S/o.G.Chinna Gurappa, Aged: 38 Years, Hindu, Business, Resident Door No.41/133-4-7-1, Sankarapuram Kadapa City - 516 002, YSR Kadapa District, A.P. Aadhar No.620397814251.
...Petitioner (Debtor)
And
1. Singanamala Nagaraju, S/o. Subbarayudu, Aged: 45 Years, Business, Residence Door No.41/395-6, Sankarapuram, Kadapa City, YSR Kadapa Dist.
2. Smt.Nallam Venkata Subbamma, W/o. Late. N.Venkata Subbaiah, Aged: 64 Years, Business, Residence Door No.37/1145, Near: Amejan Godown, Sankarapuram, Kadapa City, YSR Kadapa Dist.
3. Lakhi Beverages, Rep. by its Manager, MADANAPALLI TOWN & MANDAL, Annamayya Dist. Pin-517325. A.P.
4. Kinara Capital, Rep. by its Branch Manager, Proddatur - 516 360, YSR Kadapa District, A.P.
5. Bajaj Finance Co., Pvt. Limited, Rep. by its Branch Manager, Kadapa City, YSR Kadapa Dist.
6. Cholamandalam Invest & Finance Company Ltd., Rep. by its Branch Branch Manager, Kadapa City - 516002, YSR Kadapa Dist. A.P.
7. Lendingkart Finance Limited,, Rep. by its Branch Manager, Tirupati-517501, A.P.
8. IIFL Personal Loan Finance Ltd., Rep. by its Branch Manager, Tirupati - 517 501, A.P.
9. The HDFC Bank (Credit Card Branch), Rep. by its Branch Manager, R.S.Road, Kadapa City-516 001, YSR Kadapa Dist. A.P.
...Respondents (Crediters).

GENERAL NOTICE

That the above Petitioner have filed aforsaid Insolvency Petition aginst you for declaring him as Insolvent and the said I.P.No.23/2024 is posted to 05-9-2024 for your appearance. Thus, you have to appear before the said Hon'ble Court on 05-9-2024 at 10.30 A.M. either personally or through your counsel and raise your objections if any the claim of Petitioner, otherwise it will be heard and decided in your absence.

//By Order of the Court//
MOGALI NAGARAJU,
M.Sc., B.L.,
Advocate,
KADAPA. Cell : 9502813980

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
44వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక
44వ వార్షికోత్సవం
ఎడివిటి ఫీచర్ - కడప
బుధవారం 28-8-2024

అక్షర యజ్ఞంలో మరో అడుగు

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 1945లో దినపత్రికగా ఎదిగింది. ఈ గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 43 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై "ప్రతి అక్షరం ప్రజల పక్షం" నినాదంతో 44వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం ఇది. పత్రిక ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుండి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం ముమ్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. అనంతరం రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మించిన సొంత భవనంలో 2020 నవంబరు 6వ తేదీ నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
44వ వార్షికోత్సవం
నిష్పక్షపాతంగా వాస్తవాలను
వెలికితీస్తూ, విశ్లేషిస్తూ అనుక్షణం
ప్రజా సమస్యల పరిష్కారం కోసం
పాటుపడుతూ 44వ వార్షికోత్సవ
జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రిక
యాజమాన్యానికి, విలేకరులకు,
సిబ్బందికి ఇవే మా హార్థిక
శుభాకాంక్షలు.
భారతీయ విజ్ఞాన్ పీఠం
హైదరాబాద్.

ప్రజాశక్తి
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
44వ వార్షికోత్సవం
సామాన్యుడిని ఆలోచింపజేసే
దినపత్రిక, విజ్ఞానం,
వివేకం, వికాసం
పెంచే తెలుగు పత్రికా రంగంలో ప్రజా
పక్షపాతిగా పేరొంది ప్రజల హృదయంలో
చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దిన పత్రిక నిజాన్ని నిర్భయంగా ఎలుగెత్తి
చాటుతూ... ప్రజా సమస్యలు పరిష్కారం
దిశగా వార్తలు ప్రచురిస్తూ ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే
దినపత్రిక 44వ వార్షికోత్సరం
జరుపుకుంటున్న
శుభసందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు.

శ్రీ రెడ్డెప్ప గారి
శ్రీనివాస రెడ్డి(వాసు)
టి.డి.పి. పొలిట్ బ్యూరో సభ్యులు
టిడిపి జిల్లా అధ్యక్షులు కడప.
శ్రీమతి. రెడ్డెప్ప గారి
మాదవి రెడ్డి గారు
ఎమ్మెల్యే,
కడప

పుస్తకానికి పురిటి నొప్పులు



All roads leads to rome- అన్ని దారులు కూడా రోమ్ నగరానికే చేరుస్తాయి. సుపరిచితమైన ఈ నానుడి మన విజయవాడ నగరానికి వర్తిస్తుంది. దేశం నలుమూలల నుండి కూడా ప్రధాన జాతీయ రహదారులు అన్నీ విజయవాడ నగరాన్ని చేరతాయి. ఈ కారణంగా దక్షిణాపథానికి దండయాత్రలకు వచ్చే రాజ్యాధిపతులకు ఇది మజిలీ స్థావరమయింది, వ్యాపారానికి వచ్చే వర్తకులకు ప్రధాన కూడలి అయింది. ఫలితంగా ఒకనాటి బెజవాడ- వచ్చే పోయే వాళ్ళకు వడ్డించే పూటకూళ్ళ ఇల్లయిందే కాని, తనకంటూ ఒక స్థిరమైన జీవనశైలిని పొందుపర్చుకోగల్గిన నగరం కాలేకపోయింది. నిరంతరంగా కొనసాగిన యుద్ధాలు, దండయాత్రల వల్ల దశాబ్దాల తరబడి ఇక్కడ చోటుచేసుకున్న అరాచక - అస్థిరత్వ పరిస్థితులు కారణంగా చాళుక్యులు తమ రాజధానిని బెజవాడ నుండి రాజమహేంద్రికి తరలించడం తప్పనిసరి అయింది. ఒక నదీతీర పట్టణం నుండి మరొక నదీతీర పట్టణానికి వారు తమ రాజధానిని తరలించాల్సి వచ్చిందంటే అందుకు కారణమైన బలీయమైన పరిస్థితుల్ని మనం విస్మరించలేము. ఈ పరిణామం తర్వాత చాళుక్యుల పాలనలో రాజమహేంద్రి రాజధానిగా గోదావరి- నన్నయ్య- మహాభారతం- తర్వాత దశలో బ్రహ్మసమాజం- విరేశలింగం పంతులుగారు- సర్ఆర్థర్ కాటన్, గౌతమి గ్రంథాలయం- దామెర్ల రామారావు మ్యూజియం, గోదావరి తీరంలో వేదఘోష మొత్తంగా బెజవాడ - రాజమహేంద్రి పట్టణాల 'ఎథోస్' లోనే సుస్పష్టమైన వైవిధ్యం చోటుచేసుకుంది. రాజమహేంద్రి పట్టణంలోని ప్రాంతాల పేర్లు నేటికీ కంబాలచెరువు, లాలాచెరువు, కోటిలింగాలుగా పిలవబడుతుంటే బెజవాడలో గాంధీనగర్, గవర్నర్‌పేట, లెనిన్ సెంటర్ ఇలా వుంది ఈ వరుస.

ఒక సుస్పష్టమైన సాంస్కృతిక వైవిధ్య రేఖ ఈ రెండు పట్టణాల మధ్య ప్రాచీన చరిత్ర నుండి ఇప్పటివరకు కొనసాగుతూనే వుంది. బెజవాడ చరిత్రకు సంబందించి మరొక ప్రధానమైన చారిత్రక మలుపు తెలంగాణా పోరాటం. నైజాం నవాబు మీద జరిగిన తెలంగాణా సాయుధ పోరాటానికి, బెజవాడకు సంబంధమేమిటని మనకు అన్పించడం సహజమే. చరిత్రలో పలు సామ్రాజ్యాల చక్రవర్తుల సిపాయిల పటాలాలకు మజిలీ (cantonment)గా ఉన్న బెజవాడ, నైజాం నిరంకుశత్వానికి, భూస్వాముల పీడనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటవీరులకు కూడా ఆశ్రయమిచ్చింది. ఈ సాయుధ రైతాంగ పోరాటానికి బెజవాడ నుండి అన్ని రకాల సహకారం అందేది.

విద్యార్థిగా జాతీయ ఉద్యమంలో చురుకైన పాత్ర వహిస్తున్న గాడిచర్ల హరి సర్వోత్తమరావును బిపిన్ చంద్రపాల్ సభకు హాజరై ఆయనకు సన్మానపత్రం సమర్పించి నందుకు రాజమండ్రి ఆర్ట్సు కాలేజి నుండి డిస్మిస్ చేస్తే, ఆయన రాజమండ్రి నుండి బెజవాడ చేరుకుని 1908లో చోడి నారాయణ వాళ్ళతో కలిసి 'స్వరాజ్య' పత్రికను ఇక్కడ స్థాపించారు. మరోవైపు ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య తమ స్వస్థలమైన నెల్లూరు నిడిచి బెజవాడను తమ కార్యకలిపాలకు కేంద్రంగా చేసుకున్నారు. ఇలావొక తలుపులు లేని ఇల్లు మాదిరిగా ప్రతి వొక్కరి కార్యప్రణాళికలకు ఈ నగరం వొక వేదిక అయింది.

1921 మార్చి 31 ఏప్రిల్ 1వ తేదీల్లో విజయవాడలో ప్రస్తుత గాంధీనగర్‌లో కాంగ్రెస్ ఎ.ఐ.సి.సి. సమావేశాలు ఘనంగా నిర్వహించింది. ఈ విధంగా బెజవాడ వేర్వేరు రాజకీయ సిద్ధాంతాలున్న నాయకుల్ని కూడా తల్లిలా ఒడి చేర్చుకుని, తొలినాళ్ళలో వారి ఎదుగుదలకు చేయి అందించింది. విజయవాడ ఎ.ఐ.సి.సి. సమావేశాలు ప్రస్తుతం గాంధీనగర్ ప్రాంతంలో ఖాళీగా ఉన్న మైదానంలో 2 లక్షల మందితో ఆనడు విజయవతంగా జరిగాయి. మహాత్మాగాంధీ, నెహ్రూ, లాలాల లజపతిరాయ్, చిత్తరంజన్‌దాస్, అబ్దుల్‌కలాం ఆజాద్ పురుషోత్తమదాస్ టాండన్ ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కృష్ణాజిల్లా వాసి స్వర్గీయ పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకను భారత జాతీయ కాంగ్రెస్ జెండాగా గాంధీజీ గుర్తించింది ఈ విజయవాడ సభలోనే. ఈ విధంగా బెజవాడ- విజయవాడగా మార్పుచెందుతున్న దశలో కాంగ్రెస జెండాగా గాంధీజీ గుర్తించింది. ఈ విజయవాడ సభలోనే. ఈ విధంగా బెజవాడ- విజయవాడగా మార్పుచెందుతున్న దశలో అంటే స్వాతంత్రోద్యమ తొలినాళ్లలో అటు కాంగ్రెస్- ఇటు కమ్యూనిస్టు రెండు రాజకీయ సిద్ధాంతాలకు క్రియాశీల కేంద్రంగా విజయవాడ పరిణామం చెంది 'ఖద్దరు- కమ్యూనిజం' రెండు భిన్న రాజకీయ సంస్కృతుల మిశ్రమమైన కొంగ్రొత్త సంస్కృతి విజయవాడ నగర సంస్కృతిగా పరిణామం చెంది, విలక్షణ రాజకీయ చైతన్య కేంద్రమయింది.

క్రియాశీల రాజకీయాల సంగతి అటుంచితే ఈ వైవిధ్యభరితమైన సైద్దాంతిక పరిణామాల ప్రభావం విజయవాడ నగరంలో పలు రంగాలపై స్పష్టమైన ముద్రను వేసింది. నగరం నుండి వెలువడే ఆంధ్రపత్రిక, విశాలాంధ్ర దినపత్రికలు ఈ దిశలో విశేషమైన కృషిచేసి సాంఘిక, సాహిత్య, సాంస్కృతిక రంగాలకు ఒక తాత్విక నేపథ్యాన్ని అందించాయి. ఈ దిశలో తర్వాత పరిణామం పుస్తక ప్రచురణ.

రాజమహేంద్రి గురించి ఇంతకుంముందు అనుకొన్న రీతిగానే పుస్తక ప్రచురణ సైతం రాజమండ్రిలోనే ముందుగా ప్రారంభమైంది. అయితే తర్వాత కాలంలో విజయవాడలో వేగం పుంజుకున్న ఆధునిక, అభ్యుదయ భావాల కారణంగా పుస్తక ప్రచురణ ఒక ఉద్యమంగా ఇక్కడ కొనసాగింది. 1930లో ఇక్కడి సరస్వతీ బుక్ డిపో స్థాపించి వాచకాలు, బెంగాలీ డిటెక్టివ్‌లు ప్రచురించేవారు. అప్పుడు న్యూస్ ప్రింటు పేపర్ డమ్మీ సైజు ఆరు రూపాయలుండేది. ఎనిమిది పేజీల డెమ్మి ఫారం తెలుగు లిపిలో కంపోజ్, ప్రింటింగ్ కలిపి ఆరు రూపాయలుండేది. బైండింగే కాదు- రచయితలకిచ్చేది కూడా అతి చౌక రేటు కావడంవల్ల 64 పేజీల పుస్తకం 'బేడ' అంటే 12 పైసలు గిట్టేది! తర్వాత దేశ కవితా మండలి తరపున శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య తర్వాత వారి అల్లుడు శ్రీ బొందలపాటి శివరామ కృష్ణ ప్రసిద్ధ బెంగాల్ రచయిత శరత్ చంద్ర చటర్జీ నవలలు అనుసరించి ప్రచురించడంతో తెలుగు పాయలలో పుస్తక పఠనాసక్తిని గణనీయంగా పెంచగలిగారు.

విజయవాడ కేంద్ర స్థానంగా ఆ రోజుల్లో సాగిన పుస్తక ప్రచురణ- సాహిత్య సేవ , సైద్దాంతిక నిబద్ధతతో , లక్ష్య సాదన ధ్యేయంగా ఉండేది తప్ప , కాసుల వ్యాపారంగా మాత్రం కాదు. ఇందుకు తార్కాణంగా అప్పట్లో జరిగిన వొక ఉదంతమిది- గుడివాడ తాలూక యలమర్రు గ్రామవాసి శ్రీ గద్దె లింగయ్య, విద్యార్థిగా ఉన్నప్పుడే విప్లవకారుల చరిత్రలు చదివి ప్రభావితులై బెజవాడ కేంద్రంగా తన సాహిత్య ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్యశీలి. విప్లవకారుల మీదా, విప్లవ సాహిత్య ప్రచురణ మీద బ్రిటీష్ ప్రభుత్వం కఠినతర మైన ఆంక్షలు విధించిన రోజులవి. 1935-40 సంవత్సరముల మధ్య ప్రపంచ ప్రఖ్యాత గోర్కీ రచన'అమ్మ' నవలను తెలుగులోకి అనువదించాలని లింగయ్యగారు నిర్ణయించుకున్నారు. అయితే ఏ ప్రెస్సు యజమానిని దానిని ముద్రించడానికి అంగీకరిచని పరిస్థితిలో ప్రెస్‌వారికి సైతం తాము ముద్రిస్తున్న దేమిటో వారికే తెలియకుండా ఒక్కొక్క అధ్యాయం ఒక్కొక్క ప్రెస్‌లో అచ్చువేయించిన కార్యశీలి లింగయ్య గారు. ముద్రణ పూర్తి అయిన భాగాలను ఒక్కోభాగాన్ని ఒక్కో ఊరిలో మిత్రుల ఇంట దాచి చివరికి అన్నింటినీ కలిసి బెజవాడ- బందరు రోడ్డులో గల మంటాడ గ్రామం వద్ద బందరు కాల్వలో నిలిపివున్న ఒక పడవలోకి చేర్చారు. బెజవాడలో వొక అనుభవజ్ఞుడైన బైండర్‌ను అజ్ఞాత జీవితం గడపడానికి వప్పించి తీసుకువచ్చి అతన్ని ఆ పడవలో పెట్టి ఇద్దరు కుర్రవాళ్లను ఆ బైండర్‌కు సహాయకులుగా ఉంచి బైండింగ్ పని ప్రారంభించారు. చూసేవారికి ఏమాత్రం అనుమానం రాకుండా నలుగురు కళాసీలు, ఒక సరంగు బోటును అటు గుడివాడ సమీపంవరకు ఇటు మంటాడ వరకు నెమ్మదిగా నడుపుగూ ఉండేవారు. పడవలో బైండింగ్ పనిమాత్రం జరిగిపోతూ వుండేది. రాత్రిపూట కిరోసిన్ లాంతరు వాడేవారు. పడవ యలమర్రు దగ్గరకు చేరుసరికి పడవలోని వారిక లింగయ్యగారి ఇంటి నుండి భోజనాలు, ఫలహారాలు అందేవి. ఈ విధంగా ముద్రణ పూర్తి చేసుకున్న 'అమ్మ' నవల నెలతిరక్కుండా వెయ్యి కాపీలు అమ్ముడు పోయాయట. ఆ తర్వాత లింగయ్య వారు విజయవాడలో ఆదర్శ గ్రంథమండలి సంస్థను స్థాపించి పలు ఉత్తమాభిరుచి గల గ్రంథాల్ని ప్రచురించారు. ◆



ప్రజాశక్తి ప్రస్థానం మహోజ్వలం

ఏదైనా ఒక ఉద్యమం అది స్వాతంత్ర్య పోరాటం కావచ్చు, విప్లవ కార్యాచరణ కావచ్చు. అలాంటి సమయాలలో ప్రతి దేశంలోనూ పత్రికలు విశిష్ట పాత్రను పోషించాయి. అందుకే వాటి పాత్ర గురించి లెనిన్ ఇలా అన్నారు. ' పత్రిక సమిష్టి ఆందోళన కారుడు మాత్రమే కాదు... సమిష్టి ఉద్యమ నిర్మాత కూడా'.

భారతదేశంలో అభ్యుదయ భావాలు-పత్రికలు

భారతదేశంలో సోషలిస్టు భావాల్ని ప్రచారం చేయటానికి మొట్టమొదటిగా 'సోషలిస్టు' అనే వారపత్రిక 1922 ఆగుస్టు 5న ప్రారంభమైంది. మన స్వాతంత్ర్య ఉద్యమంలో కాన్పూరు కుట్రకేసు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనాన్ని రేకెత్తించింది. సరిగ్గా ఆ కాలంలోనే కమ్యూనిస్టు భావాలు దేశం నలుమూలలకూ వ్యాపించటం ప్రారంభమయింది.

సోషలిస్టు భావాల వ్యాప్తికి దేశంలో రహస్యంగా ప్రచురింపబడిన పత్రికలు, పుస్తకాలతో పాటు, ఇంగ్లండ్ నుండి రహస్యంగా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పోలీసుల కన్నుగప్పి పత్రికలు, పుస్తకాలు వచ్చేవి. ఈ సారస్వతం యువకులకూ, విద్యార్థులకూ అమృత సమానంగా ఉపకరించేవి.

1934-39 మధ్యకాలంలో మద్రాసు నుండి వెలువడిన 'న్యూఏజ్' ఆంగ్ల మాసపత్రిక దక్షిణ భారతదేశంలో, 1937లో పి.సి.జోషి సంపాదకత్వంలో బొంబాయిలో ప్రారంభించబడిన 'నేషనల్ ఫ్రంట్' వారపత్రిక కమ్యూనిస్టు ఉద్యమంతోపాటు ప్రజాసంఘాల నిర్మాణానికి కూడా ఎంతగానో తోడ్పడింది.

ఆంధ్రలో 1933 తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైంది. అభ్యుదయ భావాలను ప్రచారం చేసేందుకు 1937లో 'నవశక్తి' వారపత్రిక ప్రారంభించబడింది.

రెండో ప్రపంచయుద్ధం 1939లో ప్రారంభమైంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బ్రిటన్‌తోపాటు భారతదేశాన్ని కూడా యుద్ధంలోకి దించారు. ఆ కాలంలో బ్రిటిష్ చర్యను విమర్శించిన పత్రికలు క్రూరంగా అణచివేయబడ్డాయి. 'నేషనల్ ఫ్రంట్' వారపత్రికతోపాటు, వివిధ భారతీయ భాషల్లో ముద్రింపబడే పత్రికలన్నీ నిషేధింపబడ్డాయి. తర్వాత వివిధ రాష్ట్రాల మధ్య సంధానకర్తగా, 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్లంలో మాసపత్రిక ప్రచురించబడింది. ఆ కాలంలో ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వివిధ భాషల్లో రహస్య పత్రికలు పరిమిత స్థాయిలోనైనా నడిచాయి. ఆంధ్రదేశంలో 'స్వతంత్ర భారత్' ఒకటి.

జాతీయ, అంతర్జాతీయ మార్పుల దృష్ట్యా 1942లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడింది. ఆంధ్రలో ప్రజాశక్తి వారపత్రిక వెలువడింది. 1945లో అది దినపత్రికగా ప్రచురించబడింది.

1948-52 మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి తీవ్ర నిర్బంధ విధానానికి గురయింది. కమ్యూనిస్టులు పని చేసే పత్రికలను కూడా ప్రభుత్వం నిషేధించింది. నిర్బంధ కాలంలో బొంబాయి నుండి గుజరాతీ, మరాఠీ భాషల్లో 'మషాల్' పేరుతో దినపత్రికలు వెలువడ్డాయి. కొన్ని మాసాల తర్వాత అవి నిషేధించబడ్డాయి. తర్వాత 1949-51 మధ్యకాలంలో మరాఠీభాషలో 'యుగంతర్' గుజరాతీ భాషలో 'జై గుజరాత్' వారపత్రికలు వెలువడ్డాయి.

1952 తర్వాత

1952 నుండి తిరిగి కమ్యూనిస్టు పార్టీ బహిరంగంగా పనిచేయసాగింది.. దేశవ్యాపితంగా వివిధ భాషల్లో పత్రికలు ప్రారంభించబడ్డాయి. ఆంధ్రాలో 'ప్రజాశక్తి' 'మళయాళంలో దేశాభిమాని', బెంగాల్‌లో 'స్వాధీనత' అలాంటి పత్రికలే.

ఉత్తేజకర స్మృతులు

బొంబాయి నుండి వెలువడే పత్రిక 'నేషనల్ ఫ్రంట్' ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాగానే నిషేధింపబడింది. ఆ తర్వాత 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్ల మాసపత్రిక రహస్యంగా ప్రచురించబడింది. పోలీసులు బొంబాయిలో దీనికి పెద్ద ప్రెస్ ఉండేదని భావించేవారు. కానీ ఒక చిన్న ప్రెస్ మాత్రమే ఉండేది. ఆ ప్రెస్ కోసం రెండున్నర సంవత్సరాల కాలం పోలీసులు బొంబాయి నగరమంతా గాలించారు. కాని ప్రెస్ స్థావరం దొరకలేదు. అలా అడుగడుగునా ఆపదల్ని ఎదుర్కొంటూ ప్రాణసమానంగా ప్రెస్‌ను కాపాడుకోవాల్సి వచ్చేది. ఆ రోజుల్లో బెంగాల్, పంజాబ్, ఆంధ్ర తదితర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది యువకులు కంపోజిటర్స్‌గా ఆ ప్రెస్‌లో పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆంధ్రదేశానికి చెందిన వెంకటేశ్వరరావు అనే కంపోజిటర్ రహస్య ప్రెస్‌లో పనిచేస్తూ మృతి చెందాడు. ఏ ప్రతికూలల్లో పనిచేయటానికి, త్యాగాలు చేయటానికి, ఆ రోజుల్లో ఎంతోమంది ఉత్సాహపడుతూ ఉండేవారు. ఎడిటర్లు, వర్కర్లు అందరూ పూర్తికాలం అదే పనిగా ఉన్న వారే. అదేవిధంగా వేతనాలలో కూడా వ్యత్యాసాలు ఉండేవి కావు. ప్రతి ఒక్కరికీ రు.25/-లు వేతనం ఇవ్వబడేది. కుటుంబం ఉన్నవారికి మాత్రం అదనంగా రు.30/-లు అలవెన్సు ఇవ్వబడేది. ప్రెస్‌లో పనిచేసేవారిలో పెక్కుమంది బ్రహ్మచారులుగా ఉండేవారు. పని ఒత్తిడిగా ఉండటం వల్ల ఆ రోజుల్లో రెండు షిఫ్టులు నిర్వహింపబడేవి. అవసరం అయినప్పుడు సిబ్బంది రోజుకు 20 గంటలు పనిచేసేవారు.

ప్రెస్‌పై దాడి - వీరోచిత ప్రతిఘటన

1945 జనవరిలో బొంబాయిలో కాంగ్రెస్‌వాళ్లు జనాన్ని రెచ్చగొట్టి పత్రిక ప్రెస్‌పై దాడి చేయించారు. ప్రెస్‌లోని ప్రతి ఒక్క కార్మికుడూ వీరోచితంగా నిలబడి ప్రతిఘటించారు. దాడిచేసిన మూక వందరెట్లు ఉన్నా కార్మికులు చలించలేదు. తరిమితరిమి కొట్టారు. దాదాపు

వి.ఆర్.బొమ్మారెడ్డి

కార్మికులందరికీ ఆ ప్రతిఘటనలో దెబ్బలు తగిలాయి. అయినా నిలబడి ఎదుర్కొన్నారు. దుండగుల దాడిలో అచ్చుయంత్రం దెబ్బతిన్నది. న్యూస్‌ప్రింట్ కాల్చివేయబడింది. అయినా పత్రిక ఆగిపోలేదు. మరో ప్రెస్‌లో రాత్రింబవళ్లు పనిచేసి రెండు వారాలపాటు పార్టీ పత్రికలు ముద్రింపబడ్డాయి. అటు తర్వాత కూడా కాంగ్రెస్‌వాదులు పెక్కుసార్లు ప్రెస్‌పై దాడిచేశారు. ఒకసారి బాంబు కూడా విసిరారు. 1950లో ప్రజాశక్తి మేనేజర్ నాగులపల్లి కోటేశ్వరరావును అరెస్టుచేసి రాజమండ్రివద్ద కాల్చి చంపారు.

ఆంధ్రలో పత్రికలు

ఆంధ్రలో ప్రచురించబడిన అభ్యుదయ, కమ్యూనిస్టు పత్రికలకు కూడా ఉజ్వల చరిత్ర ఉంది. ఎన్నో నిర్బంధాలు... ఎన్నో ఆటుపోట్లు.. ఎంతో దమనకాండ.. వాటన్నింటినీ త్యాగదీక్షతో.. ఆశయబలంతో ఎదుర్కొని ఇక్కడ కూడా పత్రికలు ప్రచురించాల్సి వచ్చింది.

ఉప్పు సత్యాగ్రహం అనంతరం అనేకమంది యువకులు, టెర్రరిస్టు భావాలుగల వారు సోషలిజం వైపుకు ఆకర్షింపబడ్డారు. తత్ఫలితంగా కొన్ని పత్రికలు వామపక్ష రాజకీయాలతోపాటు, సోషలిస్టు భావాలను అవి స్పష్టంగా ప్రచారం చేయనారంభించాయి. 1935 ప్రాంతంలో 'ప్రభ' అనే పక్షపత్రిక అతివాద భావాలను, కొంతవరకు సోషలిస్టు భావాలను వ్యాప్తిలోకి తెచ్చింది.

'నవశక్తి'

అయితే... సోషలిస్టు పత్రికగా ఆంధ్రదేశంలో మొట్టమొదటిసారిగా ప్రచురింపబడిన పత్రిక 'నవశక్తి'. 1937, డిసెంబర్ 15న రాజమండ్రి నుండి ఆ తర్వాత విజయవాడ నుండి నడపబడింది. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధంలో ఉంది. కొన్నాళ్లు రాజమండ్రి నుండి నడిచిన నవశక్తి ఆ తర్వాత విజయవాడ నుండి వెలువడింది.

నవశక్తి త్రిపుర కాంగ్రెస్ సంచిక భారత జాతీయోద్యమాన్ని మార్క్సిస్టు దృక్పథంతో సింహావలోకనం చేసింది. అలాగే రష్యన్ సంచిక సోవియట్ విజయాలను వివిధ వ్యాసాలలో వివరించింది. పై రెండు ప్రత్యేక సంచికలు దేశభక్తుల్ని ఎంతగానో ఆకర్షించి, వారు కమ్యూనిజంవైపు మొగ్గటానికి తోడ్పడినాయి.

రెండో ప్రపంచయుద్ధం ఆరంభం కాగానే నిర్బంధ విధానం తీవ్రమైంది. దాన్ని ముందుగానే పసికట్టి పత్రికకు సంబంధించిన ప్రెస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ముందే జాగ్రత్తలు తీసుకొని నాయకులతో పాటు సంపాదకులు కూడా అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు.

రహస్య పత్రికగా 'స్వతంత్ర భారత్'

1939-42 మధ్యకాలంలో 'స్వతంత్ర భారత్' అనే పత్రిక రహస్యంగా ప్రచురించబడింది. ఆ పత్రిక దగ్గర ఉంటే జైలుశిక్ష పడే రోజులవి. అయినా అనేకమంది ఆ పత్రికను చదివేవారు..

ప్రజాశక్తి వారపత్రిక

1942 జూన్‌లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడటంతో నాయకులు చాలామంది అజ్ఞాతవాసం నుండి, జైళ్ల నుండి బయటకి వచ్చారు. ఆ స్థితిలో 1942, జూన్ 17న ప్రజాశక్తి వారపత్రికగా అవతరించింది. అధికార రీత్యా కమ్యూనిస్టు పత్రికగా పేర్కొనబడిన మొదటిపత్రిక ప్రజాశక్తి. ఆ విధంగా రెండున్నర సంవత్సరాలపాటు వారపత్రికగా ప్రజాశక్తి నడిచింది.

దినపత్రికగా ప్రజాశక్తి

ఇప్పటివలె కాక ఆనాడు ఒక కమ్యూనిస్టులు పనిచేసే దినపత్రిక ప్రచురణకు ప్రభుత్వ అనుమతి పొందాలంటే చాలా కష్టమైన పని. దానికితోడు దినపత్రికకు అవసరమైన సిబ్బందిని, యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవటానికి తగిన వనరులు, డబ్బు కూడా అవసరం. దినపత్రిక నిధికి పిలుపు ఇవ్వగానే సామాన్య ప్రజలు, పార్టీ అభిమానులెందరో విరాళాలందించారు. అభ్యుదయ యువకవులు సంపాదకవర్గంలో పనిచేయటానికి తమ సంసిద్ధత వెల్లడించారు. ప్రఖ్యాత చిత్రకారుడు, కవి, నవలాకారుడు అయిన అడవి బాపిరాజు ఉత్తేజితుడై తనంతతానుగా ప్రజాశక్తి ముఖచిత్రానికి అక్షరాలు రాసి పంపారు.

1945 డిసెంబర్ 3న ప్రజాశక్తి దినపత్రిక తొలి సంచిక విజయవాడ నుంచి వెలువడింది. ఆ విధంగా తెలుగునాట శ్రామికుల వాణిగా, అభ్యుదయ భావాల పతాకంగా ఉంది. ఆధునిక సౌకర్యాలు లేని ఆనాడు, విజయవాడలో దినపత్రిక నడపాలంటే అంత సులువైన పనికాదు. సంపాదకవర్గంలో చేరిన వారెవరికీ దినపత్రికలోఅంతకుముందు పనిచేసిన అనుభవం లేదు. దీక్ష, ఉత్సాహమే వారికున్న పెట్టుబడి. వివిధ ప్రజా ఉద్యమాల్లో పనిచేసే కార్యకర్తలే ఎక్కడికక్కడ పత్రికా విలేకరులుగా పనిచేసేవారు.

ప్రజలిచ్చిన విరాళాలతో, కాట్రగడ్డ సోదరుల తోడ్పాటుతో మొగల్‌రాజపురంలో 'ప్రజాశక్తి నగర్' వెలిసింది. అక్కడే పత్రికలో పనిచేసేవారు కాపురాలుండేవారు. అభిమానులకు ప్రజాశక్తినగర్ యాత్రాస్థలంగా ఉండేది. ఎన్ని ఇబ్బందులెదుర్కోవాల్సి వచ్చినా ప్రజాశక్తి తెలుగు పత్రికా ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని పొందగలిగింది.

1948లో కమ్యూనిస్టు ఉద్యమంపై నిర్బంధకాండ ప్రారంభమైంది. పత్రికా కార్యాలయంపై పలుమార్లు పోలీసుదాడులు జరిగాయి. చివరికి నిర్బంధకాండ తీవ్రతరమైంది. పత్రిక ముద్రణాలయాన్ని, ప్రచురణల్ని, గ్రంథాలను పోలీసులు దాడిచేసి నాశనం చేశారు. ఆ విధంగా 1948 ఏప్రిల్ 22 తేదీలో ప్రజాశక్తి మూతపడ్డది.

రహస్య కాలంలో పత్రికలు

ప్రభుత్వ క్రూర నిర్బంధకాండలో... పాశవిక దాడుల్లో చాలామంది నాయకులు జైళ్లలో మగ్గవలసి వచ్చింది. వేలాదిమంది కాల్చివేయబడ్డారు. చిత్రహింసలకు గురిచేయబడ్డారు. అలాంటి పరిస్థితుల్లో పార్టీ సందేశాన్ని ప్రజలకు వేర్వేరు రూపాల్లో అందించటానికి కొన్ని పత్రికలు కృషిచేశాయి. జనత, సందేశం, జనవాణి పత్రికలు అలా నడుపబడ్డాయి.

తిరిగి ప్రజాశక్తి ప్రచురణ

1951 ఆగస్టు నుండి నిర్బంధకాండ కొంతవరకు సడలింది. ప్రధాన నాయకులంతా ఇంకా జైలులోనూ, అజ్ఞాతవాసంలోనూ ఉండగానే 1951 నవంబర్ 21వ తేదీ నుండి ప్రజాశక్తి వారపత్రిగా వెలువడటం ప్రారంభమైంది. 1952 జనరల్ ఎన్నికల సందర్భంగా ద్వైవారపత్రికగా వెలువడింది.

'విశాలాంధ్ర' ప్రారంభం

ఎన్నికల అనంతరం కమ్యూనిస్టు ముఖ్య నాయకులంతా బహిరంగంగా రావటంతో తిరిగి దినపత్రిక ప్రచురించాలని, ఆంధ్ర రాష్ట్రాన్నే గాక విశాలాంధ్రను కూడా సాధించాలనే లక్ష్యంతో దినపత్రికకు 'విశాలాంధ్ర' పేరు పెట్టారు ఆ విధంగా 1952 జూన్ 22న దినపత్రిక అవతరించింది.

మరో మజిలి - జనశక్తి దినపత్రిక

జైలు నుండి నాయకులంతా బయటికి వచ్చిన తర్వాత రానున్న జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జనశక్తిని దినపత్రికగా తీసుకురావాలని నిర్ణయించారు. ఆ విధంగా 1966 సెప్టెంబర్ ఒకటిని జనశక్తి దినపత్రికగా ప్రచురణ ప్రారంభమైంది.

ప్రజాశక్తి పునర్వికాసం

తరువాత1968 జులై 28న 'ప్రజాశక్తి' వారపత్రికగా పునరుద్ధరింపబడింది. 13 సంవత్సరాలపాటు ప్రజాశక్తి వారపత్రికగా, ద్వైవారపత్రికగా, ఎన్నికల సందర్భంలో దినపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటి నుండి ప్రజాశక్తి తిరిగి దినపత్రికగా పునఃప్రారంభమై అప్రతి హతంగా ముందుకు సాగుతోంది.

ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డా॥ ఎన్.టి.ఆర్. వైద్యసేవ పథకం ద్వారా మా హాస్పిటల్ నందు ఈ క్రింది విభాగాల్లోని జబ్బులకు ఉచితంగా చూడబడును.

- క్రిటికల్ కేర్ విభాగము
- పాలిట్రామ విభాగము
- జనరల్ మెడిసిన్ విభాగము
- జనరల్ సర్జరీ విభాగము
- స్త్రీ మరియు ప్రసూతి విభాగము
- చిన్న పిల్లల విభాగము
- ఊపిరితిత్తుల విభాగము
- చెవి,ముక్కు మరియు గొంతు విభాగము
- ఎముకల మరియు కీళ్ళ విభాగము
- కంటి విభాగము చర్మ వ్యాధుల విభాగము

గమనిక : ఇక్కడ లభించని స్పెషాలిటీ సర్వీసెస్ మరియు సూపర్ స్పెషాలిటీ సర్వీసెస్ మన తెలుగు రాష్ట్రాల్లో డా॥ ఎన్.టి.ఆర్.వైద్య సేవల పథకం ద్వారా గుర్తించబడిన టీచింగ్ మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లభించును.
వివరాలకు సంప్రదించండి : 9533906248, 8121217102.

FATHIMA INSTITUTE OF MEDICAL SCIENCES

Approved & Recognised by NMC-New Delhi, Affiliated to NTRUHS,Vijayawada, A.P.
Ramarajupalli (V&P), Pulivendula Road, Kadapa-516 003, Ph: 08562-200505,
Email: fims.kadapa.ap@gmail.com.

ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక,
విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే తెలుగు పత్రికా రంగంలో
ప్రజా పక్షపాతిగా పేరొంది ప్రజల హృదయంలో
చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి
దినపత్రిక నిజాన్ని నిర్భయంగా ఎలుగెత్తి చాటుతూ...
ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా
వార్తలు ప్రచురిస్తూ ప్రతి ఉదయాన్నే ప్రజలను
పలకరించే దినపత్రిక 44వ వార్షికోత్సరం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

డి. వెంకటరామయ్య M.Tech
సూపరింటెండింగ్ ఇంజినీరు,
ఎన్టీఆర్ టి.జి.పి. సర్కిల్, కడప, వైఎస్ఆర్ జిల్లా.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
SAIBABA HIGH SCHOOL, KADAPA
knowledge is power
SAIBABA
HIGH SCHOOL
SAIBABA NAGAR, AKKAYAPALLI, KADAPA.
Transportation Facility
SAIBABA INSTITUTIONS
Nurturing Holistic Development
CBSE Curriculum
Embracing Activity Learning, Life Skills and Holistic Teaching ...
ELITE FOUNDATION PROGRAMME
PAVING THE WAY TO SUCCESS IN IIT & NEET Examinations
Happy Play School
Blooms with Joy & Fun
From 3rd - 10th Good Hostel Facilities for both Girls & Boys
A/c. Class Rooms
Brilliance Begins here .....
సెల్ : 9154944970, 9154944955
యం.వి.సాయిసుధీర్ కుమార్‌రెడ్డి
సాయిబాబా విద్యాసంస్థల వైస్ చైర్మన్, కడప.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక
నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు,
సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం
SAVE PHARMACY PROFESSION
వై. శ్రీధర్ రెడ్డి
గ్రేడ్-2 ఫార్మసిస్టు, ఫార్మసి డిపార్ట్‌మెంటు,
గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రిమ్స్, కడప

అక్షరాయుధ యోధుడు మోటూరు హనుమంతరావు

మోటూరు హనుమంతరావు విప్లవ జీవితంలో విలక్షణ వ్యక్తిత్వాంశాలూ మదిలో మెదులుతాయి. ప్రజాశక్తి స్థాపన, పరిరక్షణ, నిర్వహణ, విస్తరణ అన్నింటితో ఆయనది అవినాభావ సంబంధం. ఆయన ప్రజాశక్తికి పర్యాయపదం. అక్షరాలను ఆయుధంగా చేసుకున్నారు. సమాజంలోని సమస్యల పొట్టచీల్చి ప్రజాకోణాన్ని ఆవిష్కరించారు. సంపాదకుడుగానూ సారథిగానూ సుదీర్ఘకాలం పాటు ఆయన ఈ పత్రికకు ఆద్యుడూ బాధ్యుడూ కూడా.

1917లో గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా వెల్లటూరులో పేద రైతు కుటుంబంలో పుట్టిన ఎంహెచ్ పాఠశాల దశలోనే స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకున్నారు. 1930 నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రారంభించారు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్రధారి. 1943లోనే గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి అయ్యారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఆక్రమించిన ఆ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్రధారి అయ్యారు. కొరటాల సత్యనారాయణతో సహా ఎందరికో పార్టీ సభ్యత్వం ఇచ్చారు. కళా సాహిత్యాల పట్ల ప్రత్యేకాసక్తి గల ఎంహెచ్ ప్రజానాట్యమండలికి మార్గదర్శకుడుగా ప్రజా కళా సృజనకు దోహద పడ్డారు. శ్రీశ్రీ మొదలుకొని నిన్నమొన్నటి యువ రచయితల వరకూ ఎందరితోనో ఆయనకు అనుబంధముంది. జమున మొదలుకొని శారద వరకూ గుమ్మడి నుంచి మాదాల రంగారావు వరకూ భిన్నతరాల నటీనటులు ఆయనకు సుపరిచితులే. వాస్తవానికి ఆయనలో ఆఖరి వరకూ కనిపించని కళాకారుడుండేవాడు. దిగంబర కవిత్వం నిరసన పేరుతో సభ్యతా ప్రమాణాలను కూడా తోసిపుచ్చే కసిత్వంగా తయారై తర్వాత విరసంలోకి పయనం కట్టినప్పుడు జరిగిన చర్చలో ఆయన పాత్ర చాలా కీలకమైంది. సాహిత్యోద్యమంపై మార్క్సిస్టు అవగాహన పేరుతో ఆయన రాసిన పుస్తకం చాలా విలువైంది.

1948లో అవిభక్త కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడుగా ఎన్నికైన ఎంహెచ్ అనేక కీలకమైన తీర్మానాలూ, నివేదికలూ, పత్రాల రూపకల్పనలో ముఖ్య పాత్రవహించారు. నిర్బంధాల, నిషేధాల మధ్య రహస్యంగా పనిచేస్తూ వీర తెలంగాణా సాయుధ పోరాటానికి సహాయ మందించారు.అప్పటి ప్రజాశక్తి పత్రిక ప్రభుత్వ దాడిలో ధ్వంసమైన తర్వాత 'జనత' పత్రిక తీసుకురావడానికి తొలి సన్నాహాలు చేశారు. ఇంతలోనే 1949 మేలో అరెస్టయ్యారు. నరక కూపాలుగా రాక్షసత్వ కేంద్రాలుగా వున్న నాటి జైళ్లలో కూడా వీరోచిత పోరాటాలలో పాల్గొని అమరులైన వారి సరసనే ఆయనా వున్నారు. 1952లో విడుదలైన వెంటనే రేపల్లె నియోజక వర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి అప్పటి రాష్ట్ర మంత్రి కల్లూరి చంద్ర మౌళిపై విజయం సాధించారు. విశాలాంధ్ర కోసం అనేక కరపత్రాలు, పుస్తకాలు రాశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభలో ఉప నాయకులుగానూ బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల పోరాటంలోనూ, తర్వాత కూడా పార్టీ ప్రచారానికి శక్తివంతమైన ప్రచారాయుధాలందించారు. సమైక్య రాష్ట్ర సాధనకై పోరాడుతున్న నాటి సందర్భానికి తగినట్టు 'విశాలాంధ్ర' పత్రికను ప్రారంభించగా 1953 జూన్‌లో ఆయన సంపాదకుడుగా ఎన్నికయ్యారు. నాటి నుంచి అర్ధశతాబ్ది పాటు వెలువడిన పార్టీ పత్రికలన్నింటిలోనూ ఆయన ప్రత్యక్ష పాత్ర వుంది. కారాగారంలో వున్నా రహస్య జీవితంలో వున్నా శాసనసభ్యునిగా వున్నా పార్టీ కార్యదర్శిగా వున్నా విశాలాంధ్ర, జనశక్తి, ప్రజాశక్తి దిన, వార పత్రికలన్నింటికీ ఆయన జీవనాడి అయ్యారు. రాజకీయ విధానాన్ని సూటిగా వివరించడంలోనూ, కమ్యూనిస్టులపై దుష్ప్రచారాలను శక్తివంతంగా తిప్పికొట్టడంలోనూ ఆయనది ఒక గొప్ప వరవడి.

యాభయ్యవ దశకంలో కమ్యూనిస్టులపై కాంగ్రెస్ అనేక నీచాతినీచమైన దాడులకు దిగినప్పుడు దాన్ని అక్షరాయుధాలతో వమ్ము చేయడంలో ఎంహెచ్ పాత్ర మరపురానిది. విశ్వవిద్యాలయాల్లో చదువుకోకపోయినా కుటుంబానికి కూడా పాండిత్య నేపథ్యం లేకపోయినా స్వయం కృషితోనే ఆయన భాషా పాటవం పెంచుకున్నారు. జనంలోంచి వచ్చిన మనిషి గనక మాటకు వుండే తూకం ఆయనకు బాగా తెలుసు. అంతకుముందు మద్దుకూరి చంద్రం కూడా సంపాదకుడుగా సులభ శైలిలో రాస్తాడని పేరున్నా ఎంహెచ్ రాజకీయ వాదోపవాదాలలో నిశితమైన వినూత్న శైలి ప్రవేశపెట్టారు. దానికి ప్రాణం వర్గ చైతన్యం కాగా దాని శక్తి రాజకీయ విధానం. మహాకవి శ్రీశ్రీ కవిత్వంలో తెలుగు భాషను పోరాట భాషగా చేస్తే ఎంహెచ్ కలం రాజకీయ వర్గ చైతన్య భరితమైన భావజాలానికి పద సంపదను సమకూర్చింది. మార్క్సిస్టు మేధావులు పండితులూ అనేక మంది వుండొచ్చు. కాని ఆ భాషను సిద్ధాంత రాజకీయ ప్రచారానికి శక్తిమంతంగా వాడుకోదగిన వారు తక్కువే. ఈ విషయంలో ఎంహెచ్, మాకినేని బసవపున్నయ్య అగ్రగణ్యులు. గ్రామీణ జీవితంలోని సహజ భాషను ప్రాచీన శతకాలు, అధునిక సాహిత్యాలలోని భాషా ప్రయోగాలనూ మేళవించారు. దానికి ఆధునికాంగ్ల పోకడలను కలగలిపారు. అన్నిటినీ మించి మార్క్సిస్టు భావజాలాన్ని మేళవించారు. ఈ ప్రయోగాలతో వారు అతి శక్తివంతమైన రాజకీయ భాషను వాడుకలోకి తెచ్చారు. 'తీరు తెన్నులు' పేరుతో ఎంహెచ్ విశాలాంధ్రలో నిర్వహించిన శీర్షిక అప్పట్లో ప్రసిద్ధం. దారీ తెన్నూ అన్న మాట అంతకుముందు ఎక్కువగా వుంటే దాన్ని తీరు తెన్నులుగా ఆయన వాడుకలోకి తెచ్చిన మాటకు మొదట భాషావేత్తలు అభ్యంతరాలు పెట్టారు గాని ఆచరణలో అదే నిలబడిపోయింది.

విశాలాంధ్ర తర్వాత జనశక్తి కాలంలోనూ ఎంహెచ్ కలం పదునైన రచనలే అందించింది. రాష్ట్రంలో సిపిఎంకు ఆయన తొలి కార్యదర్శిగా ఎన్నికై

పద్దెనిమిది సంవత్సరాలు ఆ బాధ్యతలు నిర్వహించారు. ఈ కాలంలోనే నక్సలైట్ విచ్ఛిన్నాన్ని సైద్ధాంతికం గానూ నిర్మాణ పరంగానూ ఎదుర్కొని పార్టీని కంటికి రెప్పలా కాపాడేందుకు అగ్రగామిగా నిలిచారు. వాస్తవానికి 1964, 1968 రెండు సందర్భాల్లోనూ రాష్ట్రంలో సిపిఎం పునాదిని పరిరక్షించడంలోనూ, రాజకీయ వైఖరిని చాటిచెప్పడంలోనూ ఆయనదే ప్రథమ పాత్ర. ఈ పోరాట క్రమంలోనే ఆయన భాష పదునెక్కింది. వర్గ నైశిత్యం ఇనుమడించింది. కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద అతివాదాలకు ఎడాపెడ ధోరణులని ఆయనే నామకరణం చేశారు. సూత్రబద్ధం, కంకణధారులుగా పనిచేయడం, నికరంగా నిలబడటం, సలాం గొట్టడం వంటి పదాలను ఆయన బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. పడికట్టు పదాలు, కమ్యూనిస్టు పరిభాష అని గేలి చేసే అనేకమంది దాని వెనక వుండే సిద్ధాంత బలాన్ని సహించలేకనే అలా మాట్లాడుతుంటారు. కాని మళ్లీ ఆ పదాలనే పట్టుకు వేళ్లాడుతుంటారు! పదాలమధ్య దీరాలివ్వడం ద్వారా అదనపు భావాన్ని స్ఫురింపజేయడం ఆయన విధానం. 'కష్టజీవుల కడుపు గొట్టడం ప్రజాస్వామ్యమూ, దాన్ని ప్రతిఘటించడం ఫాసిజమూనా?' అన్నప్పుడు వేరే వ్యాఖ్య లేకుండానే భావం చేరిపోతుంది. 'వీర తెలంగాణా యోధులు ఎత్తినవి తెల్ల జండాలు కాదు: ఎర్రజండాలు' వంటి శీర్షికలు రాజకీయంగా ఉగ్రూతలూపేవి. 'సంక్షోభంలో సంక్రాంతి', 'యువతరానికి వెలుగుబాట సోషలిజం', 'కారు చీకటిలో కాంతిరేఖలు', 'విశాలాంధ్రలో విషాదఛాయలు' వంటి శీర్షికలన్నీ బాగా ఆకర్షించాయి.

1964, 1966లలో కూడా ఎంహెచ్ మళ్లీ జైలు జీవితం అనుభవించారు. 1975-77 మధ్య ఇందిరాగాంధీ ఎమర్జన్సీ కాలంలో కఠోరమైన రహస్య జీవితం గడిపారు. ఆయనను అరెస్టు చేసేందుకు అప్పటి జలగం వెంగళరావు ప్రభుత్వం వారంటు జారీచేసి ఇంటిగోడపై అతికించి కక్షగట్టి వ్యవహరించింది. వాటన్నిటి మధ్య అజ్ఞాత జీవితం గడుపుతూనే ఆయన అత్యవసర పరిస్థితిపై అక్షరాయుధాలు కురిపించారు. 'అంజి' అన్న చిన్నప్పటి పేరుతో ఇందిరా, సంజయ్‌ల నిరంకుశ పాలనను అపహాస్యం చేసే రచనలు చేశారు. సంజయ్ గాంధీని బాలభానుడని కాంగ్రెస్ నేతలు ఆకాశానికెత్తుతుంటే 'రాజు వెడలె' పేరుతో ఆయన వ్యంగ్య రచన చేస్తూ 'అయితే సాయింత్రం కనిపించడు కదా' అని ప్రశ్నించారు! సెన్సార్ నిబంధనలను ధిక్కరించి ప్రజాశక్తి వారపత్రిక వాటిని ప్రచురించడం అప్పట్లో పెద్ద సంచలనం. మరో వైపున ఆ కాలంలోనే సిపిఎం 'రావు' పేరుతో రాజకీయంగా ఉత్తేజం కలిగించే పలు రచనలతో పాటు రోజెన్ బర్గుల జీవిత కథను ధారావాహికంగా రాసి ప్రచురించారు. 1981 అఖిలపక్ష ఉద్యమం సందర్భంలోనూ అదేవిధంగా ఉత్తేజమిచ్చారు. అదే సంవత్సరం ప్రజాశక్తి దినపత్రిక పున: ప్రారంభమైనప్పుడు రాష్ట్రకార్యదర్శిగానూ, శాసనమండలి సభ్యుడుగానూ వుంటూనే పత్రికా బాధ్యతలు కూడా నిర్వహించాలని పార్టీ చేసిన నిర్ణయాన్ని శక్తివంచనలేకుండా అమలు జరిపారు.

ప్రజాశక్తి దినపత్రికను ప్రజలందరి పత్రికగా తీర్చిదిద్దే సందర్భంలో సమతుల్యత దెబ్బతినకుండా చూసేందుకు ఆయన ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. వాస్తవికత, వార్తా ప్రాధాన్యత, రాజకీయ దృష్టి ఏదీ దెబ్బతినకుండా సమాచారం అందించాలని తాపత్రయపడేవారు. 1984లో ఎన్‌టిఆర్‌ను నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడిచిన సందర్భంలో సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం నెలరోజులూ దానిపైనే సంపాదకీయాలు రాస్తూ వచ్చారు. మరో వైపున ఆ పోరాటంలో ఉపన్యాసకునిగానూ అన్ని చోట్లా పర్యటించారు. ఆయనెప్పుడూ ఈ ద్వంద్వ బాధ్యతా పోషణ చేస్తూనే వచ్చారు. మరీ ముఖ్యంగా పార్టీ కార్యకర్తలపై దాడులు, హత్యాకాండలు జరిగినప్పుడు హుటాహుటిన తరలివెళ్ళేవారు. అక్కడ దారుణాన్ని ఖండించి రావడంతో పాటు పత్రికలోనూ రాసేవారు. అందుకే ఆయన సవ్యసాచి. రాజీలేని వర్గ పటిమకు మారుపేరైన ఎంహెచ్, దివాళాకోరు ధోరణులను ఎప్పుడూ సహించేవారు కాదు. 'చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతుంది. బతికిన చేప ఎదురీదుతుంది' అనేది ఆయన తరచూ చేసే ప్రయోగం. పార్టీపై దుష్ప్రచారం చేసేవారినుద్దేశించి 'గాజుకొంపల్లో కూచుని రాళ్లు రువ్వడం' అనేవారు(అద్దాల మేడలో అనకుండా గాజుకొంప అనడం ఆయన జీవద్భాషలో భాగం) 1986లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనా పత్రిక బాధ్యతలను నిర్వహిస్తూ వచ్చారు. ఇంచుమించు అప్పుడే సోవియట్‌లో గోర్బచెవ్ నాయకత్వంలోకొచ్చాక ప్రవేశపెట్టిన దిగజారుడు విధానాలు ఆయనకు చాలా ఆగ్రహావేదనలు కలిగించాయి. వాటిని ఇక్కడ కొందరు ఆకాశానికెత్తుతుంటే ఆయన వాటి ప్రమాదకర పోకడలను గురించి హెచ్చరిస్తూ వచ్చారు. ధర్మరాజు జూదంలో ద్రౌపదితో సహా అన్నింటినీ పణంగా పెట్టినట్టు గోర్బచెవ్ సోషలిజానికే తిలోదకాలిస్తున్నాడని ముందుగా హెచ్చరించిన వారిలో ఆయన ముఖ్యులు. చివరకు 1991 ఆగస్టులో ఆ దేశమే విచ్ఛిన్నమైన తర్వాత కూడా సోషలిజం అజేయమని దృఢంగా ప్రకటించిన ధీమంతుడు ఎంహెచ్.

ప్రజాశక్తి సంపాదకుడు గానే గాక నిర్వాహక సంస్థ కన్వీనర్ గానూ ఎంహెచ్ దానికి సంబంధించిన ప్రతి చిన్న నిర్ణయం లోనూ భాగస్వామిగా వున్నారు. ఏదైనా లోతుగా పరిశీలించి అన్ని కోణాల నుంచీ ఆలోచించి అడుగు వేయడం తప్ప హడావుడి ఆయనకు తెలియదు. మధ్యలో కొంత కాలం చిక్కులెదుర్కొని పత్రిక నాలుగు పేజీలకు తగ్గినా మళ్లీ నిలదొక్కుకుని మరింత విస్తరణ దిశగా ప్రజాశక్తిని నడవడంలో పార్టీ, పత్రిక సహచరులతో పాటు ఆయన పాత్రా ప్రధానమైంది. రాజకీయ పత్రికలు నడపడం కష్టమన్న మాటను పూర్వపక్షం చేస్తూ ప్రజాశక్తి ఈ రోజు తొమ్మిది ఎడిషన్లుగా వెలువడుతున్నదంటే దీని వెనుక ఎంహెచ్ కృషి అమోఘం. పత్రికతో పాటు అందులో పనిచేసే సిబ్బందిని కన్నబిడ్డల్లా ప్రేమిస్తూ వారి కష్టసుఖాలకు ప్రతిస్పందిస్తూ ఆయన అందరికీ పెద్దదిక్కుగా నిలిచారు. మరోవైపున శ్రుతిమించిన స్వార్థంతో దిగజారిన వారిని అంతే గట్టిగా ఈసడించుకున్నారు.

ప్రజా జీవితంలో ప్రమాణాలకు ఆయన పెట్టింది పేరు. ఎన్ని బాధ్యతలు నిర్వహించినా వీసమెత్తు విమర్శలకు ఆస్కారమివ్వకుండా జీవితం గడిపారు. అందుకే ఆయన పట్ల కమ్యూనిస్టులే గాక అన్ని పార్టీల వారూ అమితమైన గౌరవం ప్రదర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోనేగాక దేశవ్యాపితంగానూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని సరైన దిశలో నడపడానికి అంకితమైన అగ్రనేతలలో ఆయన ఒకరుగా నిలిచిపోయారు. 1943లో గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా మొదలైన ఆయన జీవన ప్రస్థానం అరవయ్యేళ్ల పాటు అదే బాటలో అంకితభావంతో నడిచి 1998లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యత్వం వరకూ సాగింది. ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకుడైన ఎంహెచ్ దాని విస్తరణను కళ్లారా చూసి సంతోషించగలిగారు. ఆయన కుటుంబం యావత్తూ ముఖ్యంగా సతీమణి ఉదయంగారు, కుమార్తెలు డాక్టర్లు టాన్యా, ఉష, అల్లుళ్లు రంగారావు, సుధాకర్ తదితరులందరూ కమ్యూనిస్టు ఉద్యమ పథంలోనే కొనసాగారు. ప్రజాశక్తిని, ప్రజా ఉద్యమాన్ని కుటుంబంగా భావించిన ఎంహెచ్ నుంచి స్ఫూర్తి పొందిన వారంతా ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకుపోవడానికి దీక్షాబద్ధులై వున్నారు.

- తెలకపల్లి రవి.

కార్పొరేట్ల గుప్పిట్లో మీడియా

'మీడియా సంస్థలు నిష్పక్షపాతంగా ఉండాలి. వాస్తవాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్పాలి. ఎటువైపు మొగ్గు చూపకూడదు..' ఇది సాధారణంగా ప్రజల్లో ఉండే అభిప్రాయం! దీనికి తగ్గట్టుగానే వివిధ మీడియా సంస్థల ప్రచారం కూడా ఉంటుంది. తాము మాత్రమే నిఖార్సైన నిజాలు చెబుతామని, జర్నలిజానికి ప్రాణ ప్రతిష్ట చేస్తామని, ప్రజల కళ్లు, చెవులు అన్నీ తామే అవుతామని గొంతు చించుకుంటాయి! అదే వాస్తవమైతే ఇన్ని మీడియా సంస్థలు ఎందుకు? ఒక్కటే సరిపోతుంది కదా! ఈ మీడియా సంస్థలున్నీ ఏం చేస్తున్నాయి? ఉమ్మడి అజెండా ఏమైనా ఉందా? వీటిని నడిపిస్తున్న శక్తి ఏమిటి? తమను తాము ప్రధాన స్రవంతిగా చెప్పుకునే ఈ సంస్థలు ఎవరి కోసం పనిచేస్తున్నాయి?

పాత్రికేయరంగ నిష్పక్షపాతంపై చర్చ ఈ నాటిది కాదు. పత్రికలు పుట్టినప్పటినుండి ఈ అంశంపై వాదోపవాదనలు సాగుతూనే ఉన్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో 18వ శతాబ్ధంలోనే ఈ చర్చ ప్రారంభ మైంది. పత్రికలు పక్షపాత ధోరణితో వ్యవహరి స్తున్నాయని, కార్మికులు, పేదలకు సంబంధిం చిన అంశాలను పట్టించుకోవడం లేదనే అభిప్రాయాలు అప్పుడే వ్యక్తమయ్యాయి. చరిత్ర ప్రసిద్ధి గాంచిన రష్యా విప్లవానికి ముందు లెనిన్ రాసిన 'ఏం చేయాలి?' లో కార్మికవర్గానికి, దానికి నాయకత్వం వహించే పార్టీకి ప్రత్యేకంగా ఒక పత్రిక ఉండాలని, దానిని జనబాహుళ్యంలోకి విస్తారంగా తీసుకు పోవాలని సూచించిన విషయం తెలిసిందే. బ్రిటిష్ పాలనలో ఉన్న మన దేశంలో స్వాతంత్ర సాధనే లక్ష్యంగా వివిధ భాషల్లో అనేక పత్రికలు ఆవిర్భంచాయి. మన రాష్ట్రానికి వస్తే 'పెట్టుబడికి..కట్టుకథకు పుట్టిన విషపుత్రిక' అని మహాకవి శ్రీశ్రీ అభివర్ణించారు. ఈ ఉదాహంణలన్ని ఆవిర్భావం నుండి మీడియా సంస్థల ప్రస్థానం సాగుతున్న తీరును గుర్తు చేయడానికే! ఒకప్పుడు వ్యక్తులకు, సంస్థలకు పరిమితమైన మీడియా సంస్థల్లోకి కార్పొరేట్ యాజమాన్యాలు అడుగిడాయి. వీటితో పాటే, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రవహిస్తోంది. ఈ నిధుల ప్రవాహానికి అనుగుణంగా వాటి ఉద్దేశాలు, లక్ష్యాలు మారిపోతున్నాయి.

పెట్టుబడీదారి వ్యవస్థకు కేంద్రస్థానంగా ఉన్న అమెరికాలో చోటుచేసుకున్న మార్పులను పరిశీలిస్తే మీడియా ప్రస్తానం ఎలా సాగుతోందో అర్థం చేసుకోవచ్చు. 1730వ దశకంలో చాలా తక్కువ సంఖ్యలోనే దిన పత్రికలు అక్కడ ప్రచురితమయ్యేవి. దాదాపుగా అన్ని వ్యక్తుల ఆధీనంలో నడిచేవే! స్థానిక ప్రభుత్వాల మీద విమర్శలు, ప్రజా సమస్యకు పెద్దపీటవేసేవి. ఈ రాతలను సహించలేక 1734లో న్యూయార్క్ గవర్నర్ జాన్‌పీటర్ జెంజర్ అనే సంపాదకుడిపై క్రిమినల్ కేసులు పెట్టారు. ఈ కేసులకు వ్యతిరేకంగా చేసిన జాన్‌పీటర్ చేసిన పోరాటం పత్రికా స్వేఛ్చ అంశాన్ని మొట్టమొదటిసారిగా అమెరికాలో తెరపైకి తెచ్చింది. 1760 -70 సంవత్సరాల నాటికి వివిధ రాష్ట్రాల్లో 24 వారపత్రికల ప్రచురణ ప్రారంభమైంది. ఈ పత్రికలన్నీ కలిసి నెట్‌వర్క్‌గా ఏర్పడి వార్తలను పంపిణీ చేసుకునేవి. 1790లో రెండు పార్టీల వ్యవస్థ ఏర్పాటైన తరువాత సిద్ధాంత ప్రచారం కోసం రెండు పార్టీలు విడివిడిగా పత్రికల ముద్రణ చేపట్టాయి. జాతీయస్థాయి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశాయి. తమ పార్టీ భావజాలాన్ని ప్రచారం చేయడం, ప్రత్యర్థి పార్టీ మీద దాడి చేయడం వీటి ప్రధాన కర్తవ్యం.కరపత్రాలను కూడా అవి ముద్రించేవి. ఈ మీడియావార్‌లో భాగంగానే నియంత్రణకోసం అధికారంలో ఉన్న పార్టీలు చట్టాలు కూడా చేసేవి. 1798లో అధికారంలో ఉన్న ఫెడరలిస్టులు చేసిన ఒక చట్టం కారణంగా రిపబ్లిక్ పార్టీకిచెందిన దాదాపు 24 మంది పత్రికల సంపాదకులు, సిబ్బందిపై కేసులు పెట్టి జైళ్లపాలుచేశారు. 1850వ సంవత్సరపు అధికారిక లెక్కల ప్రకారం ఈ రెండు పార్టీలు దేశవ్యాపితంగా 1,630 పత్రికలను వెలువరించేవి. రెండు పార్టీలకు సంబంధం లేకండా 83 పత్రికలు ఉన్నప్పటికీ వీటి స్వతంత్రత ప్రశ్నార్థకమే! ఎప్పటికప్పుడు అందే ప్రయోజనాల ఆధారంగా వీటి మొగ్గు మారేవన్న విశ్లేషణలు ఉండేవి. 20వ శతాబ్ధపు ప్రారంభానికే అమెరికా పత్రికారంగంపై వాణిజ్యప్రకటనల ప్రభావం కనిపించింది. పత్రికల్లో రాజకీయ వార్తల నిడివి తగ్గి వాణిజ్య అంశాలకు ప్రాధాన్యత పెరిగింది. పత్రికలు ఆదాయ వనరుల కోసం వాణిజ్యసంస్థలపై ఆధారపడటంతో రాజకీయ నేతల అవినీతిపై కథనాలు పెరిగాయి. కొంతమేరకు ప్రజా సమస్యలు చర్చకు వచ్చాయి. అదే సమయంలో వాణిజ్య ప్రకటనలు ఇస్తున్న సంస్థల ప్రయోజనాలకు పెద్దపీట వేయడం, అవి చేసే నేరాలను చూసీ చూడనట్టు వదిలివేయడం ప్రారంభమైంది. రేడియో, టెలివిజన్ల రంగ ప్రవేశం, ప్రచురణ రంగంలో వచ్చిన మార్పు లతో పత్రికల యాజమాన్యాలకు అవసరమైన నిధుల సమకూర్చుకోవడమే అత్యంత ప్రాధా న్యంగా మారింది. దీనికను గుణంగా ప్రచు రించే అంశాల్లో మార్పులు చోటుచేసుకునేవి. ఇంటర్‌నెట్ రాకతో పోటీ మరింత పెరిగింది. అనేక పత్రికలు మూత పడ్డాయి. అప్పటివరకు ప్రకటనల ద్వారా పత్రికా రంగాన్ని పరోక్షంగా నడిపించిన కార్పొరేట్ సంస్థలు నేరుగా మీడియా రంగంలోకి అడుగుపెట్టాయి. భారీ పెట్టుబడులతో వార్తా, వినోద ఛానళ్లు, వెబ్‌సైట్లు, రేడియో స్టేషన్లతో తో పాటు దిన, వార పత్రికలను ప్రచురించే కార్పొరేట్ మీడియా గ్రూపులు ఆవిర్భవించాయి. 1993లో 90శాతం మీడియా 50 కంపెనీల చేతుల్లో ఉండేవి. ఇప్పుడు 4 కంపెనీలు 90శాతం అమెరికా మీడియాను స్వాధీనం చేసుకున్నాయి. సంఖ్యాపరంగా ఎన్నో పత్రికలు, ఛానళ్లు, రేడియో, స్టేషన్లు ఉన్నట్టు కనిపించినప్పటికీ వీటిని నడిపించే అదృశ్య హస్తం మాత్రం ఆ నాలుగు కంపెనీ లదే! బ్రిటన్‌లో 1986 వరకు 9 బహుళజాతి సంస్థలు 200 రకాల వార్తా పత్రికలు, మ్యాగజైన్లను ప్రచురించేవి. ప్రస్తుతం మూడు కంపెనీల చేతుల్లో 80 శాతం పైగా మీడియా రంగం కేంద్రీకృత మైంది. ఇప్పుడు న్యూస్ రూమ్‌లలో వార్తలు, విశ్లేషణలపై చర్చ జరగదు. తమ భావజా లానికి అనుగుణంగా పాఠకులను ప్రభావితం చేసేలా సమాచారాన్ని ఎలా వండివార్చాలన్నదే కీలకం! దీని వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు!

భారత్‌లో ఇలా ...

వలసపాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర సాధనే లక్ష్యంగా భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రారంభమైన అనేక పత్రికలు ప్రారంభం నుండే కాంగ్రెస్‌కు అనుకూల వైఖరిని తీసుకున్నాయి. స్వాతంత్ర పోరాటం లోని భిన్నస్వరాలను వినిపించకుండా చేసే ప్రయత్నం చేశాయి.



విప్లవకారుల పాత్రను, వారి కార్యక్రమాలను సాధ్యమైనంత తక్కువ చేసి చూపాయి. స్వాతంత్రానంతరం వాటి వర్గ స్వభావాన్ని బహిరంగంగా ప్రదర్శించడానికి ఏ మాత్రం వెనుకంజవేయలేదు. మన రాష్ట్రానికే వస్తే ఆ పోరాటంలోనే పురుడుపోసుకున్న

ఒక పత్రిక అమృతాంజన్ విక్రయాలకు, కమ్యూనిస్టులపై విష ప్రచారానికే పెద్దపీట వేసింది. దేశ వ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి నెలకొనడం యాధృశ్చికం కాదు. పత్రికా యాజమాన్యాల వర్గదృష్టే దీనికి కారణం. దీనర్థం ప్రజల సమస్యలు అసలు ప్రస్తావనకు రావని కాదు. వాటికి చాలా సందర్భాల్లో పెద్దపీట కూడా లభిస్తుంది. అయితే, సమస్య వెనుక ఉన్న అసలు కారణాన్ని మాత్రం విశ్లేషించకుండా పదాడాంబరాలతో కప్పివేయడమే కనిపిస్తుంది. లేనిపక్షంలో అస్థిత్వ వాదాలకు దారితీసేలా కథనాలు ప్రచురణ జరుగుతుంది. ఆర్థిక సంస్కరణల ముందు వరకు పత్రికలకు ప్రధాన ఆదాయ వనరులు వివిధ వాణిజ్యసంస్థలు ఇచ్చే ప్రకటనలే! ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం కోసం కొన్ని వార్తలను తొక్కిపెట్టడం వంటి సంఘటనలు అప్పుడప్పుడు చోటుచేసుకునేవి. ఆర్థిక సంస్కరణల తరువాత ఈ పరిస్థితిలో గణనీయమైన మార్పు వచ్చింది. సంస్కరణల ఫలితంగా పెద్దఎత్తున డబ్బుపోగేసుకున్న రాజకీయ నేతలు, కార్పొరేట్ సంస్థల యజమానులు మీడియాపై కన్నేశారు. ఫలితంగా దేశవ్యాప్తంగా మీడియా సంస్థల అంతర్గత పొందికలో భారీ మార్పు చోటుచేసుకుంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రవాహం మొదలైన తరువాత ఈ పరిస్థితి మరింత స్పష్టంగా కనపడుతోంది. అనేక మీడియా సంస్థలు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్లిపోయాయి. రిలయన్స్ ప్రస్థానం సాగిన తీరే దీనికి నిదర్శనం. 1993లో నెట్‌వర్క్ 18 పేరుతో మీడియా రంగంలోకి ప్రవేశించిన రిలయన్స్ ఇప్పుడు భారతీయ మీడియా రంగాన్ని ప్రత్యక్షంగానూ. పరోక్షం గానూ శాసిస్తోంది. విక్రయాలు, విలీనాలతో అన్ని ప్రాంతీయభాషల్లోకి ప్రవేశించింది. ఈ గ్రూపు ఆధీనంలో దేశవ్యాప్తంగా వివిధ రకాల ఛానళ్లు దాదాపు 70 నడుస్తున్నట్లు అంచనా. మరో ఆరేడు ఛానళ్లను తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మిగిలిన మీడియా సంస్థల్లోనూ ఇదే విధంగా కార్పొరేట్ శక్తులు, పెట్టుబడీదారులుగా మారిన రాజకీయ నేతలు ప్రవేశించారు. దాదాపు 80శాతం భారతీయ మీడియా కార్పొరేట్ సంస్థల కన్నుసన్నల్లో నడుస్తున్నట్లు అంచనా.

ఫలితం ఏమిటి?

కార్పొరేట్ల ప్రభావం పెరగడంతో వాటి ప్రయోజనాల పరిరక్షణే మీడియా సంస్థలకు కీలకంగా మారింది. మరోవైపు ఆదాయం కోసం ఎంతకైనా దిగజారే ధోరణి పెరిగింది. రిలయన్స్‌కు వ్యతిరేక కథనాలు మెజార్టీ పత్రికల్లోనూ, ఛానళ్లలోనూ కనపడకపోవడం ఒక ఉదాహరణకాగా, కోబ్రాపోస్ట్ ఇటీవల నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా మతోన్మాదాన్ని పెంచే కథనాలను ఇవ్వడానికి అనేక మీడియా సంస్థలు అంగీకరించడం మరో ఉదాహరణ. ఇలా అంగీకరించిన వాటిలో దేశ ప్రజలు ప్రతిష్టాత్మకంగా భావించే సంస్థలు కూడా ఉండటం గమనార్హం. ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడీ ఫాసిస్టు ధోరణులను పెంచడానికి కూడా వెనుకాడదని ఆర్థికవేత్తలు చెబుతారు. 2014 ఎన్నికల సందర్భంగా భారత్‌లోని కార్పొరేట్లు బిజెపికి అనుకూల వైఖరి తీసుకున్న సంగతి తెలిసింది. అధికశాతం మీడియా సంస్థలు కూడా ఇదే వైఖరిని తీసుకోవడం యాధృశ్చికమేమి కాదు. నరేంద్రమోడీ నేతృత్వంలో గుజరాత్‌లో అద్భుతాలు జరిగిపోయాయన్న భ్రమలను ఒక వ్యూహం ప్రకారం అనేక మీడియా సంస్థలు అప్పట్లో ప్రచారంలోకి తెచ్చాయి. ఆ తరువాత వాస్తవాలు వెలుగులోకి వచ్చినా వాటిని పట్టించుకోలేదు. నోట్లరద్దు, జిఎస్‌టిలతో బ్రహ్మాండం బద్ధలవుతుందన్నట్లుగా బిజెపి చేసిన ప్రచారానికి బాకా ఊదింది కూడా ఈ సంస్థలే! ఇప్పుడు వెలుగులోకి వస్తున్న ప్రజల కష్టనష్టాలను తప్పనిసరి పరిస్థితుల్లో చెప్పాల్సివస్తున్నా వాటివెనుక దాగిఉన్న అసలు కారణాన్ని మాత్రం చెప్పడం లేదు. దళితులు, మైనార్టీలపై దాడులు, విద్యకాషాయి కరణ, ప్రబలుతున్న నిరుద్యోగం వంటి అంశాల్లోనూ మీడియా పాక్షికంగానే స్పందించిన విషయం తెలిసిందే. పెట్టుబడి ప్రయోజనా లకనుగుణంగా పాలకపార్టీ పట్ల కార్పొరేట్ల వైఖరి మారితే ఈ మీడియా సంస్థల వైఖరి కూడా మారుతుంది. వాస్తవానికి సరళీకరణ ఆర్థిక విధానాల దుష్ఫలితాలపై మొదటినుండి మీడియా శీతకన్నే వేసింది. పెట్టుబడి ప్రయోజనాల కనుగుణంగా అమెరికా అనుకూల వైఖరిని తీసుకుంది. అణు ఒప్పందానికి వ్యతిరేకంగా వామపక్షాలు యుపిఎ నుండి బయటకు వచ్చినప్పుడు, దేశ వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం నిర్వహించినప్పుడు మీడియా స్పందన అంతంతమాత్రమే! అమెరికాకు జూనియర్ పార్టనర్‌గా పాలకులు దేశాన్ని మార్చివేస్తున్నా చూసీచూడనట్లు వ్యవహరించడం కూడా కార్పొరేట్ల ప్రయోజనాల పరిరక్షణ కోసమే !

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం,
వికాసం పెంచే తెలుగు పత్రికా రంగంలో ప్రజా పక్షపాతిగా
పేరొంది ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దిన పత్రిక నిజాన్ని నిర్భయంగా ఎలుగెత్తి చాటుతూ...
ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా వార్తలు ప్రచురిస్తూ ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

నాగార్జున మోడల్ స్కూల్
కడప.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం
వార్తా కథనాలను వ్రాస్తూ ... నిజాలను నిర్భయంగా వ్రాసే
పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు,
యాజమాన్యానికి, సిబ్బందికి, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.

ప్రజాశక్తి అభిమాని
వైద్యఆరోగ్య శాఖ, కడప.

గ్లోబలైజేషన్

అద్దేపల్లి రామమోహన్ రావు

'అంతర్జాతీయ వ్యాపార
తుఫానులో
సొంత ముద్ర చెరిగిపోయిన
వింత వస్తువును నేను
మనిషి స్థానంలో
వస్తువునారాధిస్తున్న
కొనుగోలు దారుణ్ణి నేను
నిన్న నేను నా అవసరానికే
వస్తువులు కొన్నాను
నేడు నేను నా స్థాయి కోసం
వస్తువులు కొంటున్నాను
రేపు నేను ఒక వస్తువుని
కావడం కోసం
జీవితాన్ని అమ్ముకుంటాను'



ప్రజాశక్తి స్వాగత గీతిక

"ప్రజాశక్తి" దినపత్రిక
నిజ కమ్యూనిజ వేదిక
శ్రామిక జన శ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ధన స్వామ్య వర్గమ్ములు
నినదించే దిన వార్తల
సరిదిద్దుచు జనావళికి
సత్యముచాటే గొంతుక
గణతంత్రము పేరు చెప్పి
గద్దెలెక్కి గద్దించే
అధినాధుల అవినీతిని
హడలగొట్టు అక్లేసిక
చెదరగొట్టు ఝుఝూత్రిక
వస్తున్నది వస్తున్నది
వాస్తవాన్ని తెస్తున్నది
ప్రఖ్యాపన మార్క్సియము
వ్యాఖ్యానము చేస్తున్నది
నడుం కట్టి తుడుంకొట్టి
నవ మార్గం వేస్తున్నది
సుత్తిపట్టి కొడవలెత్తి
శభరావం చేస్తున్నది
జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాక మెత్తుకుంది

ఆరుద్ర

ప్రతి ప్రాజెక్టునూ నింపుతాం

- 82 టిఎంసిలను నిల్వ చేస్తాం
- లీకేజీల నివారణపై దృష్టి పెడతాం
- ఇరిగేషన్ ఛీఫ్ ఇంజినీర్ ఎం.మల్లికార్జునరెడ్డి

ఉమ్మడి జిల్లాలోని ప్రతి సాగునీటి ప్రాజెక్టును నింపుతాం. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల్లో పూర్తిస్థాయిలో 82 టిఎంసిలను నిల్వ చేస్తాం. ప్రాజెక్టుల లీకేజీల నివారణకు పెద్దపీట వేస్తాం. సాగునీటి ప్రాజెక్టు నిపుణుల సలహాల మేరకు లీకేజీల నివారణ పనులు చేపడతాం. ఉమ్మడి జిల్లాల్లోని చిన్న, మధ్యతరహా, భారీ సాగు నీటి ప్రాజెక్టుల పరిధిలో తక్కువ వ్యయంతో కూడిన డిస్ట్రిబ్యూటరీ పనులు చేపట్టడం వల్ల కలిగే ప్రయో జనాలపై దృష్టి సారించాం. ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్దదైన మొగమేరు అక్విడక్ట్‌ను పూర్తి చేయడంపై దృష్టి సారించామని పేర్కొం టున్న ఇరిగేషన్ ఛీఫ్ ఇంజినీర్ ఎం.మల్లికార్జునరెడ్డితో ముఖాముఖి...

ప్రజాశక్తి - కడపప్రతినిధి



ముఖా ముఖి..

సాగునీటి ప్రాజెక్టుల నీటినిల్వలపై మాట్లాడండి?

జిల్లాలోని ప్రతి సాగునీటి ప్రాజెక్టునూ పూర్తిస్థాయిలో నిల్వ చేయడం ధ్యేయంగా ముందుకెళ్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణాజలాలను ముందు గానే విడుదల చేసింది. దీంతో జిల్లాలోని ఆయకట్టుకు సకాలంలో నీరం దించే అవకాశం ఉంది.

ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టుల వివరాలు?

ఉమ్మడి జిల్లా పరిధిలో 14 చిన్న, మధ్య, భారీ సాగు నీటి ప్రాజెక్టులు న్నాయి. ఇందులో ఒకటి భారీ, ఐదు మధ్య తరహా ప్రాజెక్టులు ఉన్నాయి. గండికోట, వామికొండ, సర్వరా యసాగర్, పైడిపాలెం, మైల వరం, సిబిఆర్, ఎగువ సగిలేరు, దిగువసగిలేరు, బుగ్గవంక, బ్రహ్మం సాగర్, ఎస్ఆర్-1, ఎస్ఆర్-2, వెలిగల్లు, అన్నమయ్య ప్రాజెక్టులు ఉన్నాయి.

ప్రాజెక్టుల నీటి నిల్వ పరిమాణమెంత?

: జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు 82 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. జిఎన్ఎస్ఎస్ పరిధిలో 61 టిఎంసిలు, తెలుగుగంగ పరిధిలో 21 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రస్తుతం రిజర్వాయర్లలో 15 టిఎంసిలు మాత్రమే నిల్వ ఉన్నాయి.

అదనపు ఆయకట్టు వివరాలు తెలపండి?

ఉమ్మడి జిల్లాలో సుమారు ఎనిమిది లక్షల ఎకరాల ఆయకట్టు సాగయోగ్యమైనది. రాష్ట్రప్రభుత్వం తక్కువ సమయంలో అదనపు ఆయక ట్టుకు నీరందించడంపై దృష్టి సారించింది. ఇందులోభాగంగా 2024 డిసె ంబర్ నాటికి జిఎన్ఎస్ఎస్ పరిధిలోని సర్వరాయసాగర్, వామికొండ ప్రాజెక్టుల పరిధిలోని 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించే దిశగా దృష్టి సారించింది.

డిస్ట్రిబ్యూటరీ పనుల వివరాలు తెలపండి?

జిఎన్ఎస్ఎస్ పరిధిలో ఫేజ్-2లోని ప్యాకేజీ-1, ప్యాకేజీ-2, ప్యాకేజీ-3 పరిధిలోని గండికోట, సర్వరాయసాగర్, వామికొండ తదితర రిజర్వాయర్ల పరిధిలో భూసేకరణ ప్రక్రియ నడుస్తోంది. 372 కిలోమీటర్ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ పనులకు రూ.400 కోట్ల వ్యయంతో మూడు లక్షల ఎకరాలకు సాగునీటిని టెయిలెండ్ వరకు నీటిని అందించే అవకాశం ఉంది.

అదనపు ఆయకట్టు గురించి మాట్లాడండి?

జిఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ నిర్మాణాలకు రూ.200 నుంచి రూ.400 కోట్లు విడుదల చేస్తే జిల్లాలోని ఆరు లక్షల ఎకరాల్లో మూడు లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా నీటిని అం దిస్తాం. ఇందులో పులివెందుల నియోజకవర్గ పరిధిలోనే 1.66 లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉంది. మిగిలిన తెలుగుంగ ప్రాజెక్టుల పరిధిలో అదనపు ఆయకట్టు అందు బాటులోకి వచ్చే అవకాశం ఉంది. పులివెందుల పరిధిలోని 1.65 లక్షల ఎకరాల్లో 1.25 లక్షల ఎకరాలు మైక్రో ఇరిగేషన్ కింద అందుబాటులోకి వస్తుంది. ఈమేరకు పిబిసి, మైలవరం, 350 కి.మీ, జికెఎల్ఐ కింద 70 కి.మీ మేర చిన్న కాలువలు, పంట కాలువలను పూర్తి చేయడం ద్వారా 30 వేల ఎకరాలకు, పిబిసి కింద 55,500 ఎకరాలకు గానూ 40 వేల ఎకరాలకు, జూన్ నాటికి మిగిలిన ఆయ కట్టుకు నీరందిస్తాం.

సర్వరాయసాగర్ లీకేజీ పనుల సంగతేమిటి?

రూ.212 కోట్లతో సర్వరాయసాగర్ ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టాం. లీకేజీ పనులకు సంబంధించి రూ.12.10 కోట్లు, వామికొండ కింద రూ.8 కోట్ల వ్యయంతో కూడిన పనులు ప్రారంభించడమైంది. ప్రతిపాదనలు పంపించడమైంది. డిసెంబర్ నాటికి రిజర్వాయర్ కట్ట కింది భాగంలో నీటి లీకేజీని అరి కట్టడానికి అత్యాధునిక సాంకేతికతో గ్రౌటింగ్ పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించాం.

మైక్రో ఇరిగేషన్ తీరుతెన్నుల గురించి వివరించండి?

రూ.1260 కోట్లతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టడమైంది. జికె ఎల్ఐ పరిధిలోని 800 సంపుల్లో ఇప్పటికి 120 సంపులు పూర్తి చేయడమైంది. మిగిలిన నిర్మాణాలను పూర్తి చేయడంపై దృష్టి సారించాం. ఎల్ఎ సంబం ధించిన సమస్య కొనసాగుతున్నందున ఆలస్యంగా సాగుతోంది. ఏదేమై నప్పటికీ సాధ్యమైన మేరకు త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రాధాన్యత ఇచ్చాం.

చిత్రావతి-ఎర్రబల్లి ఎత్తిపోతల పనుల పురోగతి తెలపండి?

రూ.850 కోట్లతో చిత్రావతి- ఎర్రబలి ఎత్తిపోతల పనులు చేపట్టాం. రూ.250 కోట్ల మేర పనులు పూర్తి చేశాం. రెండు టిఎంసిల నీటిని ఎత్తిపోతల ద్వారా పంపింగ్ చేయాల్సి ఉంది. ఇందులో వేముల, వేంపల్లి ప్రాంతాల్లోని ఆరు చెరువులను నిం పాల్సి ఉంది. అనంతరం వేంపల్లిలోని గిడ్డంగివారి పల్లి చెరువును నీటిని సరఫరా చేయడం ద్వారా 10 వేల ఎకరాల అదనపు ఆయకట్టు లభించే అవకాశం ఉంది. ఎర్రబల్లి ఎత్తి పోతల పనుల వల్ల యుసిఐఎల్ పరిధిలోని ఆరు నిర్వాసిత గ్రామాలకు శుద్ధ జలాన్ని అందిస్తాం.

డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు పురోగతి ఎలా ఉంది?

రాయలసీమ డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు పనుల్ని వేగవంతం చేశాం. సుమారు రూ.ఎనిమిది వేల కోట్లతో పనుల్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ఉమ్మడి కడప జిల్లాలో రూ.500 కోట్లతో జిఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ విస్తరణ, రూ.650 కోట్లతో గండికోట లిఫ్టు స్కీమ్ పను లతోపాటు మరో రూ.350 కోట్లతో ఇతర పనుల్ని చేపట్టడం జరిగింది. ఈలెక్కన ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 75 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది.







వైద్య ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యత

- రూ.4 కోట్లతో ఆధునిక పరికరాలు ఏర్పాటు
- ఎత్తుడు, వంకర, ఇంప్లాంట్ చికిత్సలు
- అర్బన్ పిహెచ్‌సిల్లో మొబైల్‌వ్యాన్ సేవలు
- డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోత్స్న

జిజిహెచ్ కళాశాలలో మెరుగైన విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాం. బోధనతోపాటు ఆధునాతన ఎల్‌సిడి ప్రొజెక్టర్ల ద్వారా విద్యాబోధన, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పర్యవేక్షణలో స్టడీఅవర్స్ నిర్వహించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడం జరుగుతోంది. ఇటీవల దేశంలోని వివిధ ప్రముఖ పట్టణాల్లోని కన్వెన్షన్లలో ఓరల్ మెడిసిసిన్ పీజీ కన్వెన్షన్‌లో సైంటిఫిక్ పేపర్ ప్రెజెంటేషన్ విభాగంలో పీజీ విద్యార్థులకు బెస్ట్‌పేపర్స్ అవార్డు లభించడం పట్ల సంతోషాన్ని కలిగిస్తోంది. ఇదేతరహాలో ఎత్తుడు, వంకర, రూట్‌కెనాల్, ఇంప్లాంట్ ట్రీట్‌మెంట్ వంటి ఆధునిక చికిత్సలు అందిస్తున్నాం. డెంటల్ కళాశాలకు చెందిన 100 మంది బిడిఎస్ విద్యార్థులతోపాటు 23 సీట్లు లభించడం తెలిసిందే. పీజీ విద్యార్థులు అందుబాటులోకి రావడంతో మరింత మెరుగైన సేవలు అందించగలుగతున్నామని పేర్కొంటున్న డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోత్స్నతో ముఖా ముఖి...

కళాశాల ఉన్నతికి తీసుకున్న చర్యలేమిటి?

ప్రతి ఐదుగురు బిడిఎస్, ఎండిఎస్ విద్యార్థులకు ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో స్టడీఅవర్స్ నిర్వహిస్తున్నాం. కార్పొరేట్ విద్యా సంస్థల తరహాలో విద్య, వైద్య సేవలపై కేంద్రీకరించాం. ఫలితంగా విద్యార్థుల ఉత్తీర్ణత

ముఖా ముఖి..

మొదలుకుని, డిజిటల్ విద్యాబోధన, ల్యాబ్, గ్రంథాలయాల్లో విద్యార్థులు గడిపి సబ్జెక్టు సంబంధిత విషయ పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకునేందుకు అవకాశం కల్పించాం.

డెంటల్ కోర్సుల వివరాలు తెలపండి?

రిమ్స్ డెంటల్ కళాశాలలో బిడిఎస్, ఎండిఎస్ కోర్సులు అందిస్తున్నాం. ఇందులో 100 బిడిఎస్, 23 ఎండిఎస్ కోర్సుల్లో విద్యాభ్యాసం జరుగుతోంది. పీజీ పోస్టుల్లో గతేడాది 11 సీట్లకు అదనంగా 12 సీట్లకు అవకాశం రావడంతో పీజీల సంఖ్య 23 సీట్లకు పెరిగింది.

మౌలిక వసతులను వివరించండి?

డెంటల్ కళాశాలలో రూ.4 కోట్ల వ్యయంతో ఆధునిక పరికరాలు ఏర్పాటు చేశాం. వీటితోపాటు లైబ్రరీలో రూ.లక్షలాది విలువ కలిగిన పుస్తకాలు, బేసిక్ సదుపాయాలు, హాస్టళ్లలో లైటింగ్ సదుపాయాల కల్పన, తరగతి గదుల్లో కుర్చీలు, ఇతర బోధ నావస రాలను ఏర్పాటు, మెనూ సంబంధిత సమస్యలు తలెత్తకుండా జాగ్ర త్తలు తీసుకున్నాం.

సిడిఎస్ సమావేశాల గురించి తెలపండి?

ఏడు రోజులకు ఒకసారి (సిడిఎస్) సమావేశాలు నిర్వహిస్తాం. కళాశాల అభివృద్ధి నిధి (సిడిఎస్) సమావేశాన్ని డిఎంఇ అధ్యక్షతన నిర్వహిస్తాం. ఇందులో కళాశాల సంబంధిత సమస్యలను ప్రస్తావించడం జరుగుతుంది. ఆయన ఆదేశాల మేరకు అవసరమైన సదు పాయాల కల్పనకు చర్యలు తీసుకుంటాం.

ఫ్యాకల్టీ ఖాళీలపై స్పందించండి?

తొమ్మిది ప్రొఫెసర్ పోస్టులకుగానూ ఎనిమిది మంది, అసోసి యేట్స్ 09, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ 28 మంది ఉన్నారు. 17 సెక్షన్లకు 10 మంది ట్యూటర్స్ ఉన్నారు. నెలాఖరు నాటికి మిగిలిన ఒక ప్రొఫెసర్, 15 అసోసియేట్, ఏడు అసిస్టెంట్, రెండు ట్యూటర్ పోస్టు ను భర్తీ చేస్తాం.

డెంటల్ కోర్సుల వివరాలు తెలపండి?

డెంటల్ కళాశాలలో తొమ్మిది కోర్సులున్నాయి. వివరాలు ... ఓరల్ సర్జరీ, పెరియాడాంటిక్స్, ప్రాస్తోడాంటిక్స్, ప్రాస్తో డాంట్రిక్స్, ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ, కన్సర్వేటివ్ డెంటిస్టీ, పీడో డెంటాన్షియా, ఆర్థోడెన్షియా, కమ్యూనిటీ అండ్ ప్రివెంటివ్ డెం టిస్ట్, ఓరల్ పాథాలజీ వంటి కోర్సులున్నాయి.

చికిత్సల వివరాలు తెలపండి?

రోజూ ఓపి రోగులు 100 నుంచి 250 మందికి చేరుకుంది. ఈలెక్కన నెలకు ఓపి రోగుల సంఖ్యను లెక్కిస్తే సగటున 6000 మందికి వైద్య సేవలు అందించాం. ఐపి రోగులను పరిశీలిస్తే 60 మందికి వైద్య సేవలు అందించడం జరుగుతోంది. కోవిడ్ సమయంలో మూకోగ్జైనోసిస్ కేసులకు చికిత్స అందించడమైంది. దీంతోపాటు వారానికి 20 మందికి ఫిక్స్‌డ్ పళ్లను కట్టడం జరుగుతోంది. ఈలెక్కన నెలకు 100 మందికి ఫిక్స్‌డ్ దంతాలను ఏర్పాటు చేస్తున్నాం.

మొబైల్‌వ్యాన్ సేవలపై మీరేమంటారు?

ఎన్‌హెచ్‌ఎంసితో ఒప్పందం కుదుర్చుకుని అధునిక వైద్య పరికరాలతో కూడిన మొబైల్ డెంటల్ వ్యాన్ సదుపాయానికి అవకాశం ఉంది. మొబైల్‌వ్యాన్ సహాయంతో అర్బన్ పిహెచ్‌సి ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు అందించడం జరుగుతోంది. వైద్యసేవలు సహా మందులు పంపిణీ చేస్తున్నాం.

పెద్దనాన్న, తండ్రి స్ఫూర్తితో

అబ్దుల్ కలాం సేవా సమితి స్థాపన

- కలాం విగ్రహ ఏర్పాటుకు కృషి
- అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ తౌహిద్ ఖాన్

పండ్లు పంపిణీ చేస్తున్న షరీఫ్‌ఖాన్, తౌహిద్‌ఖాన్

ప్రజాశక్తి-కడప అర్బన్

పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన తనకు చిన్నవయసులో కలిగింది. దీనికి కారణం తన పెద్దనాన్న లయన్ పఠాన్ ఖాసీం ఖాన్, తండ్రి పఠాన్ షరీఫ్‌ఖాన్ అని అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపకులు పఠాన్ తౌహిద్ ఖాన్ అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. నాకు 24 ఏళ్ల వయసు ఉన్న సమయంలో అంటే 2017లో అబ్దుల్ కలాం సేవసమితి స్థాపించానని పేర్కొన్నారు. తన సేవా కార్యక్రమాలు చూసి కొంత మంది మిత్రులు కూడా చేదోడు..వాదోడుగా నిలిచారని చెప్పారు. పేదలకు, వృద్ధులకు, అనాథ ఆశ్రమాల్లో ఉంటున్న వారికి అన్నదానాలు, వస్త్రదానాలు చేశామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందిస్తున్నామన్నారు. వృద్ధాశ్రమాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ దినోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నామని చెప్పారు. చలికాలంలో రోడ్లపై నిద్రించేవారికి, ఫుట్‌పాత్‌లపై అనాథలు ఉన్నవారికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో రక్త అవసరాలను తీర్చేందుకు అనేక రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఏడాది వినాయక చవితి పండులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు. కరోనా కష్ట కాలంలో, కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా నిత్యావసర సరుకులు, కూరగాయలు, రోజూ వందమందికి రెండుపూటల అన్నదానం చేయడం ఎన్నటికి మరువలేనని పేర్కొన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నామని తెలిపారు. సమితి సేవా కార్యక్రమాలను గుర్తించిన వివిధ సంస్థల వారు అవార్డులతో సత్కరించారని చెప్పారు. 2019లో హైదరాబాద్ రవీంద్ర భారతిలో బెస్టు హ్యూమానిటీ అవార్డులను ఐడియాస్ ఎన్‌జిఒ వారు అందించారన్నారు. మహాత్మా సేవా సంస్థ వారు మహాత్మ సేవా పురస్కార్ పేరుతో అవార్డు ఇచ్చారని పేర్కొన్నారు. మనం మన ఊరిబడి సంస్థ వారు, ఫైటర్ ఫర్ పబ్లిక్ ఎడ్యుకేషన్ వారు అవార్డుతో సత్కరించారని చెప్పారు. 2020లో వివేకానంద ఫౌండేషన్ వారు కాశీనాయన మండలంలో వివేకానంద జయంతిని పురస్కరించుకుని వివేకానంద యువ పురస్కార్‌తో సన్మానించారన్నారు. ప్రపంచ మానవ హక్కుల సంఘం వారు నెల్లూరులో సేవా భారత్ అవార్డును కెఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సేవా పురస్కార్ 2020 పేరుతో అందించారని పేర్కొన్నారు. దేశానికి నిస్వార్థ సేవలను అందించిన అబ్దుల్ కలాం విగ్రహాన్ని కడప నగరంలో పెట్టాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. అనుమతుల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేశానని చెప్పారు. ఆయన దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరికి తెలియజేయడమే కర్తవ్యంగా భావిస్తున్నానన్నారు. తన పుట్టిన రోజు విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పేదలకు, ప్రభుత్వ పాఠశాలల్లో చదవే విద్యార్థులకు, హాస్టల్ విద్యార్థులకు విద్యా సామాగ్రీ, క్రీడా సామగ్రి, అన్నదానం చేస్తున్నామని తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా రేషన్ పంపిణీ చేశామని చెప్పారు. వృద్ధాశ్రమానికి గ్రీజర్ అందించామని పేర్కొన్నారు. పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష కిట్స్ అందించామని తెలిపారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింత ముమ్మరం చేస్తామని చెప్పారు.

అన్నదానం చేస్తున్న అంజాద్‌ఖాన్, షరీఫ్‌ఖాన్, తౌహిద్‌ఖాన్

కబ్జా కోరల్ని పెకలిస్తాం

- అనధికార లేఅవుట్లపై విచారణ కమిటీ!
- వక్ఫ్ చట్టానికి మద్దతు ఇవ్వొద్దని వినతిపత్రం
- షిర్డీ సాయి కంపెనీకి ఇచ్చిన ఐటి పార్క్ స్థలంపై ఫిర్యాదు
- కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి వెల్లడి

కడప అసెంబ్లీ పరిధిలోని భూకబ్జాదారుల కోరల్ని పెకలించడం తథ్యం. అనధికారిక లేఅవుట్లపై విచారణ కమిటీ వేస్తాం. చిన్నచిన్న వాళ్ల భూముల, స్థలాలను ఆక్రమించడం దారుణం. అటు వంటి వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తాం. కడప నగరలోని నాళాలను, కాల్వలను కబ్జా చేసిన కబ్జాదారులపై తీసు కోవడంపై దృష్టి సారించాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. కేంద్రప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన వక్ఫ్ చట్టానికి టిడిపి మద్దతు ఇవ్వరాదని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందజేశాం. దీంతోపాటు జిల్లా పారిశ్రామికీకరణకు పెద్దపీట వేయడంపై దృష్టి సారించాం. కడప నగర ప్రజల దాహార్తిని తీర్చ డానికి బ్రహ్మంసాగర్ నుంచి తాగునీటిని అందించడానికి ఐదేళ్ల ఎమ్మెల్యేగా నాకున్న అధికారాన్ని, హక్కుల సర్వస్వాల్ని ధారపోస్తా మని పేర్కొంటున్న కడప ఎమ్మెల్యే ఆర్.మాధవితో ప్రజాశక్తి ముఖా ముఖి....

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ముఖా ముఖి..

కడప అసెంబ్లీ అభివృద్ధిపై మీ ఆలోచనలేమిటి?

కడప కార్పొరేషన్ ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరి ష్కారానికి పెద్దపీట వేస్తా. బ్రహ్మంసాగర్ రిజర్వాయర్, బుగ్గవంక ప్రాజెక్టుల నుంచి పైప్‌లైన్ల నుంచి కడప నగరానికి తాగునీటిని అందించడంపై దృష్టి సారించాం. డ్రెయినేజీ వ్యవస్థల్ని ఆధునీకరించడం, విద్యుత్ స్థంబాలను క్రమబద్ధీకరిస్తాం. ఇప్పటికే మృత్యుంజయకుంట, గాంధీనగర్ చేపట్టాం. నాళాలను నాశనం చేయడం, కాల్వ లను సన్నగిం చడమంటే నగరాభివృద్ధిని నిరోధించడమే అవుతుందని నా విశ్వాసం.

సంక్షేమానికి కత్తెర పడతోందనే ప్రచారంపై మీరేమంటారు?

సంక్షేమానికి కత్తెర పడిందనే వాదనలు అర్థరహితం. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఇటువంటి అభిప్రాయానికి రావడం సరి కాదు. సామాజిక పింఛన్ల తొలిరోజే 98 శాతం పంపిణీ చేయడమైంది. వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన తప్పిదాల కారణంగానే ఆగష్టు నెలలో పింఛన్ల తగ్గుదలకు కారణమని గుర్తించాలి.

బుగ్గవంక సుందరీకరణపై మీ దృక్పథమేమిటి?

కడప అసెంబ్లీ పరిధిలో 61 డ్రెయినేజీ ఆధునికీకరణ ముమ్మరంగా సాగుతోంది. డ్రెయినేజీ వ్యవస్థల్ని బుగ్గవంక కాల్వలకు అనుసంధానిస్తాం. పాలంపల్లి దగ్గర ఎస్‌టిపి నిర్మించి మురుగునీటిని శుద్ధి చేసి పెన్నా నదిలోకి వదలుతాం. కడపలో అభివృద్ధి పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు విషయాల్లో సహకరిస్తాం.

శిల్పారాం, నగరవనం అభివృద్ధిపై మీఆలోచనలేమిటి?

వీకెండ్‌లో శిల్పారామం, నగరవనం విహార కేంద్రాలుగా మారాయి. ఇందుకు అనుగుణంగానే వీటిని అభివృద్ధి పరచడం అత్యవసరం. ఇందుకుగాను తన వంతు కృషి చేయడం జరుగు తుంది.

విద్యారంగ అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

విద్యారంగ అభివృద్ధిపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తాం. యోగి వేమన, రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ, ఫైన్‌ఆర్ట్స్ కళాశాల నిర్మాణ పనులకు చర్యలు తీసుకుంటాం. ఆనతికాలంలో గణనీయమైన పురోగతి కనిపిస్తుంది.

వైద్యరంగం ఎదుర్కొంటున్న సమస్యల్ని ఎలా పరిష్కరిస్తారు?

జిజిహెచ్ సూపర్‌స్పెషాలిటీ అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారింది. సూపర్‌స్పెషాలిటీ, కేన్సర్, సైక్రియాటిక్ విభాగాలున్నాయి. వీటి అభివృద్ధికి నిధుల సమీకరణతోపాటు, దాతల సహాయాన్ని తీస కునే ఆలోచనలున్నాయి. నియోనాటికల్ విభాగంలో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం. ఇందులో సూపర్ స్పెషాలిటీ, కేన్సర్ విభాగాల్లో నిపుణు లైన వైద్యుల నియామకం, మిషనరీస్ ఏర్పాటు అంశాల్లో వెనుకబాటుతనం కనిపిస్తోంది. ఇటువంటి ఆటంకాలను అధిగమించడానికి ప్రాధాన్యత ఇస్తా.

కడప పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలేమిటి?

కడప పారిశ్రామికాభివృద్ధిపై దృష్టి సారించడమైంది. ఐటి పార్క్, కొప్పర్తి, ఇండస్ట్రియల్ ఏరియాలో పరిశ్రమల ఏర్పాటుకు విద్యా శాఖామంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడమైంది. 53 ఎక రాల ఐటి పార్క్ స్థలాన్ని నిబంధనలకు వ్యతిరేకంగా 49 ఎకరాలను షిర్డీ సాయి కంపెనీకి ఇవ్వడంపై ఫిర్యాదు చేశా.

వక్ఫ్ చట్టానికి టిడిపి మద్దతు ఇవ్వడంపై మీరేమంటారు?

కేంద్రప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ చట్టానికి టిడిపి మద్దతు ఇవ్వడంపై టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుకు వినతి పత్రాన్ని అందజేశాం.

గంజాయి నిరోధానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గంజాయి నిరోధానికి పోలీసుశాఖ సహకారంతో ముందుకెళ్తున్నాం. ఈమేరకు ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయడం, టాస్క్ ఫోర్స్, టోల్‌ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలనే ఆలోచనలు ఉన్నాయి. మెడికల్ షాపుల్లో మందుల విక్రయాలపై దృష్టి సారించాలి. స్లీపింగ్ టాబ్లెట్స్, ఇతర మందుల విక్రయాలపై కన్నేయాలి.

చదవండి!
చదివించండి !!
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి

చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
42/347-10-1, సింహపురికాలనీ, కడప. ఫోన్ : 08562-295623

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 44వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...
K.SREENIVASULU M.Tech
Superintending Engineer
Irrigation Circle,
KADAPA, YSR Dist.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 44వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...
ప్రజాశక్తి అభిమాని
జిజిహెచ్ క్యాంపస్, కడప.

సంఘం బలోపేతానికి పనిచేద్దాం

- తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ

ప్రజాశక్తి - కడప

జిల్లాలో తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘాన్ని పదేళ్ల కిందట ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా మొదట్లో మడకరాజా, తర్వాత పాణ్యం సుబ్బరాయుడు వ్యవహరించారని తెలిపారు. ప్రస్తుతం తాను జిల్లా అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నానని తెలిపారు. జిల్లాలో తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం దినదినాభివృద్ధి చెందుతూ బలోపేతం అవుతుందని అన్నారు. ఇదివరలోనే ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కడప, పులివెందుల, మైదుకూరు నియోజకవర్గాలలో సంఘాలను ఏర్పాటు చేశామని చెప్పారు. వాటి స్థానంలో కాలపరిమితి సంఘాలను రెన్యువల్ చేయడం జరుగుతుందన్నారు. సంఘాలు లేని చోట త్వరలోనే ఏర్పాటు పూర్తి చేయాలన్న సంకల్పంతో జిల్లా సంఘం అడుగులు ముందుకు వేస్తుందని చెప్పారు. ఇందుకోసం జిల్లాలోని తొవటవీర క్షత్రియ కుల బాంధవ్యులందరూ సహకరించాలని కోరుతున్నామన్నారు. జిల్లాలో ఉన్న ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కడప సంఘాల నుంచి పదవ తరగతి, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించి ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రతి సంవత్సరం తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం ద్వారా అందజేయడం జరుగుతూ ఉందన్నారు. భవిష్యత్తులో కూడా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. శ్రీ చౌడేశ్వరి దేవి తొగట వీర క్షత్రియ చేయూత ట్రస్టును

సంఘం ద్వారా ఏర్పాటు చేయించి తొగట వీర క్షత్రియ కుటుంబాలకు వైద్యానికి సంబంధించిన విషయాల్లో సహాయం అందిస్తుందని తెలిపారు. సాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రొద్దుటూరు సంఘం నుంచి ప్రతిభ పురస్కారాలతో పాటు ఇంటర్ చదువుతున్న ఇద్దరు నిరుపేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం జిల్లా తొగటవీర సంక్షేమ సంఘం తరఫున సహాయ సహకారాలు అందిస్తూ వారిని చదివించడం జరుగుతుందన్నారు. గాలి శ్రీనీల నెల్లూరులో డాక్టర్ కోర్సు మూడవ సంవత్సరం చదువుతుందని, ఈ అమ్మాయికి జిల్లా తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం ద్వారా డాక్టర్ కోర్స్ చదివేందుకు అన్ని ఫీజులు చెల్లిస్తుందని తెలిపారు. ఇంకా ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి వివరాలను సంఘం దృష్టికి తీసుకువస్తే పరిగణలోకి తీసుకొని సహాయం అందించే ప్రయత్నం చేస్తామని చెప్పారు.

తమినాడు గవర్నర్ చేతులుమీదుగా అవార్డు అందుకుంటున్న ఏడీ కృష్ణ కిషోర్

దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ కృష్ణ కిషోర్‌కు సేవారత్న అవార్డు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉమ్మడి కడప జిల్లాలో దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడీగా సేవలు అందిస్తున్న ఆర్.వి.కృష్ణ కిషోర్ దివ్యాంగులకు ప్రభుత్వ పరంగా, దాతల సహాయంతో చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా సేవారత్న అవార్డును అందుకున్నారు. చెన్నైలోని రాజ్‌భవన్‌లో తమినాడు గవర్నర్ ఎం.ఎన్.రవి చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఉమ్మడి జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు 850 కృత్రిమ అవయవాలను పంపిణీ చేయడంతో ఈ అవార్డు వరించింది. పలువురు జిల్లా అధికారులు, దివ్యాంగులు కృష్ణ కిషోర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిష్పక్షపాతంగా వాస్తవాలను వెలికితీస్తూ, విశ్లేషిస్తూ అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ 44వ వార్షికోత్సవ జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రిక యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
44వ వార్షికోత్సవం
N. Ravi Kiran
Superintending Engineer,
Construction Circle-3, KADAPA.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిష్పక్షపాతంగా వాస్తవాలను వెలికితీస్తూ, విశ్లేషిస్తూ అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ 44వ వార్షికోత్సవ జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రిక యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
44వ వార్షికోత్సవం
బి.రంగారావు, టీచర్
ఎ.కె.ఎన్.పల్లె, ఎస్.ఎ.కాశినాయన మండలం, కడప జిల్లా.

ప్రజాశక్తి దినపత్రిక
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దిన పత్రిక నిజాన్ని నిర్భయంగా ఎలుగెత్తి చాటుతూ... ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా వార్తలు ప్రచురిస్తూ ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక 44వ వార్షికోత్సరం జరుపుకుంటున్న శుభసందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
44వ వార్షికోత్సవం
వై.అనురాధ,
వై.నూతన్ అభిషేక్, వై. జ్యోష్టిత
కర్నూలు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మిక వర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 44వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...
ప్రిన్సిపల్ మరియు సిబ్బంది
గవర్నమెంట్ డెంటల్ కాలేజ్, మరియు హాస్పిటల్, కడప.

సాహితీ మేరుగిరి 'భూతపురి'

1997లో భద్రగజాధిరోహణం చేస్తున్న డాక్టర్ భూతపురి సుబ్రహ్మణ్యశర్మ

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప జిల్లా కవుల ఖిల్లాగా ప్రసిద్ధి పొందింది. 'కడప గడపలో కవుల గడపలు మెండు' అనే నానుడి స్థిరపడింది. నాచన సోమన మొదలుకుని నేటి భూతపురి వరకు ఈ జిల్లాలో పుట్టిన ఎందరో కవులు తెలుగు సాహితీలోకంలో తమదైన గుర్తింపును, ప్రత్యేకతను చాటుకుని తెలుగునేలో కీర్తింపబడుతున్నారు. అలాంటి కవీశ్వరులలో ఒకరు 'ఉభయ కవిసార్వభౌమ' డా.భూతపురి సుబ్రహ్మణ్యశర్మ. ఆయన బహుముఖ ప్రతిభాశాలి. ఆయన కవిగా, అవధానిగా, జ్యోతిష వాస్తు శాస్త్రజ్ఞులుగా రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో

పేరుప్రతిష్ఠలు సంపాదించుకున్నారు. డాక్టర్ భూతపురి సుబ్రహ్మణ్యశర్మ కడప జిల్లాలో వల్లూరుకు సమీపంలోని తప్పెట్ల కొత్తపల్లె గ్రామంలో 1938, ఫిబ్రవరి 14న జన్మించారు. తల్లిదండ్రులు భూతపురి పార్వతమ్మ, సుబ్బయ్యశర్మ. శర్మ తండ్రి యజుర్వేదంలో దిట్ట. సంస్కృతాంధ్ర భాషల్లో నేర్పరి. ఆయన 'అధ్యాత్మ రామాయణ కీర్తనలు' రచించారు. ఆయన తల్లి కూడా సంగీత సాహిత్య విదుషీమణి, పన్నెండేళ్ళపాటు ఏకాదశీవ్రతాన్ని సల్పిన భక్తురాలు. వారిది పండితవంశం. సుబ్రహ్మణ్యశర్మ పూర్వులు గోనబుద్ధారెడ్డి ఆస్థానంలో పౌరాణికులుగా ఉండి అగ్రహారాలు, భూములు పొందారు. కారణాంతరాల వల్ల తర్వాతి కాలంలో వీరు కడప ప్రాంతానికి వలస వచ్చి నిడుజువ్వి గ్రామంలో స్థిరపడ్డారు. పండిత కుటుంబం కావడం వల్ల సాహిత్యసేవ చేయడం ద్వారా ఉన్నచోట, అనేక ప్రాంతాలు సంచరించి పలు భూములు దానంగా పొందారు. 'బుద్ధపురి' నుంచి వలస వచ్చినవారు కావడం వల్ల 'బుద్ధపురి' వారని పిలువబడ్డారు. కాలక్రమంలో ఈ 'బుద్ధపురి' అనేది 'భూతపురి'గా మారింది. సుబ్రహ్మణ్యశర్మ పూర్వులలో వేంకటరామశర్మ 'గయోపాఖ్యానం' అనే వీధినాటకాన్ని రచించారు. తాత రామయ్యశర్మ 'కోదండరామశతకం' రాశారు. పెదతండ్రి భూతపురి నారాయణస్వామి (బి.ఎన్.స్వామి) 'విశ్వనాథ విజయం' (చారిత్రక నాటకం), 'సమర్థ సంకీర్తనం', 'రామశతకం' అనే పద్యరచనలు చేశారు. ఆయన స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న దేశభక్తిపరాయణులు సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన సుబ్రహ్మణ్యశర్మ

1989లో పుల్లగూర నటరాజాశ్రేష్ఠి నుంచి సువర్ణ గండపెండేరాన్ని స్వీకరిస్తూ..

ప్రాథమిక విద్యను స్వగ్రామంలోను, ఉన్నత పాఠశాల విద్యను ప్రొద్దుటూరులోని పురపాలకోన్నత పాఠశాలలోను చదివారు. ఉపాధ్యాయ శిక్షణానంతరం ప్రాథమిక పాఠశాల అధ్యాపకులుగా పనిచేస్తూ ప్రైవేటుగా విద్వాన్, బి.ఎ. పట్టాలందుకున్నారు. పండిత వంశంలో జన్మించడం వల్ల, తల్లిదండ్రులు సంస్కృతాంధ్రభాషల్లో విశారదులు కావడం వల్ల శర్మకు బాల్యం నుంచే రామాయణ భారత భాగవతాది గ్రంథాలు నాలుకపై నాట్యం చేసేవి. ఆయన తండ్రి శిక్షణలో కావ్య, నాటక, వ్యాకరణ, అలంకార, వాస్తు, జ్యోతిష, వైదికశాస్త్రాలలో నైపుణ్యం సంపాదించారు. ప్రొద్దుటూరు పురపాలకోన్నత పాఠశాలలో ప్రసిద్ధ కవులు డా.గడియారం వేంకట శేషశాస్త్రి వద్ద చదువుకున్నారు. ఆధునిక చారిత్రక కావ్యసష్టికి నన్నయ్య వంటివారైన దుర్భాక రాజశేఖర శతావధాని ప్రభావానికి లోనై చారిత్రక కావ్యరచన చేయడం వల్ల ఆయనను గురువుగా భావించారు. డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యుల వద్ద చదువుకోకపోయినా ఆయన సాహిత్యంచే ప్రభావితులై ఆయనను గురువుగా భావించారు. శర్మ పౌరాణికుల వంశంలో జన్మించడం వల్ల చిన్నతనం నుంచే పురాణ ప్రవచనం చేసేవారు. ఆయన చిన్నతనంలో ఒకమారు ఆయన తండ్రి పురాణప్రవచనం చేస్తూ అస్వస్థతకు లోనుకాగా, సుబ్రహ్మణ్యశర్మ తండ్రి స్థానంలో నిలబడి 13 రోజులపాటు పురాణ ప్రవచనం చేసి శ్రోతలను ఆశ్చర్యచకితుల్ని చేశారు. ఆయన ప్రొద్దుటూరులో చదువుతున్న రోజుల్లో కంచి కామకోటి పీఠాధిపతి చంద్రశేఖర సరస్వతీ స్వాముల వారక్కడకు రాగా, వారిని దర్శించి నిరుపమానమైన ఆశుకవితాధారతో సంస్కృత శ్లోకాలను చెప్పారు. అందుకు పరమాచార్య పరమానందభరితుల్కై "కవిసార్వభౌముడవై కావ్యజగత్తు నేలు" అని ఆశీర్వదించారు. భూతపురి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా 1959లో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత కడప జిల్లాలోని టేకూరుపేట, ముద్దనూరు, కొండాపురం, చింతకొమ్మదిన్నె జిల్లాపరిషత్ పాఠశాలల్లో ప్రధానాంధ్ర పండితులుగా పనిచేసి 1996లో విరమణ చేశారు.

ఆయన విద్యాసేవను గుర్తించి ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం 1989లో 'రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం'తో సన్మానించింది.

తెలుగులో మహాకావ్య రచన : . భూతపురి నూనూగు మీసాల నూత్న యవ్వనంలో కవితారచనకు శ్రీకారం చుట్టి రామాయణ కావ్యాన్ని ఆధారం చేసుకుని శంగారరస ప్రధానంగా 'అహల్యా నాటకం' (1953) రాశారు. ఈ నాటకం 1991లో హైదరాబాదు ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమైంది. సుబ్రహ్మణ్యశర్మ రెండవ రచన 'పరమార్థశ్రీ' (1955). దుర్భాక రాజశేఖర శతావధాని 'రాణాప్రతాప సింహచరిత్ర'ను, డా. గడియారం వేంకట శేషశాస్త్రి 'శివభారతం' అనే చారిత్రక కావ్యాలను రచించారని, రాయలసీమలో పుట్టడం వల్ల వాళ్ళ మార్గంలోనే కష్ణరాయల చరిత్రను రాయాలనే ఉత్సాహం ఏర్పడిందని చెప్పవచ్చు. తత్ఫలితంగా 1957 నుంచి 1987 వరకు 30 సంవత్సరాలు ఆయన తన జీవితాన్ని విజయనగరచరిత్రకు అంకితంచేసి 'శ్రీమదాంధ్రాభ్యుదయం' (శ్రీకష్ణరాయాంధ్ర పూర్వచరిత్ర), 'శ్రీకష్ణభారతం' (శ్రీకష్ణరాయ ప్రబంధం) అనే చారిత్రక మహాకావ్యాలను రచించారు. 2000 సంవత్సరంలో భూతపురి వాల్మీకి రామాయణాన్ని 'భూతపురి రామాయణం' అనే పేరుతో ఆంధ్రీకరించడానికి పూనుకొన్నారు. అందులో బాలకాండను పూర్తిచేసి, అయోధ్యాకాండ దాదాపు సగంలో ఉండగా చనిపోయారు.

భూతపురి తెలుగులోనే కాక సంస్కృతంలోనూ గ్రంథరచన చేశారు. ఆ పరంపరలో వెలువడినవే శ్రీభద్రాచలరామ సుప్రభాతం (1992), శ్రీకష్ణరక్షణ నాటకం (1997), శ్రీషిరిడీ సాయిబాబా సుప్రభాతం (2001). శ్రీకష్ణరక్షణ నాటకాన్ని శర్మ హైదరాబాదు ఆకాశవాణివారి కోరిక మేరకు రచింపగా 1992లో ప్రసారమైంది. భూతపురి వావిళ్ళ ముద్రణా సంస్థ వారి కోరిక మేరకు కనకధారాస్తవానికి (1995), ఆదిత్యహదయానికి (2000) వ్యాఖ్యలు రచించారు. యజుర్వేదంలోని రుద్రానికి (1995) వ్యాఖ్య రాశారు.ఋగ్వేదంలోని నాసదీయసూక్తాన్ని, గాయత్రీ మంత్రాన్ని, భాస మహాకవి ప్రతిమా నాటకాన్ని (1998) సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించారు.

భూతపురి విమర్శకులుగానూ రాణించారు. ప్రసన్నభారతి వంటి సాహిత్యపత్రికల్లో, నసింహప్రియ వంటి కొన్ని ప్రత్యేక సంచికల్లో వచ్చిన అనేక సాహిత్య వ్యాసాలు, పలు ఆకాశవాణి ప్రసంగాలు ఆయన విమర్శ ప్రతిభను ఆవిష్కరిస్తాయి.

భూతపురి సుబ్రహ్మణ్యశర్మ అవధానవిద్యలో కూడా ఆరితేరినవారు. ఆయన ఆంధ్ర, తమిళ, కర్ణాటక రాష్ట్రాలో అష్టావధాన శతావధానాలు చేసి కవిపండితుల ప్రశంసలందుకున్నారు. ఆయన 2 శతావధానాలను, సుమారు 160 అష్టావధానాలను చేశారు. తమిళనాడులోని హోసూరులో 11-7-1982న చేసిన అష్టావధానానికి 'కరుణశ్రీ' డా. జంధ్యాల పాపయ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. జ్యోతిష వాస్తు శాస్త్రజ్ఞులుగా సమాజానికి చాలా సేవ చేశారు.

సుబ్రహ్మణ్యశర్మ తనకు జ్యోతిష వాస్తు శాస్త్రాల్లో ఉన్న 40 ఏళ్ళ అనుభవాన్ని, శాస్త్రవిషయాలను ఆధారం చేసుకొని 'స్వానుభవ ప్రామాణిక వాస్తు జ్యోతిశ్శాస్త్ర సర్వస్వం' (అముద్రితం) అనే గ్రంథాన్ని రాశారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న జ్యోతిష విభాగానికి పాఠ్యపుస్తకాలు రచించడంతోపాటు విద్యార్థులకు పాఠాలు బోధించారు.

సత్కారాలు : 1989, జులై 13న కడపలో భూతపురికి 'సరస్వతీపుత్ర' డా.పుట్టపర్తి నారాయణాచార్యుల సమక్షంలో సువర్ణ కవిగండపెండేర సత్కారం చేశారు. 1993లో తెలుగు విశ్వవిద్యాలయం ఆయనను ఉత్తమ కావ్యకర్తగా పేర్కొని సత్కరించింది. 3-10-1997, అకోక్టబర్ 3న కడపలో ఆయనకు గజారోహణ, స్వర్ణ హస్తకంకణ సత్కారాలు జరిగాయి. తిరుపతి సంస్కృత విద్యాపీఠం వైస్-ఛాన్సలర్ ఆచార్య ఎస్.బి.రఘునాథాచార్య భూతపురిని 1997.అక్టోబర్3న 'ఉభయకవిసార్వభౌమ' బిరుదుతో సన్మానించారు. 1998, డిసెంబర్ 12న శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను బహూకరించింది. రసజ్ఞులు ఆయనను ఇంకా అభినవ పెద్దన, అభినవ పోతన, కవిభూషణ, కవితా సుధాకర వంటి బిరుదులతో సత్కరించారు.

భూతపురి మరణానంతరం ఆయన కుమారులు డా. భూతపురి శివరామ సురేంద్రశర్మ, డా. భూతపురి గోపాలకష్ణశాస్త్రి ఆయన స్మారకంగా ఒక సంస్థను నెలకొల్పి 2003 నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరిలో ఆయన జయంతిరోజున ఒక సాహితీవేత్తను ఆయన పురస్కారంతో సత్కరిస్తున్నారు. ఆచార్య శలాక రఘునాథ శర్మ, ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావు, శ్రీమాన్ ఉత్పల సత్యనారాయణాచార్య, శ్రీమాన్ ముదివర్తి కొండమాచార్య, ఆచార్య రవ్వా శ్రీహరి, డా.వి.వి.ఎల్. నరసింహారావు, డా.సముద్రాల లక్ష్మణయ్య, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, డా. ఆశావాది ప్రకాశరావు, డా.అప్పజోడు వేంకటసుబ్బయ్య, ఆచార్య దేవళ్ల చిన్నికష్ణయ్య, కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై, డా. నరాల రామారెడ్డి, ఆచార్య సి.వి.బి.సుబ్రహ్మణ్యం, ఆచార్య పి.సుమతీ నరేంద్ర, మొవ్వ వషాద్రిపతి, ఆచార్య రాణి సదాశివమూర్తి, గండ్లూరి దత్తాత్రేయ శర్మ, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య రేమిల్ల వేంకట రామకష్ణ శాస్త్రి, ఆచార్య అనుమాండ్ల భూమయ్య లాంటి సరస్వతీమూర్తులు భూతపురి పురస్కారాన్ని స్వీకరించారు.

1998లో అప్పటి గవర్నర్ రంగరాజన్ నుంచి గౌరవ డాక్టరేట్ పట్టా స్వీకరిస్తూ..

1989లో అప్పటి విద్యాశాఖామంత్రి ఎర్నేని సీతాదేవి నుంచి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరిస్తూ..

అత్యుత్తమ విద్యాబోధనే 'సాయిబాబా' లక్ష్యం

- విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతి రంగాల్లో శిక్షణ
- పోటీకి అనుగుణంగా ఆధునిక టెక్నాలజీతో బోధన
- ఉన్న స్థాయికి తమ విద్యార్థులు చేరుకోవడం గర్వంగా ఉంది
- సాయిబాబా విద్యా సంస్థల వైస్ చైర్మన్ ఎం.వి.సాయిసుధీర్ కుమార్‌రెడ్డి

శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు, వారితో చైర్మన్ రామచంద్రారెడ్డి, వైఎస్‌చైర్మన్ సుధీర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యుత్తమ విద్యాభోధన అందించాలనే లక్ష్యంతో 1991 సంవత్సరంలో అక్కాయపల్లెలో తమ తండ్రి ఎం.వి. రామచంద్రారెడ్డి సాయిబాబా హైస్కూల్‌ను తెలుగు మీడియంలో ప్రారంభించారని విద్యా సంస్థల వైస్ చైర్మన్ ఎం.వి.సాయి సుధీర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులు, విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా పని చేసే విద్యాసంస్థల చైర్మన్ ఎం.వి.రామచంద్రారెడ్డి కృషి ఫలితంగా తమ విద్యాసంస్థలు అంచలంచెలుగా అభివృద్ధి చెందుతూ ఇంగ్లీష్ మీడియం కూడా ప్రారంభించారని తెలిపారు. విద్యా రంగంలో అపార అనుభవం వచ్చిన తరువాత యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండే కోర్సుల్లో ప్రవేశ పెట్టాలనే లక్ష్యంతో నర్సింగ్ కళాశాల, బి.ఇడి కళాశాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఫలితంగా సాయిబాబా విద్యాసంస్థలు ఏర్పాటయ్యాయని పేర్కొన్నారు. 33 సంవత్సరాల నుంచి కొనసాగుతున్న విద్యాబోధనలో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు,ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, సాఫ్ట్‌వేర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, నర్సులు ఇలా అన్నిరంగాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. దేశ, విదేశాల్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండడం గర్వంగా ఉందన్నారు. విద్యారంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా తమ విద్యా బోధనలో కూడా ఆధునిక టెక్నాలజీని తీసుకువచ్చామని తెలిపారు. పదవతగతి చదువుతున్న విద్యార్థుల బోధనకు అన్ని సబ్జెక్టుల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచామన్నారు. ఐఐటి ఫ్యాకల్టీ తమ వద్ద ఉందని పేర్కొన్నారు. సిబిఎస్ఇ ప్యాట్రన్, ఎన్ఇపి ప్రకారం బోధన కొనసాగిస్తున్నామని తెలిపారు. తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేశామని చెప్పారు. ఆడియో, వీడియో ద్వారా పాఠాలు చెబుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఎంత వరకు అర్థం చేసుకుంటున్నారో అన్న విషయం కూడా వెనువెంటనే తెలిసిపోతుందని చెప్పారు. కడప విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించగలరు అని నిరూపించడమే తమ బోధన లక్ష్యమన్నారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడూ నూతన విధానాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తాను 2019లో వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలనే లక్ష్యంతో పని చేస్తున్నానని తెలిపారు. విద్యార్థులకు బట్టిపట్టే విద్య కాదు అర్థం చేసుకుని చదవాలని వారి కోసం సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్, రోబోటిక్ ల్యాబ్ అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. సైన్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ ల్యాబ్‌లు సపరేట్‌గా ఉన్నాయన్నారు. దీని వల్ల విద్యార్థులు విద్యను అర్థం చేసుకుంటూ ముందుకు వెళతారని పేర్కొన్నారు. కేవలం టాప్ మార్కులు మాత్రమే ఉంటే సరిపోదని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే అన్నిరంగాల్లో చురుకుగా ఉండాలని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యాక్రమాల్లో భాగస్వాములు కావాలని అవసరమై పిఇటి, డ్యాన్ టీచర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్య బోధన కొనసాగుతూనే వీటిని కూడా విద్యార్థులు నేర్చుకునేలా తమ ప్రణాళిక ఉందన్నారు. విద్యార్థులు ఏ రంగాల్లో ఆసక్తి చూపుతున్నాడో గుర్తించి అటువైపే ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యతో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చేశామని తెలిపారు. పరీక్షల సమయానికి టాప్ విద్యార్థులతో సమానంగా రాణించే స్థాయికి విద్యలో వెనుకబడిన విద్యార్థులు కూడా వస్తారని చెప్పారు. కరాటేల్లో తమ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామా, లేదా అన్నదే ముఖ్యమన్నారు. తాము విద్యారంగల్లో అందిస్తున్న సేవలు అత్యుత్తమంగా ఉన్నాయి కాబట్టే 33 సంవత్సరాలుగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మన్ననలు పొందుతున్నామని పేర్కొన్నారు. తాము విద్యాభివృద్ధి చేసుకున్న కృషి ఎంతో ఉందన్నారు. విద్యా సంస్థల మధ్య పోటీకాదు..నాణ్యత ముఖ్యమని చెప్పారు. కడప విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నదే తమ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ముందుకు వెళుతున్నామన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేస్తున్న విద్యార్థులు

పంచాయతీల బలోపేతానికి కృషి

- 15 ఫైనాన్స్ నిధులతో అభివృద్ధి పనులు
- స్వమిత్ర పథకంతో ప్రజల ఆస్తుల పరిరక్షణ
- జిల్లా పంచాయతీ అధికారి డి.ప్రభాకర్‌రెడ్డి వెల్లడి

ముఖా ముఖి..

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

పంచాయతీల బలోపేతంపై దృష్టి సారించాం. ఎస్‌డబ్ల్యుపిసి నిధులు మొదలుకుని 15 ఫైనాన్స్ నిధుల వినియోగం, సకాలంలో పన్నుల సేకర ణపై దృష్టి సారించాం. ఫలితంగా జిల్లాలోని 557 పంచాయతీల్లో పారిశుధ్యం మొదలుకుని పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించి ప్రజారోగ్యాన్ని పెంపొం దిస్తాం. ఉపాధి హామీ నిధుల సహాయంతో పంచా యతీల్లోని గృహాలు మొదలుకుని రహదారులకు ఇరువైపులా, ఖాళీ స్థలాల్లో మొక్కలను పెంచడంతో పచ్చదనాన్ని పరుస్తాం. దీంతోపాటు స్వమిత్ర పథకం కింద పంచాయతీల్లో ప్రజల స్థిరాస్తుల గణన ద్వారా శాశ్వత హక్కులు కల్పనకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టా మని పేర్కొంటున్న జిల్లా పంచా యతీ అధికారి డి.ప్రభాకర్‌రెడ్డితో ముఖాముఖి...

పంచాయతీల బలోపేతానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేశాం. ఉపాధి హామీ పనుల సహాయంతో పంచాయతీల పరిధిలోని 2,246 గ్రామాల్లోని ఇళ్లు, రహ దారులకు ఇరువైపులా, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించే ప్రయత్నం జరుగుతోంది. 15 ఫైనాన్స్ నిధుల వినియోగం ద్వారా పారిశుధ్యాన్ని పెంపొందిస్తాం. ఎస్‌డబ్ల్యుపిసి ప్లాంట్ల సహాయంతో సాలిడ్ వేస్ట్ వేనేజ్ వ్యవస్థ ద్వారా చెత్తా చెదారాన్ని సేకరించడం ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీ ఖాతాల్లో జమ చేయడం, వర్మీకంపోస్టు ఎరువును తయారు చేసి సరసమైన ధరలకు రైతులకు విక్రయిస్తాం. తద్వారా భూ కాలుష్యాన్ని నియంత్రించే పంటలు వృద్ధి చెందే ప్రయత్నం జరుగుతోంది.

పంచాయతీ వివరాలు తెలపండి?

జిల్లాలో 557 పంచాయతీలున్నాయి. ఇందులో వేంపల్లి, చెన్నూరు, ఖాజీపేట, కొత్తపల్లి, గోపవరం, పోరుమామిళ్ల, రంగసముద్రం, సింహాద్రిపురం మేజర్ పంచాయతీలున్నాయి. జిల్లా పంచాయతీల పరిధిలో 2,246 గ్రామాలున్నాయి. జిల్లాలోని పంచాయతీల నిర్వహణను 427 సచివాలయాల పరిధిలో 527 మంది కార్యదర్శులు పాలనా వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు.

పారిశుధ్య నిర్వహణ చర్యలేమిటి?

జిల్లాలో డయేరియా ప్రబలిన నేపథ్యంలో పారిశుధ్య పనులపై దృష్టి సారించాం. ఈనెల 25 నుంచి ఆగష్టు 10 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. జిల్లాలోని ఖాజీపేట, మిడుతూరు ప్రాంతాల్లో ఇటీవల డయేరియా ప్రబలిన నేపథ్యంలో ట్యాంకుల శుభ్రత, బ్లీచింగ్, క్లోరినేషన్ వంటి పనులు చేపట్టడంపై దృష్టి సారించాం. జిల్లాలోని 557 పంచాయతీల పరి ధిలోని 2,246 గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు 626 పారిశు ధ్య నిర్వ హణ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 525 పారిశుధ్య కేంద్రాల్లో 1301 క్లాప్ మిత్రలు, 1304 ట్రైసైకిళ్ల సహాయంతో పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగింది.

ఎల్‌డబ్ల్యుఎం కార్యకలాపాల గురించి చెప్పండి?

లిక్విడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ (ఎల్‌డ బ్ల్యుఎం)లో భాగంగా పంచాయతీల్లోని నీటి వృథాను అరికట్టడం, డ్రెయినేజీ క్లీనింగ్, డ్రెయినేజీ బ్లాకింగ్, వాటర్ స్టాగ్నేషన్ ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేయడం ద్వారా దోమల వ్యాప్తిని నిరోధించడం వంటి చర్యలు తీసుకుంటున్నాం.

స్వచ్ఛసంకల్పాన్ని వివరించండి?

స్వచ్ఛ సంకల్పంలో భాగంగా డైలీ క్లాప్ మిత్రలు ఇం టింటికీ తిరిగి తడిపొడి చెత్తలను వేరు చేసి పొడి చెత్తలోని గాజుముక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూపంలో సంపదను సృష్టించే ప్రయత్నం జరుగుతోంది. ఎస్‌డబ్ల్యుపీసీ ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీల ఖాతాల్లో జమ చేస్తాం. కొన్ని మేజర్ పంచాయతీల్లో వచ్చే అధిక ఆదాయాన్ని క్లాప్ మిత్రలకు వేతన రూపంలో సర్దుబాటు చేయడానికి అవకాశం ఉంటోంది.

ఓడిఎఫ్ ప్లస్ అంటే ఏమిటి?

ఓడిఎఫ్ ప్లస్ అంటే ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ అని అర్థం. జిల్లాలోని 557 పంచాయతీల వారీగా అమలుకు గట్టి కృషి చేస్తున్నాం. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులకు ఇరువైపులా మలవిసర్జన నివారణకు కృషి జరుగుతోంది. తక్కువ సమయంలో ఇటువంటి వ్యర్థాల నివారణపై అవగాహన కల్పించే కృషి ఊపందుకుంది.

స్వమిత్ర పథకం తీరుతెన్నుల గురించి తెలపండి?

స్వమిత్ర పథకం కింద పంచాయతీల పరిధిలోని ఆయా రెవెన్యూ గ్రామాల ప్రజలకు సంబంధించిన స్థిరాస్తుల వాణిజ్యీకరణ ఊపందుకుంది. సంబధిత పథకం కింద ఆయా గ్రామాల్లో డ్రోన్ సర్వే ద్వారా ప్రజల ఆస్తులను గణిస్తారు. అనంతరం సంబంధిత ఆస్తులకు మార్కెట్ విలువను జోడించడం జరుగుతుంది. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం, ప్రజల ఆస్తులకు రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పన ద్వారా భద్రత కల్పిస్తాం.

స్వమిత్ర పథకం సర్వే ఎలా సాగుతోంది?

స్వమిత్ర సర్వే ఆశాజనకంగా సాగుతోంది. జిల్లాలోని 731 రెవెన్యూ గ్రామాల పరిధిలో 625 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే చేపట్టనున్నాం. ఇందులోభాగంగా 188 గ్రామాల్లో మ్యాపు-1 పిపిఎంఎస్‌ను తీయడమైంది. ఇందులో 113 ఇళ్లు, ఇళ్ల స్థలాలను గుర్తించడమైంది. ఇందులో 147 మ్యాప్-2 పిపిఎంఎస్ తీయడమైంది. ఇందులో 114 భూ ఆధారిత గుర్తింపు ప్రక్రియల్ని పూర్తి చేయడమైంది.17 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే ద్వారా పూర్తి స్థాయి సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో 72 గ్రామాల్లో ఆస్తుల డ్రాఫ్ట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడమైంది.

ఉన్నత ప్రమాణాలకు పెద్దపీట

- ఎమర్జెన్సీ మెడిసిన్ కోర్సులకు శ్రీకారం
- రూ.60 లక్షలతో లైబ్రరీ విస్తరణ
- మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట
- జిఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సురేఖ వెల్లడి

కడప జిఎంసి వైద్యకళాశాలను కర్నూలు, తిరుపతి, గుంటూరు, విశాఖ ప్రభుత్వ వైద్య కళాశాలలకు ధీటుగా నిలుపుతాం. ఇందులో భాగంగానే ఎమర్జెన్సీ మెడిసిన్ వంటి ఆధునిక కోర్సులు సహా ఇతర ఆధునిక కోర్సుల నిర్వహణలతో వడివడిగా ముందుకు సాగుతోంది. దీంతో పాటు వైద్య విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా లైబ్రరీ విస్తరణ, ఫ్యామిలీ అడాప్షన్ పేరుతో గ్రామీణ ప్రాంతాలను దత్తకు తీసుకుని వైద్య సేవలను అందించడంపై దృష్టి సారించాం. రెండేళ్ల కిందట నుంచి పీజీ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగడంతో వైద్యసేవల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. ఫలితంగా జిజిహెచ్ మెరుగైన వైద్యసేవలకు నిలయంగా మారింది. జిఎంసి ఏర్పాటైన దగ్గర నుంచి అంచెలంచెలుగా 33 నుంచి 113 వరకు పీజీ సీట్లను పెంచుకోవడం, ఎమర్జెన్సీ మెడిసిన్ వంటి ఆధునిక కోర్సులతో కూడిన వైద్యప్రమాణాలను పెంచుకుంటూ ముందుకెళ్తు న్నామని పేర్కొంటున్న జిఎంసి ప్రిన్సిపల్ డాక్టర్, ఎ.సురేఖతో ముఖాముఖి...

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ముఖా ముఖి..

జిఎంసి లక్ష్యాలను వివరించండి?

జిఎంసి కళాశాలను ఉన్నత ప్రమాణాలకు నిలయంగా మార్చడమే లక్ష్యం. ఇందుకుగానూ జిఎంసి సిబ్బంది సహాయ సహకారాలతో ముందు కెళు న్నాం. ఫలితంగా రాష్ట్రంలోని కర్నూలు, తిరుపతి, గుంటూరు, విశాఖ వంటి ప్రముఖ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రమాణాలను అందుకునే ప్రయత్నాల్లో ఉన్నాం.

జిఎంసి పురోగతి గురించి తెలపండి?

జిఎంసి పీజీ సీట్ల లభ్యత, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, నాణ్యమైన బోధన, లైబ్రరీ సదుపాయం, రీసెర్చ్‌ను ప్రోత్సహించడం, డిస్టింక్షన్స్‌తో ఉత్తీర్ణత సాధించడం వంటి విధానాలు అవలంభిస్తున్నాం. ఫలితంగా దేశంలోని హర్యానా, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి విద్యార్థులు అడ్మిషన్స్ తీసుకుంటున్నారు.

మెడికల్ సీట్ల వివరాలు తెలపండి?

2023-24 అకడమిక్ ఇయర్‌లో 175 ఎంబిబిఎస్, 113 పీజీ సీట్లు న్నాయి. ఇడబ్ల్యుఎస్ కోటాను అమలు చేసిన నేపథ్యం, కొన్నేళ్ల నిరంతర శ్రమ కారణంగా 33 పీజీ సీట్ల నుంచి 113 పీజీ సీట్లకు చేరు కోవడం ఆనందంగా ఉంది.

ఫ్యాకల్టీ లభ్యతపై మాట్లాడండి?

ప్రీక్లినికల్, అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, పారా క్లిని కల్, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, పాథాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, ఇఎంటి, ఆప్తాల్మజీ, సర్జరీ, మెడిసిన్ ఓబిజి, పీడి యాట్రిక్స్, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ, ఫల్మనరీ మెడిసిన్, రేడియోలజీ, సైక్రి యాట్రీ, రేడియోఆంకాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్ వంటి కోర్సులు అందుబా టులోకి రానున్నాయి. వీటికి సంబంధించిన అనుభజ్ఞులైన ఫ్యాకల్టీ అందుబాటులో ఉంది.

జిఎంసి విస్తరణ ప్రతిపాదనలేమిటి?

జిఎంసి విస్తరణ ఆలోచనలు ఉన్నాయి. ఇందులో రూ.60 లక్షలతో లైబ్రరీ విస్తరణ, జి ప్లస్‌త్రీ 63 గదుల చొప్పున రెసిడెన్షియల్ హాస్టల్ ఫ్లోర్‌కు 21 గదుల చొప్పున ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నాం. వీటికి అటాచ్డ్ బాత్‌రూమ్స్, కొత్త ఎగ్జామినేషన్ హాల్ అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం.

విద్యార్థుల ఉత్తీర్ణత ఎలా ఉంది?

10 మంది బిఎస్‌సి అనస్థీషియా టెక్నీషియన్స్ విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఎనిమిది డిస్టింక్షన్స్, రెండు ఫస్ట్‌క్లాసులతో ఉత్తీర్ణత సాధించడమైంది. 175 మంది యుజిల్లో 175 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 100 ఫస్ట్‌క్లాసులు, మూడు డిస్టింక్షన్స్ సాధింలచిన విద్యార్థులు ఉన్నారు. ఎంబిబిఎస్ సెకెండ్ ఇయర్ విద్యార్థులు డిస్టింక్షన్స్ ఉత్తీర్ణత సాధించడం పట్ల సంతోషంగా ఉంది.

జిఎంసి సిబ్బంది వివరాలు తెలపండి?

జిఎంసిలో 477 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 277 మంది బోధన, 200 మంది బోధనేతర సిబ్బంది ఉన్నారు. బోధన సిబ్బందిలో 18 మంది ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్ 60 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ 114 మంది ఉన్నారు. వీరికి అదనంగా బోధనేతర సిబ్బంది 200 మంది వరకు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలకు ప్రణాళిక

- ప్రతి పాఠశాలలో ప్రత్యేక తరగతులు
- బ్రిడ్జి కోర్సుల్లో వెనుకబడిన విద్యార్థులు
- జిల్లా విద్యాశాఖాధికారి ఎం.అనురాధ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

టెన్త్‌లో ఉత్తమ ఫలితాల సాధనకు ప్రణాళిక రూ పొందించాం. జిల్లావ్యాప్తంగా ప్రతిపాఠశాలలోనూ టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఐదవ తరగతి ఉత్తీర్ణులై ఆరవ తరగతికి వచ్చిన వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి బ్రిడ్జి కోర్సుల కింద తర్ఫీదునిచ్చే ప్రయ త్నం చేస్తున్నాం. ఇంతటితో ఆగకుండా పాఠశాలల అభ్యు న్నతికి ఉద్దేశించి పాఠశాలల కమిటీ ఎన్నికలు నిర్వహి స్తున్నాం. ఈనెల ఒకటి నుంచి ఎనిమిదవ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దీంతోపాటు పాఠశాలలో స్కూల్ న్యూట్రిషన్ గార్డెన్ పేరుతో పాఠశాలల్లోనే కూర గాయలు, ఆకుకూరలు, పండ్లు పండించే ప్రయత్నం చేస్తు న్నామని పేర్కొంటున్న జిల్లా విద్యాశాఖాధికారి యం. అనురాధతో ప్రజాశక్తి ముఖాముఖి..

ముఖా ముఖి..

బ్రిడ్జి కోర్సుల ఉద్దేశం ఏమిటి?

ఐదవ తరగతి ఉత్తీర్ణులై ఆరవ తరగతిలోకి వచ్చిన విద్యార్థుల్లో వెను కబడిన వారిని గుర్తించాలి. బేసిక్‌లో బలహీనపడిన వారిని గుర్తించి లెర్నిం గ్, రీడింగ్ లెవల్స్‌లో ప్రత్యేకంగా తర్ఫీదునిచ్చే ప్రయత్నాలు ముమ్మరం చేశాం.

ప్రత్యేక తరగతుల గురించి చెప్పండి?

అకడమిక్ ఇయర్ ప్రారంభం నుంచే టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. అదనపు స్టడీ అవర్స్ మొదలుకుని ఆయా సబ్జెక్టు నిపుణ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో తర్ఫీదు ఇవ్వడం జరుగుతోంది. ఇటువంటి ముందస్తు ప్రణాళిక ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా మెరుగైన స్థానంలో జిల్లాను ఉంచేలా ముందుకెళ్తున్నాం.

స్కూల్ కిట్స్ పంపిణీ ఎలా ఉంది?

జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులందరికీ స్కూల్ కిట్స్ అందజేయడమైంది. ఇందులోభాగంగా 1,44,780 బ్యా గులు, 99,725 బెల్టులు, 8,9960 నోట్‌పుస్తకాలు, 17536 డిక్షనరీలు, 10,989 విక్టోరియల్ డిక్షనరీలు, 1,42,765, షఉస్, షాక్సులు, 9,52,905 టెక్ట్స్‌బుక్స్, 1,42,780 యూని ఫామ్స్, 2,4 5, 372 వర్క్‌బుక్స్ పంపిణీ చేయడమైంది.

పాఠశాలల వివరాలు తెలపండి?

జిల్లాలో 2,832 పాఠశాలలున్నాయి. ప్రైమరీ పాఠశాలలు 1902, మున్సిపల్ 84, ఎయిడెడ్ 66, ప్రయివేట్ 773, మద రసాలు 07 వరకు ఉన్నాయి.

జిల్లాలోని విద్యార్థుల సంఖ్య ఎంత?

జిల్లాలోని 2,832 పాఠశాలల పరిధిలో 3,26 ,752 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో ప్రైమరీ పాఠశాలల్లో 1,22,955 మంది, మున్సిపల్ స్కూళ్లలో 4,884 మంది, ఎయిడెడ్‌లో 7,666 మంది, ప్రయివేటులో 1,80, 941 , మదరసాల్లో 306 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు.

స్కూల్ న్యూట్రిషన్‌గార్డెన్స్ ఉద్దేశం ఏమిటి?

విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడమే. ఇందులోభాగంగానే ప్రతి పాఠశాలలో స్కూల్ నూట్రిషన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలి. దీనికి ఉపాధి హామీ పథకం పథకం సహాయంతో ఫారెస్ట్ సహా మరో మూడు డిపార్టుమెంట్ల సహకారంతో గార్డెన్స్ ఏర్పాటు చేయాలి. ఇందులో కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు మొదలగు పంటలు పండించే విధానాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుంది.

పిఎం పోషణ్ పథకం మార్పుపై మీరేమంటారు?

పిఎం పోషణ్ పథకాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా మార్పు చేశారు. ఆమె ఆకలి భూతంపై చేసిన పోరాటానికి గుర్తుగా డొక్కా సీతమ్మ పేరుతో పథకాన్ని తీసుకు రావడం జరిగింది.

ప్రహరీక్లబ్స్ అంటే ఏమిటి?

పొగాకు, గంజాయి వ్యవసనాలకు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రహరీ క్లబ్స్ పేరుతో అవేర్‌నెస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రతి పాఠశాలలోని కొంతమంది ఉపాధ్యాయులు, కొంత మంది చురుకైన విద్యార్థుల సహాయంతో పొగాకు, గంజాయి బారిన పడిన సహ విద్యార్థులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం ద్వారా బాగు చేసుకునే ప్రక్రియే ఇది.

" ప్రతి అక్షరం- ప్రజల పక్షం "
అన్న నినాదంతో నిజాలను
నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు,
కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి
వారికి అండగా నిలుస్తున్న
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక
43 సంవత్సరాలు దిగ్విజయంగా
పూర్తి చేసుకొని
నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా
'ప్రజాశక్తి' యాజమాన్యానికి,
సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు,
అభిమానులకు ఇవే మా హార్థిక
శుభాకాంక్షలు.

44వ వార్షికోత్సవం

ప్రజాశక్తి దినపత్రికకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అవ్వారు హాస్పిటల్
జనరల్ & మెటర్నిటి
AVVARU HOSPITAL General and Maternity

డా|| అర్జున్ కుమార్ అవ్వారు
M.B.B.S(Gold Medalist) M.D., General Medicine

ప్రత్యేకతలు
- జ్వరము, మలేరియా, టైఫాయిడ్, అలర్జీ, జలుబు, దగ్గు
- ఉబ్బసము, (ఆస్తమా), పక్షవాతము, అధిక బరువు
- మూత్ర సమస్యలు, కీళ్ళవాతము, గుండెనొప్పి
- కిడ్నీ సమస్యలు, బి.పి, షుగర్, థైరాయిడ్
- తలనొప్పి (మైగ్రేన్), లివర్ సమస్యలు, డెంగీ, కరోనా
- టి.బి, లైంగిక సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులు
- 65 సం||లు పైబడిన వారికి ప్రత్యేక చికిత్స
- అన్ని ఆరోగ్య సమస్యలపై అవగాహన, జాగ్రత్తలు స్క్రీనింగ్ చికిత్స చేయబడును.

ప్రత్యేకతలు
- సాధారణ కాన్పులు
- సిజేరియల్ ఆపరేషన్లు
- కుటుంబ నియంత్రణ
- గర్భసంచి సమస్యలు
- నీటిబుడ్డలు & అండాశయ సర్జరీలు
- గర్భిణీ స్త్రీల సమస్యలు
- సంతాన లేమి, కడుపు నొప్పి,గడ్డలు
- నీటి బుడగలు, అధిక రక్తస్రావము

డా|| ఆర్. శిరీష
M.B.B.S., MS.,O.B.G.,

యూనియన్ బ్యాంకు ప్రక్కన, 7 రోడ్స్, కడప.
సెల్: 83320 80900, 81212 82884.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిష్పక్షపాతంగా వాస్తవాలను వెలికితీస్తూ, విశ్లేషిస్తూ అనుక్షణం
ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ
తాజా, పసందైన వార్తలు, విశ్లేషణలతో ముందుకు సాగుతూ
44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి
విలేకరులకు, సిబ్బందికి,యాజమాన్యానికి శుభాకాంక్షలు.

విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం...
విద్యుత్ చాలా విలువైనది... పొదుపుగా వాడండి...
విద్యుత్ భద్రతా సూచనలు పాటించండి...
విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించండి...
సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించండి...

Er.S.Ramana

Superintending Engineer,
APSPDCL, Operation Circle,
Combined YSR District, Kadapa.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

"ప్రతి అక్షరం ప్రజల పక్షం"
అనే నినాదంతో ముందుకు సాగుతూ...
ప్రజా సమస్యల పరిష్కారం కోసం
నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ ...
నిజాలను నిర్భయంగా వ్రాసే
పత్రిక ప్రజాశక్తి దినపత్రిక
నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా
ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ఇవే మా శుభాకాంక్షలు.

కె.శ్యాములు

M.A.,B.Ed.,
ఆర్.జె.డి.
స్కూల్ ఎడ్యుకేషన్,
కడప.

ఎమ్.అరుణ్‌కుమార్

M.Com.,B.Ed.,
అసిస్టెంట్ డైరెక్టర్
O/o ఆర్.జె.డి.
స్కూల్ ఎడ్యుకేషన్, కడప.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దిన పత్రిక నిజాన్ని నిర్భయంగా ఎలుగెత్తి చాటుతూ...
ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా వార్తలు ప్రచురిస్తూ ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభసందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...

హెలెన్ కెల్లర్స్ హైస్కూల్ ఫర్ డెఫ్ రీహాబిలిటేషన్ సెంటర్

హెలెన్ కెల్లర్ జూనియర్ కాలేజి ఫర్ డెఫ్

హెలెన్ కెల్లర్ కాలేజి ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్

హెలెన్ కెల్లర్ డిగ్రీ కాలేజి ఫర్ డెఫ్

యం. మసూద్ బేగం
ప్రిన్సిపాల్ కమ్ కో-ఆర్డినేటర్, కడప

శ్రీ డా॥ పి. దౌలత్ ఖాన్
కరస్పాండెంట్, జనరల్ సెక్రటరీ,
రామాంజనేయపురం,
సబ్‌జైల్ ఎదురుగా, కడప.

C M Y K

ఆకలిని అక్షరాలతో

అలంకరించిన జాషువా

గుర్రం జుషువా మరణించి 50 ఏళ్ళు పూర్తయింది. అంతకు ముందు ఒక యాభై ఏళ్ళ నుంచి ఆయన కవిత్వం రాశాడు. ఈ వందేళ్ళల్లో మన దేశంలో చాలా మార్పులొచ్చాయి. పేదరిక నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు పాలకులు. ఎన్ని పథకాలను ప్రవేశపెట్టినా ఇంకా పాత బతుకులు కొనసాగుతూనే వున్నాయి. 'భిక్షవర్షీయసి' లు కనిపిస్తూనే వున్నారు. అందుకే గుర్రం జాషువా మారని నాణెంగా ఇంకా మారిపోలేదు. ఆయన ప్రాసంగికత చెదిరిపోలేదు. ఆకలి, పేదరికం, వివక్ష, అణచివేత, అస్పృశ్యత, అసమానత వంటి అసాంఘిక, అమానవీయ సాంఘిక ఆర్థిక రాజకీయ ధోరణులు కొనసాగినంత కాలం జాషువా కవిగా మనల్ని ప్రశ్నిస్తూనే ఉంటాడు.

"కనుపింపరాదన్న కరకుటాకటదూలి
క్షుభితమౌ దీన భిక్షుక చయంబు"
(జాషువా- కాందిశీకుడు)

ఆర్థిక అసమానత, శ్రమ దోపిడి, పాలక నిర్లక్ష్యం వంటి కారణాల చేత ఆకలి వ్యవస్థ ఏర్పడుతుంది. ఈ కారణాలతోనే తిరుగుబాట్లు కూడా వస్తాయి. బాధ్యత నెరిగిన రాజకీయ వ్యవస్థ ఆకలి లేని సమాజాన్ని నిర్మించుకోవాలి. ఆకలి ఏ దేశానికైనా తలవంపులు తెచ్చే సాంఘికార్థికాంశం. ఆకలి మానవ క్రౌర్యం ఫలితమే తప్ప, విధి రాత కాదు. ఆకలి ఎంత పని చేయిస్తుందో శ్రీనాథుడు 'కాశీఖండం'లో చిత్రించాడు. ఇంకా ప్రాచీన తెలుగు కవిత్వంలో అనేక సందర్భాలలో ఆకలి ప్రస్తావన వస్తుంది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఆకలి విస్తతంగా చిత్రింపబడింది. అలా ఆకలిని కావ్య వస్తువుగా చేసిన ఆధునిక కవులలో గుర్రం జాషువా ఒకరు. "ఆకలి ముప్పైలు" ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కాలంలో అభ్యుదయ సాహిత్యం పుట్టింది. జాఘవా 1934 లోనే 'అనాథ' కావ్యం నుంచే ఆకలిని కవిత్వీకరించడం మొదలుబెట్టి అనేక కావ్యాలలో దానిని కొనసాగించాడు.

'అనాథ' కావ్యంలో జాషువా ఒక దళిత పేదరాలి దైన్య జీవితాన్ని చిత్రించాడు. ఆ కావ్యంలో ఆయన వేసిన ప్రశ్నలు ఆకలి రాజ్యంపైన ఎక్కు పెట్టిన బాణాలు.

"ఎవడారగించు నమతభోజనంబున
కలిసెనో యీలేమ గంజి బువ్వ
ఎవడు వాసముసేయు శంగార సౌధాన
మునిగెనో యిన్నాది పూరిగుడిసె
ఎవని దేహము మీది ధవళాంబరములలో
ఒదిగెనో యిన్నాతి ముదుక పంచె
ఎవడు దేహము సేర్చు మదు తల్పములలోన
నక్కెనో యీయమ్మ కుక్కి పడక
వసుధ పైనున్న భోగసర్వస్వమునకు
స్వామితవహించి మనుజుండు ప్రభవమందు
ఎవడపహరించె? నేమయ్యె నీమెసుఖము?
కలుషమెరుగని దీని కొడుకుల సుఖంబు?'
(జాషువా :అనాథ)

ఈ కావ్యంలో పేదరికం, అస్పృశ్యత కలిసి ఒక దళిత కుటుంబాన్ని ఆకలి కూపంగా మార్చిన తీరును జాఘవా వాస్తవికంగా ఆవిష్కరించాడు. ఆర్థిక అసమానత అతి సహజమైనదిగా భావించే సామాజిక సూత్రాన్ని కవి "సుఖ మొక్కచోట కడగండ్లొక చోటగదా వసుంధరన్" అని అధిక్షేపించాడు.

'గబ్బిలం' కావ్యంలో ఒక దళిత అభాగ్యుని మూర్తిని కళ్ళకు కట్టించాడు జాఘవా. ఆయన కూడా ఆకలి మూర్తే. 'పరమ గర్భ దరిద్రుడు' అన్నాడు జాఘవా. అతని శ్రమ ఔన్నత్యాన్ని, అతని జీవిత పరాయీకరణను ఒక చిన్న పద్యంలో ఆవిష్కరించాడు.

'వాని రెక్కల కష్టంబు లేనినాడు
సస్యరమ పండి పులకింప సంశయించు
వాడు చెమ్మటలోడ్చి ప్రపంచమునకు
భోజనము బెట్టు: వానికి భుక్తి లేదు'

ఈ కావ్యంలోనే జాఘవా 'విగ్రహాల పెళ్ళిళ్ళు చెయడానికి వందలు, వేలు ఖర్చు పెడతారుగాని, పేదల పాత్రలలో మెతుకు విదల్చరు' అని దెప్పి పొడిచాడు. ఆకలిని శాశ్వతం చేయడం కోసం కర్మ సిద్ధాంతాన్ని సష్టించిన ఒకనాటి దుర్మార్గాన్ని కూడా జాషువా ఎత్తి చూపాడు.

'కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి
స్వార్థ లోలురు నాభుక్తి ననుభవింత్రు"

ఆకలి ముప్పైలలో ప్రజా దక్పథంతో కావ్య రచన చేసిన జాఘవా సమాజంలో ధనిక, పేద వర్గాలు వుండడాన్ని అనేక పర్యాయాలు ప్రస్తావించాడు. అరుంధతి తనయుడు 'గబ్బిలం'లో ఢిల్లీ సుల్తానుల వైభవాన్ని చెప్తూ

నిజ రాష్ట్రం బాకటదూల పేదల నోరూర భుజించినారచట ముక్తారత్న పాంత్రంబులన్' అన్నాడు.

'కాందిశీకుడు' కావ్యంలో రెండో ప్రపంచ యుద్ధకాలంలో బర్మా నుంచి బైటకు వచ్చిన యోధునికి, శ్మశానంలో కాలికి తగిలిన ఒక బౌద్ధ భిక్షువు కపాలం, అక్కడ వుండే పుర్రెలు ఎవరెవరివో వివరిస్తాడు. అందులో ఒకటి

"బిట్టు టాకటి సొదకు నగ్గంబైన కడుపేదరాలి కంకాళయష్టి' అని ఆకలి చావును ప్రస్తావించాడు జాషువా. అలాగే

'వెలితిచే శుష్కించు పేదసాదల డొక్క
ముప్పూటలనువుగా పూడుచోటు' అని

పరలోకాన్ని వర్ణించాడు. ఈ కావ్యంలోనే ఆకలి లేకుండా వుండాలంటే సంపద కేంద్రీకతం కారాదని చెప్పాడు జాషువా. సంపద కొందరి చేతుల్లో ఉండిపోవడమా సకల సమస్యలకూ మూలమని జాషువ అభిప్రాయపడ్డాడు. అందుకే 'ధనము ధాన్యంబు నొకని పెత్తనము క్రింద

కట్టువడి వ్యర్థముగ తుప్పు పట్టరాదు' అన్నాడు.

'ఓటు' అనే కవితలో ఎన్నికల సమయంలో ఆకలితో బాధ పడే పేద ప్రజల ఓట్లను డబ్బుతో కొనడాన్ని జాషువా వ్యతిరేకించాడు. 'భిక్ష' అనే కవితలో కష్ణానది మీద ప్రాజెక్టులు కట్టి ప్రజల ఆకలిని నిర్మూలించాలన్నాడు.

పేదరికం, అస్పృశ్యత అన్నవి తన గురువులని చెప్పిన జాఘవా 'స్వప్న కథ' కావ్యంలో పేదరికం, ఆకలి ఎలాంటివో చిత్రించాడు. ఆ కావ్యంలో ఒక పేద స్త్రీ భిక్షమెత్తుతుంది. అప్పుడు జరుగుబాటున్న కుటుంబాల స్త్రీలు ఎలా ప్రవర్తస్తారో వర్ణించాడు.

'ఒక లేమ కసరి కుక్కకుబోలి పులిసిన
పిడికెడెంగిలి కూడు విసిరివేయ'

ఆ స్త్రీ ఒక పూట తిని, మరో పూట పస్తుండి బతుకుతూ వుంటుంది. ఆమె పేదరికం ఎలాంటిదో కవి చెప్పాడు.

'పేదరికము పెద్ద వింత చదువుల బడి
దానిలోన లజ్జగానబడదు
ఉదరమొజ్జయగుచు నోరంతప్రొద్దులు
ఓర్మి విద్దె నేర్పుచుండు"

పేదరికం, అంటరానితనం తనకు సహనం నేర్పాయని చెప్పుకున్న జాషువా వ్యక్తిత్వం ఇక్కడ ప్రతిబింబిస్తున్నది.

గుర్రం జుషువా మరణించి 50 ఏళ్ళు పూర్తయింది. అంతకు ముందు ఒక యాభై ఏళ్ళ నుంచి ఆయన కవిత్వం రాశాడు. ఈ వందేళ్ళల్లో మన దేశంలో చాలా మార్పులొచ్చాయి. పేదరిక నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు పాలకులు. పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు కొంత వరకు ప్రయోజనాన్ని సాధించాయి. ఆకలి తగ్గింది. అయితే తగ్గవలసినంతగా తగ్గలేదు. పేదరిక నిర్మూలనా కార్యక్రమం ఒకప్పుడు ఎగతాళికి కూడా గురైంది. 'గరీబీ హఠావో' కాదు 'గరీబివోంకీ హఠావో" అన్నారు. పేదరిక నిర్మూలన కాదు. పేదల నిర్మూలన అని అర్థం. ఎన్ని పథకాలను ప్రవేశపెట్టినా ఇంకా పాత బతుకులు కొనసాగుతూనే వున్నాయి. 'భిక్షవర్షీయసి' లు కనిపిస్తూనే వున్నారు.

"హెచ్చిన యాకట బ్రతికియు
చచ్చిన గతి చూపరుల కసహ్యాముగ బురిన్
బిచ్చం బెత్తెడు ననుగని
పిచ్చిదనుచు బేరుపెట్టి పిలిచిరి ఆ పౌరుల్"
(జాషువా : స్వప్న కథ)

ఇలాంటి సన్నివేశాలు మన సమాజంలో ఇంకా కనిపిస్తూనే వుంటాయి. అందుకే గుర్రం జాషువా మారని నాణెంగా ఇంకా మారిపోలేదు. ఆయన ప్రాసంగికత చెదిరిపోలేదు. ఆకలి, పేదరికం, వివక్ష, అణచివేత, అస్పృశ్యత, అసమానత వంటి అసాంఘిక, అమానవీయ సాంఘిక ఆర్థిక రాజకీయ ధోరణులు కొనసాగినంత కాలం జాషువా కవిగా మనల్ని ప్రశ్నిస్తూనే వుంటాడు.

– రాచపాళం చంద్రశేఖర రెడ్డి

జాతీయ పతాక నిర్మాత పింగళి

జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య ఆగస్టు 2, 1878న దివి తాలూకా భట్లపెనుమర్రు గ్రామంలో జన్మించారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసం ఇక్కడే కొనసాగింది. 12 సంవత్సరాలకే సెకండరీ విద్య పూర్తిచేసి 19 సంవత్సరాల ప్రాయంలోనే యుద్ధంలో చేరాలనే కోరికతో ముంబై వెళ్ళి సైన్యంలో చేరి ఆఫ్రికాకు వెళ్లారు. అక్కడ గాంధీజీని కలవటం, స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితుడు కావడంతో ఇండియాకు తిరిగి వచ్చారు. అప్పటికే మద్రాసులో ప్లేగు వ్యాధి ప్రబలి ఉండటంతో దేశ ప్రజలను ఆ వ్యాధి నుంచి కాపాడాలన్న తపనతో వ్యాధి నివారణ అధికారిగా పనిచేశారు. 1904లో రష్యాను జపాన్ గెలిచిందన్న వార్త విని వెంకయ్యలోని జిజ్ఞాస మేల్కొని ఇది ఎలా సంభవం, పెద్ద దేశాన్ని ఇంత చిన్నదేశం ఎలా జయించింది అనే తపనతో జపాన్ భాష నేర్చుకుని అనర్గళంగా మాట్లాడారు. జపాన్ వెంకయ్య అని పేరు పెట్టారు ప్రజలు. ఆయనకు ఆ భాష నేర్పిన గురువుకు మన భాషను నేర్పి గురు రుణం తీర్చుకున్నారట వెంకయ్య, వారి పట్టుదల ఎంత దృఢమైనదో యువత గుర్తుంచుకోవాలి. దేశభక్తిగల వెంకయ్య 1906లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభల్లో పాల్గొని నాటి సభాధ్యక్షులైన దాదాబాయి నౌరోజి మన్ననలు పొంది నిర్ణయ సభ సభ్యునిగా గుర్తింపు పొందారు. వ్యవసాయంపై ఆసక్తితో పరిశోధనలు చేసి వ్యవసాయ శాస్త్రం అనే గ్రంథాన్ని ప్రజలకు అందించారు. వారి మేథా సంపత్తి నుంచి మనం ఎంతైనా నేర్చుకోవాల్సివుంది. అందుకే ఆయనను రాజకీయ ద్రష్టగా అభివర్ణించారు పెద్దలు. 1906లో కోల్‌కొతాలో జరిగిన కాంగ్రెస్ సభల్లో ఇంగ్లీషు వారిని పొమ్మంటూనే వారి జెండాను ఉపయోగించటం నచ్చని వెంకయ్య మనకంటూ ఒక జెండా కావాలనే తపనతో భారతదేశ జాతీయ పతాకం అనే గ్రంథాన్ని 1916లో మనకు అందించారు. అప్పుడు వారిని జెండా వెంకయ్యగా పిలిచే వారు. ఇలా చెప్పుకుంటూ పోతే వారి జీవిత విశేషాలు ఎన్నో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. 1921 మార్చి 31, ఏప్రిల్ 1వ తేదీన బెజవాడలోని గాంధీనగర్‌లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ మహాసభల్లో శాంతి సౌభాగ్యాలకు చిహ్నంగా మూడు రంగులతో గాంధీజీ సమక్షంలో వెంకయ్య రూపొందించిన జెండాను ఏకగ్రీవంగా కరతాళ ధ్వనుల మధ్య ఆమోదించబడి మొదట రాట్నం ఉన్న, తర్వాత పెద్దలు ధర్మానికి గుర్తుగా అశోకచక్రంతో మన జాతీయ జెండా కీర్తి అనే ఆకాశంలో విహరిస్తూ భారతదేశం మనది అనే స్ఫూర్తిని గర్వంగా చాటుతూ రెపరెపలాడుతోంది.



పత్రిక అన్ని విభాగాల్లో పనిచేసిన డి.వి.సుబ్బారావు

ఉక్కులాంటి శరీరం, ఎప్పుడూ జర్రున చీదని ఆరోగ్యం, రోజుకు 16 గంటలు పనిచేసినా అలసట లేని జవసత్వం. అలాంటి మనిషిని ఒకపక్క టిబి, రెండో పక్క క్యాన్సర్, రెండూ మహమ్మారి రోగాలే పట్టుకుని మూలుగలు పీల్చేశాయి. సంవత్సరం నుంచీ డాక్టర్లు చేసిన ప్రయత్నం ఒక ఎత్తు అయితే, డివిఎస్ స్వయంగా సంవత్సరాలుగా కూడబెట్టుకొని వచ్చిన ఆరోగ్యంతో ఈ రోగాల నెదుర్కొని చేసిన పోరాటం మరొక ఎత్తు. అయినా రోగాలే జయించాయి. అతను ఓడిపోయాడు. కాని ఓటమిని ధీరుడుగా తలవంచి అంగీకరించలేదు. అసలతని జీవితమే అంత.

పార్టీ ఉద్యమ చరిత్రలో వందల వేల మంది కామ్రేడ్స్ దేశం కోసం, ప్రజల కోసం, పార్టీ కోసం సేవ చేస్తూ చనిపోయారు. వారిలో కసాయి ప్రభుత్వ జైళ్లలోనే గుళ్ళకు బలి అయినవారున్నారు. హతాస్మరణాలకు గురయినవారున్నారు. జైళ్లలోనే చనిపోయినవారున్నారు. జబ్బుచేసి కాలం చేసినవారున్నారు. వారంతా ప్రజా రంగాల్లో ప్రజల మధ్య పనిచేస్తూ వచ్చినవారు.

కాని కామ్రేడ్ డివిఎస్ ప్రధానంగా ఆఫీసు కార్యకర్త. కేవలం కార్యకర్త మాత్రమే కాదు, పార్టీ కార్యాలయ ఆర్గనైజర్. ఆఫీసుల్లో పనిచేయగలిగిన అనుభవంకల కార్యకర్తలు కావల్సినంత మందిలేని పరిస్థితుల్లోనే పార్టీ సంస్థను ఏర్పాటుచేసి, బాలారిష్టాలను తట్టుకొని ఆ సంస్థకు స్వరూపం ఇస్తున్న తరుణంలోనే ఈ వ్యాధికి గురయ్యారు. కాస్త తగ్గిందోలేదో మళ్లా కార్యాలయంలో హాజరు, అదివరకు మధ్యాహ్నం పూట ఇంటికి భోజనానికి వెళ్లేవారు. ఇపుడు అది కూడా మానేశాడు. భోజనం ఇంటివద్ద నుంచి తెప్పించుకొని ఆఫీసులోనే మకాం పెట్టేశాడు. ఇంతలోనే అతని స్వతంత్రాన్ని ప్రభుత్వం హరించివేసింది. ఇపుడు అతని ప్రాణాన్నే హరించివేసింది.

ఇంగ్లీషులో ఒక సామెత వుంది. మావాడికి అన్ని విద్యలూ వచ్చుగాని ఒక్కదాంట్లోనూ నేర్పరితనం లేదనేది ఆ సామెత. కామ్రేడ్ డివిఎస్ తన జీవితంలో తన ఆచరణ ద్వారా ఈ సామెతకు విలువ లేకుండా చేశాడు. సిసలైన కమ్యూనిస్టులకు చేయలేని పని అంటూ ఏదీలేదు. పార్టీ ఇచ్చిన ప్రతీ బాధ్యతను నిర్వహించడంలో ఆయా విద్యలను నేర్చుకోవటమేకాదు : వాటన్నిటిలోనూ సెభాష్ అనేంత నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని సంపాదించాడు.


డివి సుబ్బారావు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్‌గా, విశాలాంధ్ర భవన నిర్మాణ బాధ్యుడిగా, ప్రెస్ మేనేజర్‌గా, సంపాదకుడిగా అన్నిటిలోనూ పనిచేశాడు. పై పనులన్నీ ఒకదానికొకటి సంబంధంలేని పనులు. ఒక్కొక్క పనిలో ఒక్కో రకమైన అనుభవం, నేర్పరితనం కావాలి. ఆ పనులన్నీ చేస్తూనే, అనుభవాన్ని సంతరించుకొన్నాడు. నైపుణ్యాన్ని సంపాదించాడు.

కార్యసాధకుడు డివిఎస్

అతను చదివిన బిఏ పుస్తకంలో ఒక ప్రచురణాలయం ఎలా నిర్వహించాలో లేదు. ఆ ప్రచురణాలయాన్ని నిర్వహించినపుడు భవన నిర్మాణం ఎలా సాగించాలో నేర్చుకోవటానికి అవకాశాలు లేవు. భవన నిర్మాణానికి, ఒక ప్రెస్‌ను నడిపించడానికి సంబంధంలేదు. ఈ పనులన్నింటికీ పత్రికా సంపాదకత్వానికి ఉత్తర, దక్షిణ ధృవాలకున్నంత దూరం. ఒకదానికొకటి పొంతనలేదు. ఈ పనులన్నీ పార్టీ ఇచ్చిన బాధ్యతలను ఎలా నిర్వహించటమో, కాదు కాదు – ఎలా విజయవంతంగా నిర్వహించటమో మాత్రమే తెలుసునుగాని చేతకాదని, అదేదో టెక్నికల్ పని అని, అంత భారం తాను నిర్వహించలేనని భీరువుకాదు. అదే కమ్యూనిస్టులలోని ప్రత్యేక లక్షణం. అలాంటి శక్తిని, పట్టుదలను, దీక్షను సంతరించుకోవడం అందరు కమ్యూనిస్టులూ అంత సులువుగా సాధించలేని పని. కాని కామ్రేడ్ డివిఎస్ సాధించాడు. అందుకనే అతన్ని మనం సంస్మరించుకొంటున్నాం. వాస్తవంగా చెప్పాలంటే విశాలాంధ్ర ప్రచురణాలయం రాష్ట్రంలోనే కాదు, మొత్తం దక్షిణ భారతంలోనే ఒక ప్రధాన సంస్థగా గుర్తింపు సంపాదించుకోగలిగిందంటే, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్‌లో అచ్చు వేయించుకోవటమంటే పనితనాన్ని కోరే వారే అక్కడకు వెళ్తారనే పేరు సంపాదించుకోగలిగిందంటే దానికి పునాదులు వేసిన ముఖ్యుల్లో కామ్రేడ్ డివిఎస్ ఒకరు. ఈ సంస్థలన్నీ నిర్వహించటంలో బయట అనేక వ్యాపార సంస్థలతో, బ్యాంకులతో, అధికారులతో సంబంధాలు ఏర్పరచుకోవటం అత్యవసరమైంది. వ్యాపార సంస్థల నిర్వహణ కమ్యూనిస్టుపార్టీకి అదే మొదటి అనుభవమైనా, కామ్రేడ్ డివిఎస్ ఆ బాధ్యతను ఎంతో నేర్పుతో నిర్వహించాడు.

పార్టీలో వచ్చిన బేధాభిప్రాయాలను అవకాశంగా తీసుకొని డాంగేయులు విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున నడిచే సంస్థలను తమ జేబు సంస్థలుగా చేసుకొని కామ్రేడ్ డివిఎస్ తదితరులు బయటకు వెళ్లటంకన్నా మరో మార్గం లేకుండా చేశారు. నాయకత్వం చెప్పినంత మాత్రాన దానిలో నిజానిజాలతో పనిలేకుండా ఒక తలనెరిసిన సోదరుడు గంగిరెద్దులా తలూపి కామ్రేడ్ డివిఎస్ డబ్బు తిన్నాడన్న ఆరోపణ చేశాడు. అలా చేసినందుకు ప్రతిఫలంగా ఆయనకు ఆయన పనిచేసే విభాగంలో పట్టం కట్టారు. ఇదిచూచి, ఆయనకన్నా ఎంతోకాలం ముందునుంచి ఆ విభాగంలో పనిచేస్తూ వారి రాజకీయాలనే అనుసరిస్తున్న మిత్రుడు విసుగుచెంది సంస్థను విడిచిపెట్టి వెళ్లిపోయాడు.

కామ్రేడ్ డివిఎస్ అతని మిత్రులు వదలివెళ్లిన తర్వాత ఆ సంస్థలో ఏమి జరుగుతున్నదీ తెలుసుకోవటానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఈ సంస్థల నిర్మాణం, నిర్వహణలో 10–12 సంవత్సరాలపాటు సంపాదించిన అనుభవంతో జనశక్తి వారపత్రికను స్థాపించడంలో కామ్రేడ్ డివిఎస్ ప్రధాన పాత్ర పోషించాడు. జనశక్తి ద్వైవారపత్రికగా మారినపుడు ఇతర పనులతోపాటు సంపాదకవర్గంలో కూడా చేరి పనిచేస్తూ పార్టీ విధానాన్ని ముఖ్యంగా ఆర్థిక సమస్యలకు అన్వయిస్తూ అనేక వ్యాసాలు రాశాడు. కామ్రేడ్ డివిఎస్ 20 సంవత్సరాలపాటు పార్టీలో పనిచేశాడు. కాని ఆ 20 సంవత్సరాల్లో అతను 40 సంవత్సరాలు చేయగలిగినంత పనిచేశాడు. అతని పార్టీ చైతన్యానికి ఇదొక నిదర్శనం. తాను అంతపనిచేస్తూ, ఇతరులు కూడా పనిచేయాలనేదే అతని తాపత్రయం. అలా పనిచేయకపోతే అతను ఏ విభాగంలో బాధ్యత వహించి పనిచేస్తుంటే ఆ విభాగంలో కామ్రేడ్స్‌పట్ల తన అసంతృప్తిని ప్రకటించేవాడు. ఈ వైఖరిని కొంతమంది కామ్రేడ్స్ అర్థం చేసుకోలేకపోయి వుండవచ్చు. కాని కార్యాలయాల్లో హోల్‌టైమర్లు ఎలా పనిచేయాలో అతన్ని చూసి నేర్చుకోవాల్సి వుంది.

పార్టీలో రివిజనిజం పట్ల అతని అసహ్యానికి, కోపానికి అవధులులేవు. అతను పార్టీ సభ్యులందరికీ కామ్రేడ్ కనగాల కుటుంబరావుతో కలిసి రాసి పంపిన బహిరంగ లేఖ అందుకో మచ్చుతునక. 1964లో జరిగిన రాష్ట్ర పార్టీ మహాసభలో కామ్రేడ్ డివిఎస్‌ను కార్యవర్గానికి పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నదంటే, పార్టీ ఆయన ప్రజ్ఞావిశేషాలను గుర్తించిందనేది విదితం.

కామ్రేడ్ డివిఎస్ వజ్రసంకల్పుడు కాబట్టే ఎంతో ప్రధాన పాత్ర వహిస్తున్నాడు కాబట్టే అతనిపై నందా కన్నుపడింది. అతన్ని డిటెయిన్ చేసినా కూడా అతను వేసిన పునాదులు గట్టివి కాబట్టే నేడు కామ్రేడ్స్ జనశక్తి పత్రికను విజయవంతంగా నిర్వహించుకొని పోగలుగుతున్నారు. ఇదే మా శపథం

కామ్రేడ్ డివిఎస్ లేనిలోటు తీర్చటం సులభం కాదు. కాని కామ్రేడ్స్ ఆ పని సాధించగలం. ప్రజాశక్తి ప్రెస్‌ను విజయవంతంగా నిర్వహించిన కామ్రేడ్ నాగులపల్లి కోటేశ్వరరావును కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. ప్రజాశక్తి, విశాలాంధ్ర మరింత బలీయంగా అవతరించాయి. ఆ పరిణామంలో డివిఎస్ నిర్వహించిది ఒక ముఖ్యపాత్ర. కామ్రేడ్ డివిఎస్ జనశక్తిని విజయవంతంగా నిర్వహిస్తుండగా కన్నుమూశాడు. చరిత్ర పునరావృతమవుతోంది. జనశక్తి నిజమైన ప్రజాశక్తిగా విజృంభిస్తుంది. సందేహం లేదు. ఆ ప్రజాశక్తి విజృంభించినపుడు ప్రజా విద్రోహులు, పార్టీ విద్రోహులు అందులో శలభాల్లాగా మాడిపోతారు. ఆ ప్రజాశక్తి విజృంభించడానికే మనం ఎడతెగని కృషిచేసి దాన్ని సాధించాలి. అలాచేస్తేనే మనం డివిఎస్‌కు నిజమైన జోహార్లు అర్పించగలం. అతని భార్య భిక్షావతి కామ్రేడ్ డివిఎస్‌కు సమమైన ఉజ్జీ.

'బాష్పాంజలి' నాడు అజ్ఞాతంగా వున్న నండూరు ప్రసాదరావుగారు రాశారు. ◆

పత్రికలపై కేంద్రం దాడి

కేంద్రప్రభుత్వం వార్తా పత్రికలు, మేగ–జైన్లకు ఉపయోగించే న్యూస్ ప్రింట్ దిగుమతిపై 10 శాతం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం దురదృష్టకరం. ఇప్పటికే నిర్వహణ వ్యయం పెరిగి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పత్రికలకు ముఖ్యంగా చిన్న పత్రికలకు ప్రభుత్వ నిర్ణయం తలకు మించిన భారంగా మారుతుంది. కస్టమ్స్ సుంకాన్ని ఒక్కసారిగా పదిశాతం పెంచడం పత్రికలపై ప్రభుత్వదాడిగా పరిగణించాలి. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం బాగా తగ్గిపోయి పత్రికలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. డిజిటల్ మీడియా బాగా విస్తరించడంతో పత్రికల్లో ప్రకటనలు తగ్గిపోయాయి. పెద్ద పత్రికల్లో చాలా భాగం ప్రభుత్వకనుసన్నల్లోనే వుంటున్నాయి. మీడియా సంస్థలు క్రమంగా గుత్త పెట్టుబడిదారుల చేతుల్లోకి పోతున్నాయి. ప్రభుత్వాల నుంచి ఇతరత్రా పెద్దఎత్తున రాయితీలు పొందుతున్న బడా పారిశ్రామిక వేత్తలు వారి ఆధీనంలోని మీడియా సంస్థల్లో వచ్చే లాభనష్టాలను లెక్క చేయరు. ప్రభుత్వం ప్రకటనల రూపంలోనూ ఇతరత్రా రాయితీల ద్వారా వారికి సహాయపడుతూనే వుంది. ఎటొచ్చీ మీడియం, చిన్న పత్రికల నిర్వహణే ప్రమాదంలో పడుతుంది. అధికారంలో వున్నవారు తమ అభిప్రాయాలు, ఆలోచనలు తప్ప మరొక ఆలోచన ప్రజల్లోకి వెళ్లేందుకు ఇష్టపడడం లేదు. న్యూస్ ప్రింట్‌పై అదనపు పన్నులు విధించడం వల్ల పాలకుల పట్ల విమర్శనాత్మకంగా వ్యవహరించే పత్రికలను అదుపు చెయ్యడానికి ప్రభుత్వం పూనుకొంది. ఏటా దేశంలో ఉత్పత్తి అయ్యే న్యూస్‌ప్రింట్ పది లక్షల టన్నులు మాత్రమే. దేశంలోని వార్తా పత్రికలు, మేగజైన్లకు ఏటా 25 లక్షల టన్నుల న్యూస్‌ప్రింట్ అవసరం. అందుకని న్యూస్‌ప్రింట్ అవసరాల కోసం ఖచ్చితంగా దిగుమతులపై ఆధారపడాల్సిందే.

తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్న కొన్ని పత్రికలకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటనలను నిలిపివేసింది. ఇలాంటి పరిస్థితుల్లో న్యూస్ ప్రింట్‌పై అదనపు పన్ను విధించడం వెనుకవున్న ప్రభుత్వ లక్ష్యం స్పష్టంగా అర్థమవుతోంది. ప్రజాసమస్యలను, పక్కకునెట్టి తమకు అనుకూల వార్తలను మాత్రమే ప్రజలకు చేరేలా చేయడానికే ప్రభుత్వం పత్రికలపై ఇలాంటి దాడికి పూనుకొంది. పత్రికా స్వేచ్ఛను, సమాచారం తెలుసుకొనేందుకు ప్రజలకున్న హక్కును కాపాడాలనుకొనేవారెవ్వరూ ఇలాంటి విధానాలను సమర్థించజాలరు. ఇలా పత్రికలను అదుపుచేయాలనుకోవడం పత్రికా స్వేచ్ఛపై దాడిగానే భావించాలి. కేంద్రప్రభుత్వం మరో వైపున వర్కింగ్ జర్నలిస్టుల, మొత్తం కార్మికవర్గం హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తోంది. 44 కార్మికచట్టాల స్థానే నాలుగు కోడ్‌లను ప్రవేశపెట్టాలనే ప్రయత్నం చేస్తున్నది. దేశవ్యాప్తంగా కార్మికుల, ఉద్యోగుల, జర్నలిస్టుల, పత్రికల్లో పనిచేసే ఇతర సిబ్బంది హక్కులు కాపాడుకొనేందుకు జరుగుతున్న పోరాటంలో మన వంతు పాత్రను నిర్వహించాల్సిన అవసరం ఉంది. ◆

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు

పి.షరీఫ్‌ఖాన్ గారు
ఆడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు

పి.తౌహిద్ ఖాన్
M.Com.,(CA), Auditor
ప్రెసిడెంట్, అబ్దుల్ కలామ్ సేవా సమితి,
సెల్: 8886686677.

చదవండి! చదివించండి !!

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి

చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
42/347-10-1, సింహపురికాలనీ, కడప.
ఫోన్ : 08562 - 295623

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు

యు.రాజశేఖర్, బి.టెక్.,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
పిబిసి డివిజన్, పులివెందుల, వైయస్ఆర్ జిల్లా.

పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్ష, కడప.



PAL ల్యాబ్ - (పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ ల్యాబ్) :
"ప్రతి విద్యార్థి ప్రత్యేకమే" - "ప్రతి అభ్యాసకుడి అవసరాలు, ఆకాంక్షలు విభిన్నమే" తరగతి గదుల్లో విప్లవాత్మక మార్పులు చేస్తూ విద్యార్థులను వ్యక్తిగతంగా శక్తివంతంగా చేయడానికి ట్యాబ్ ల ద్వారా పాఠశాలల కోసం PAL లాబ్స్ పరిచయం చేయబడ్డాయి. మన జిల్లాలో 8 పాఠశాలలో 240 ట్యాబ్‌లు విద్యార్థులకు అందించడం జరిగినది.

అటల్ టింకరింగ్ ల్యాబ్ : భారతీయ విద్యార్థుల్లో ఆవిష్కరణలు, సృజనాత్మక, సమస్య - పరిష్కారం మరియు నిర్ణయం తీసుకొనే నైపుణ్యాల పెంపు కోసం భారత ప్రభుత్వం నీతి - ఆయోగ్ చొరవతో 36 ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేశారు.

కిచెన్ గార్డెన్ : విద్యార్థులకు సరైన పోషకాలను అందించడానికి పాఠశాలలోనే కూరగాయల సాగు కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నది. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలోని 17 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఆదర్శంగా కిచెన్ గార్డెన్ సాగు చేయబడుతుంది.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం : విద్యార్థులకు సరి అయిన పోషకాలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని ప్రతిరోజు ప్రత్యేక మెనూతో అందించడం జరుగుతోంది.

తల్లికి వందనం : పిల్లలను బడికి పంపే ప్రతి తల్లికి తల్లికి వందనం పేరుతో ఏడాదికి విద్యార్థికి 15 వేల రూపాయలను ఇవ్వడం జరుగుతుంది.

సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర : 1,42,780 మంది బాలబాలికలకు నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, షూస్, బెల్ట, సాక్స్, వర్క్‌బుక్స్, బ్యాగ్‌లను ఉచితంగా అందిస్తోంది. ఈ విద్యా సంవత్సరం నుండి అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో (ఇంటర్మీడియట్) 6530 మంది విద్యార్థులకు కూడా సర్వే పల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కింద నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ మరియు బ్యాగులు ఇవ్వడం జరుగుతుంది.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు : బాలికల కోసం రెసిడెన్షియల్ విధానంలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యను అందించడానికి జిల్లాలో 17 కస్తూరిబా బాలికా విద్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగినది. దీనివలన గ్రామీణ ప్రాంతాలలో బాలికలలో డ్రాపౌట్ శాతం తగ్గి, బాలికల విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది.

సమ్మిళిత విద్య - భవిత సెంటర్స్ : విభిన్నా ప్రతిభావంతుల కోసం ప్రతిమండలానికి ఒక ప్రత్యేక భవితా పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగినది.

మనబడి - మన భవిష్యత్తు : పాఠశాలలో మౌళిక సదుపాయాలను మెరుగుపరచడం కోసం ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు.

పీఎం శ్రీ స్కూల్స్ : పీఎం శ్రీ స్కూల్స్ అనే పథకం ద్వారా అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతోంది.

శ్రీ లోతేటి శివశంకర్, I.A.S
కలెక్టరు మరియు సమగ్ర శిక్ష చైర్మన్,
కడప, వైయస్ఆర్.జిల్లా

శ్రీమతి ఎమ్.అనురాధ, M.A.,B.Ed.,
అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్రశిక్ష,
కడప, వైయస్ఆర్.జిల్లా

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

" ప్రతి అక్షరం ప్రజల పక్షం "
అనే నినాదంతో ముందుకు సాగుతూ...
ప్రజా సమస్యల పరిష్కారం కోసం
నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ ...
నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక
ప్రజాశక్తి దినపత్రిక
నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు,
సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ఇవే మా శుభాకాంక్షలు.

బి. బాలచంద్రారెడ్డి
M.I.E.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, M.I. డివిజన్

మరియు కార్యాలయ సిబ్బంది - కడప, వై.ఎస్.ఆర్. జిల్లా

చదవండి!
చదివించండి !!
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి

చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
42/347-10-1, సింహపురికాలనీ, కడప. ఫోన్ : 08562-295623

అభివృద్ధి పథంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ, కడప.

రైతులకు కలిగే ప్రయోజనాలు

- వ్యవసాయ మార్కెట్ కమిటి, కడప నందు ఇనామ్ ద్వారా రైతులు తమ పండించిన పంటలకు మంచి ధర పొందవచ్చును.
- రైతులు తమ పండించిన పంటను శుభ్రముగా తయారు చేసి యార్డునకు తీసుకొని వచ్చినచో మంచి ధర లభించును.
- రైతులు తమ పండించిన పంటలు అమ్ముకొనుటకు దళారీల చేతులో మోసపోకుండా మార్కెట్ యార్డు నందు మంచి ధర పొందవచ్చును.
- సరైన సమయంలో ఇతర మార్కెట్ల ధరల సమాచారం తెలుపుకొను అవకాశం.
- రైతు ఉత్పత్తులను మరిన్ని మార్కెట్లలో ఆన్‌లైన్ ద్వారా ప్రదర్శించెందుకు అవకాశం కల్పించుట.
- మద్దతు ధరలకు పంటలు అమ్ముకోవాలంటే రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్‌లో పంటల వివరాలు నమోదు చేసుకోవాలి.
- వర్తకంలో మరింత పారదర్శకత మరియు మరింత మెరుగైన ధర పొందె అవకాశం.

శ్రీ చల్లా రామాంజనేయులు
పర్సన్-ఇన్-చార్జి
వ్యవసాయ మార్కెట్ కమిటీ, కడప.

శ్రీమతి టి.సుజాత(FAC)
ఎంపిక శ్రేణి కార్యదర్శి
వ్యవసాయ మార్కెట్ కమిటీ, కడప.

పత్రికలు - ప్రజాస్వామ్యం

20వ శతాబద్దం పత్రికల యుగం అని చెప్పవచ్చు. ప్రజాస్వామ్యం భావనలకు బలం చేకూరి మోతాదులో పత్రికల పట్ల కూడా ప్రజల ఆదరణ దాని పాధ్రాన్యత పెరుగుతున్నది. ప్రజాస్వామ్యం అంటే ప్రజలపక్షంగా ప్రభుత్వం నిర్వహించటం అన్న భావనకు ప్రోది కల్పించింది 18వ శతాబ్దపు ఫ్రెంచి విప్లవం. ఆ మహా విప్లవ ప్రభావంలో తదాదిలో ప్రపంచంలోని వివిధ దేశాలలో ప్రజాస్వామ్యం, ప్రాతినిధ్య ప్రభుత్వాలు ప్రాచుర్యాన్ని సంతరించుకున్నాయి. అందులో భాగంగా మనదేశంలో కూడా 20వ శతాబ్దం ప్రజాచైతన్యం వెల్లివిరిసి ప్రజాస్వామ్య భావాలకు దన్ను చేకూర్చింది. దానితో పటు 20వ శాతబద్దంలో పార్లమెంటరీ వ్యవస్థకు సంబంధించినటువంటి పరిణితి స్వరూపం స్వభావం కూడా స్పష్టమైంది. విన్స్టన్ చర్చిల్ చెప్పినట్లు ప్రజావ్వమ్యం అంటే సామాన్యుడు మాన్యుడై సార్వభౌమాధికారాన్ని అన పక్షంగా ఎంచి తద్వారా ప్రభుత్వం నిర్వహించటం. Ì A Little man enters a little Booth with a little Pencil and makes a little mark on alittle piece of Paper and that makes the whole government democratic"

ఈ భావనకి 20వ శతాబ్దంలో ఆసియా ఖండంలో ప్రాచుర్యం వచ్చింది. భారదేశం 20వ శతాబ్దంలో అనుహ్యామైనటువంటి పరిణామాల ప్రభావంతో పురోగమించింది. ప్రాచీన రాజ్య వ్యవస్థల నుండి ఆధునిక రాజ్య వ్యవస్థలకు జరిగిన ప్రస్తానంలో 20వ శతాబ్దం చెరిగిపోని ముద్రవేసింది. అమెరికన్ రాజ్యాంగ తత్వవేత్త థామస్ స్పెయిన్ చెప్పినట్లు రాజ్యాల్ని కొన్ని భాగాలుగా విభజిస్తే ప్రజల అభిప్రాయంపై ఆధారపడ్డటువంటి రాజ్యవ్యస్థని ప్రజాస్వామ్యం అని చెప్పవచ్చు. ఈ అభిప్రాయాలు ఏర్పరచుకోవటానికి కావాల్సినటువంటి సమాచారం, సాధన సంపత్తి సమకూర్చేవి పత్రికలు. పత్రికలు ప్రజాభిప్రాయాన్ని ఎలా ప్రభావితం చేశాయో ప్రపంచంలో ముఖ్యంగా పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాల్లో అప్పటకే రూఢీ అయింది. భారతదేశంలో కూడా ఆంగ్లేయుల పరిపాలన స్థిరపడిన తర్వాత వారు ప్రవేశపెట్టినటువంటి విద్యావిధానం ద్వారా విద్యావంతులైనటువంటి మేధావివర్గం ఆధునిక ప్రజాస్వామ్య భావాలవైపునకు మొగ్గుచూపింది. వలసదేశంగా భారతదేశం కొనసాగుతున్నదశలో బ్రిటన్‌లోని పార్లమెంటరీ వ్యవస్థ, అమెరికాలోని రిపబ్లిక్ వ్యవస్థ మన మేధావివర్గాన్ని అతికీలకంగా ప్రభావితం చేసిన మాట చారిత్రక వాస్తవం. అందులో భాగంగా భారతదేశంలో

జాతీయోద్యమానికి పటిష్టమైన పునాదులు ఏర్పరచటం, పాశ్చత్య విద్యా సంపర్కంతో అక్కడి రాజకీయ పరిణామాల వెలుగులో నాయకత్వం వహించేటటువంటి వర్గం ఏర్పడటం, వారు మన జాతీయోద్యమానికి నాయకత్వం వహించటం వీటి ద్వారా ప్రజాస్వామ్య భావాలకు చేకూరినటువంటి పటిష్టత పత్రికల ఆదరణకు ప్రచారానికి కూడా తోయయింది. భారత దేశంలో 19వ శతాబ్దంలోనే పత్రికల ప్రచురణ ప్రారంబమయింది. పత్రికలకు సంబంధించి మొదటి సంఘసంస్కరణకి అలాగే ఆధ్యాత్మిక, మత భావనల ప్రచారానికి ఈ పత్రిక వ్యవస్థ వినియోగింపబడ్డది. రాజా రామమోమన్‌రాయ్ లాంటి సంఘ సంస్కర్తలు సమాజ సంస్కరణకి సాధనంగా పత్రికలను వినియోగించుకున్నారు. తరువాత ఏర్పడ్డటువంటి మేధావివర్గం భారతీయులలో జాతీయ భావనను రుగుల్కొలప్పడానికి, అలాగే స్వాతంత్ర్య సముపార్జనకు కావలసినటువంటి పూర్వరంగాన్ని సిద్ధం చేయటానికి ఈ పత్రికా వ్యవస్థను ప్రచార సాధనంగా ఉపయోగించింది. 20 శతాబ్దపు రాజకీయ చరిత్రలో అతిముఖ్యమైనటువంటి ఘట్టంగా చెప్పుకోదగ్గటువంటి సంఘటనలు మన దేశంలో చాలా జరిగినవి. ముఖ్యంగగా 19వ శతాబ్దపు చివర జాతీయ కాంగ్రెస్‌కు నాయకత్వం వహించినటువంటి పెద్దల్లో చాలామంది పత్రికలను నిర్వహించటం, వారు గొప్ప సంపాదకులుగా వుండటం వారు తమ సందేశాన్ని ప్రజలకు వివరించటానికి పత్రికల్ని సాధనంగా వినియోగించుకోవటం తెలిసిన విషయమే. ఆనాడు లోకమాన్య తిలక్ 'మరాఠా కేసరి'ని నిర్వహించినా, అలాగే 'వందేమాతరం' వంటి పత్రికలు వచ్చినా అవన్నీ కూడా 20వ శతాబ్దంలో ప్రజల భావాలను ప్రభావితం చేసినటువంటి పరిస్థితి మనకు తెలుసు. ఆంధ్రదేశంలో కూడా ఈ శతాబద్దంలోనే పత్రికల ప్రక్రియ బాగా ప్రాచుర్యం పొందింఇ. పత్రికలు బాగా వ్యాప్తి చెందటానికి వావలసిన రెండుమూడు పూర్వరంగ పరిస్థితులు మన ఆంధ్రప్రదేశంలో అప్పటికి నెలకొన్నాయి. కొత్తగా ఉత్పన్నమైన మధ్య తరగతి వర్గం అలాగే రాజకీయ, ఆర్థిక, సాంఘిక విషయాల్లో చైతన్యయుతమైనటువంటి శక్తిగా ఆవిర్భవించిన విషయం మనకు తెలుసు. 1902 ఆప్రాంతంలో అప్పటికి వృద్ధి చెందుతున్నటువంటి జాతీయోద్యమ ప్రభావంలో మన రాష్ట్రంలో ముఖ్యంగా అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో భాగంగా వున్నటువంటి ఆంధ్రప్రాంతంలో మొట్టమొదటి రాజకీయ పత్రికగా 'కృష్ణపత్రిక' ఉద్భవించింది. 1908లో ఆంధ్రపత్రిక వారపత్రికగా ముంబయి నుండి వెలువడుతుండేది. ఒక విధంగా చెప్పాలంటే స్వాతంత్ర్యోద్యమానికి పూర్వం తొలిదశలో తెలుగు ప్రజలను చైతన్యపరచినటువంటి సాధనాలుగా కృష్ణా పత్రిక, ఆంధ్రపత్రికని చెప్పవచ్చు. కృష్ణాపత్రిక నిర్వహించినటువంటి ముట్లూరి కృష్ణారావుగారు అంతకు ముందు దాని నిర్వాహకుడైనటువంటి దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు వారు కేవలం పత్రికా సంపాదక నిర్వాహకులుగానే కాదు జాతీయోద్యంలో ప్రశస్తి పొందినవారు. ప్రముఖమైన బాధ్యతలను నిర్వహించినవారు. అలాగే ఆంధ్రపత్రిక నిర్వాహకులు, యజమాని, సంపాదకులుగా వున్నటువంటి కాశీనాథుని నాగేశ్వరరావు గారు ఆయన ఈ పత్రికను జాతీయోద్యమ సాధనంగా మలిచారు.

ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రిక ఒక మూడు దశాబ్దాలు తెలుగు ప్రజల్ని, జాతీయోద్యమంలోనికి తీసుకురావటానికి, వారిని సాంస్కృతిక పునరుజ్జీవనం వైపు మళ్ళించడానికి తీవ్రమైనటువంటి కృషి చేసినవి. అందులో ముఖ్యంగా మొదటిదశలో తెలుగుప్రజల్లో భాషావ్యాప్తి, గ్రంథాలయోద్యం అలాగే ప్రాచీన సాహిత్య సారస్వత పునరుద్ధరణకు ఈ పత్రికలు అంతితమైనవి. రాజకీయ చైతన్యం పెరుగుతున్న కొద్దీ ముఖ్యంగా ఉప్పు సత్యాగ్రహం తర్వాత పత్రికలు ప్రధాన రాజకీయ భావ వేదికలైనాయి. తెలుగు ప్రజలకు ఒకవైపు ఆనాటి మద్రాసు రాష్ట్రంలో ఈ రెండు పత్రికలు నిర్వహించినటువంటి పాత్రనే అప్పుడూ హైదరాబాద్ సంస్థానంలో ప్రారంభమైనటువంటి 'గోల్కొండ' పత్రిక కూడా ఆ చారిత్రాత్మకమైన పాత్ర నిర్వహించింది. ఆనాడు నిజాం నావాబుక్రింద వున్నటువంటి ఆ సంస్థానంలో స్వభాషా సంస్కృతులకు పట్టిన గ్రహణాన్ని విచ్చుగొట్టడానికి సువరవం ప్రతాపరెడ్డి గోల్కొండ పత్రికను ఒక ప్రబలమైనటువంటి సాధనంగా తీర్చిదిద్దారు. స్వస్థాన వేషా భాషా సంస్కృతుల పరిరక్షణకు గోల్కొండ పత్రిక చేసిన కృషి అమోఘమైది. అనన్యసామాన్యమైనది. అందులో ముఖ్యంగా ప్రతాపరెడ్డిగారు గ్రంథాలయోద్యమానికి బలాన్ని చేకూర్చటం ద్వారా ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించటానికి ఈ పత్రికను ఒక సాధనంగా వాడారు. ఆనాడూ ఎన్నో సిద్ధాంతాలు నిషేధాలూ వున్నప్పటికీ ఆయన ఈ పత్రికను ఒక సాధనంగా వాడారు. ఆనాడూ ఎన్నో సిద్ధాంతలు నిషేదాలూ వున్నప్పటికీ ఆయన ఈ పత్రిక ద్వారా ప్రజల్ని చైతన్యపరిచారు. అలాగే బ్రిటీష్ ఇండియాలో కూడా సాపేక్షికంగా పత్రికా ప్రచురణకు, నిర్వహణకు సంబంధించి కొన్ని సదుపాయాలు వున్నప్పటికీ ఆనాటి వలసపాలకుల ఆగ్రహానికి భాషా పత్రికలు గురికావాల్సి వచ్చినవి. ముఖ్యంగా బ్రిటీష్ ప్రభుత్వం భాషా పత్రికల పట్ల ప్రత్యేకించి నిఘా పెట్టడానికి కారణం అవి జనజీవనానికి దగ్గరగా వుండి వారి భాషలో వారికి స్వాతంత్ర్య భావాలను అప్పచెప్పటం, దాని ద్వారా వారిని జాతీయోద్యమంలో సమీకరించటం అనేది భాషా పత్రికల కర్తవ్యంగా ఉండటం వల్లనే జాన్ ఆడమ్స్ వైస్రాయ్‌గా వున్నప్పటి నుండి ప్రాంతీయభాషా పిరియాడికల్స్ మీద డైలీస్ మీద నిషేధాలు వచ్చినవి. ఇది 19వ శతాబ్దపు చివరి నుండి 20 శతాబ్దపు మూడు దశాబ్దలు జరిగినటువంటి చరిత్ర. తర్వాత జాతీయోద్యమంలో ఉన్నతమైనటువంటి దశగా ప్రజా సంఘాల ఏర్పాటు ముఖ్యంగా సమాజంలో వివిధ భాగాలను వారి వర్గ ప్రయోజనాల ప్రాతిపదికగా సంఘటితపర్చడం ప్రారంభమైంది. ఎప్పుడైతే జమిందారీ వ్యతిరేక ఉద్యమాలు అలాగే కార్మిక సంఘాలు ఏర్పడటం, దాంతోపాటే యువజన, విద్యార్థి వేదికలు ఏర్పడటం, సాంస్కృతికంగా రచయితల సంఘాలు, కళా సంఘాలు ఏర్పడటంతో ఈ జాతీయోద్యమంలో మరో పార్శ్యం ఆవిష్కృతమైంది. తెలుగు పత్రికల యొక్క చారిత్రక ప్రాముఖ్యతను తెలుసుకోవటానికి కేవలం రాజకీయ, ఆర్థిక సమస్యలకే పరిమితమైతే వాటి ప్రాధాన్యాన్ని మనం అంతా గుర్తించలేం. తెలుగు పత్రికలు మొదటి నుండి కూడా మూడులక్ష్యాలకు అంకితమైనవి. ఒకటి సంఘ సంస్కరణ, రెండోది దేశభక్తి, మూడవది రాష్ట్ర సిద్ధి, నాలుగవది ప్రజానుకూలమైనటువంటి వ్యవహార సరళికి అనుగుణ్యమైనటువంటి రాజకీయ పరిపాలన వ్యవస్థలు. ఈ నాలుగు లక్ష్యాలను తెలుగు పత్రికలు మొదటి నుండి కూడా నిర్వహిస్తున్న తీరును బట్టి చూస్తే అనుభవంలో అవి సాధించినటువంటి ఫలితాలను ఈనాడు మనం బేరీజు వేయవచ్చు. ఒకనాడు సామాన్యునికి అగమ్యగోచరంగా వున్నటువంటి రాజకీయ రాజ్యాంగ అంశాల పట్ల వివేచన కల్పించటం, దానితోపాటు పరిపాలనలో వారిని భాగస్వాములను చేసేటటువంటి కర్తవ్యంలో పత్రికలు ప్రజాభిప్రాయ వేదికలుగా అవి రూపొందిన పరిస్థితి కూడా ఈ దశలో మనకు కనబడుతుంది. వాస్తవానికి స్వాతంత్రోద్యమం శిఖరా యమానమైన దశకు చేరుకునే నాటికి అంటే క్విట్ ఇండియా మూవ్‌మెంట్ నాటికి భాషా పత్రికల సర్క్యులేషన్ అపారంగా పెరిగింది. ఆనాడు ఇంగ్లీషు పత్రికలు కేవలం చదువుకునన కొద్దిమంది మధ్యతరగతి వర్గానికి, ఉద్యోగవర్గానికి, అలాగే వృత్తి రీత్యా లాయర్లు, డాక్టర్లకే రిమితమై వుండేవి. కాని, భాషా పత్రికలు భారతదేశంలోని విశాల ప్రాంతాన్ని జాతీయోద్యమంలో మమేకం చేయటంలో గొప్ప పాత్రను నిర్వహించాయి. అందుకనే చలపతిరావుగారి లాంటి సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు భారత పత్రికలకు ప్రాధాన్యం వచ్చి ఇంగ్లీషు పత్రికలకన్నా అవి చెలామణిలో వుండటం ప్రారంభమైనవో ఆనాటి నుంచే భారత ప్రజల్లో ప్రజాస్వామ్య భావాలకు కొత్త అంకురం ఏర్పాటైందని చేసినటువంటి నిర్ధారణ నూటికి నూరుపాళ్ళు సత్యమని చెప్పవచ్చు. 20వ శతాబ్దం పత్రికాయుగం అని చెప్పటానికి ప్రపంచంతో పాటు భారతదేశంలో కూడా ప్రచార సాధనాల మహా ప్రస్థానంలో పత్రికారంగం నిర్వహించిన పాత్ర ప్రత్యక్ష సాక్ష్యమని మనకు తెలుస్తుంది. ముఖ్యంగా 20వ శతాబ్దంలో మన భారతదేశంలో స్వాతంత్ర్యానికి పూరం పత్రికలు నిర్వహించిన పాత్ర, ఉద్యమాలు, ఆ ఉద్యమ నేతలు, వారి తీరుతెన్నులు, వారు ప్రజల్ని సమీకరించిన విధానం, జన జాగృతికి జాతి ఉత్తేజం పొందటానికి వారు చేసిన కృషిని సంస్మరించుకోవటం చాలా సముచితం.

సి.రాఘవాచారి,
సీనియర్ పాత్రికేయులు

నిజాం ఆంక్షలను అధిగమించి 'గోల్కొండ' పత్రిక ప్రారంభం

తెలంగాణా ప్రాంతంలో తొలి దినపత్రికను స్థాపించి, నిర్వ హించిన ఘనత సురవరం ప్రతాపరెడ్డిగారిదే. ఈనాటి పరిశోధకులకు "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" అనే ఆధార గ్రంథాన్ని రచించిన ప్రముఖ చరిత్రకారుడాయన.

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకా ఇటికలపూడి గ్రామంలో 1896లో ఆయన జన్మించారు. కర్నూలు, మద్రాసులో విద్యాభ్యాసం చేసి న్యాయవాద వృత్తిని చేపట్టారు. ఆనాటి నిజాం ప్రభుత్వం పెట్టిన ఆంక్షలను అధిగమించి 1929 మే 10వ తేదీన గోల్కొండ పత్రికను ప్రారంభించారు. తొలుత ఆయన 'ఆంధ్ర' అనే పేరుతో పత్రికను స్థాపించడానికి ప్రయత్నించగా నిజాం ప్రభుత్వం నిరాకరించింది. విధిలేక 'గోల్కొండ' పేరుతో పత్రికను ప్రారంభించారు. ఆ పత్రికద్వారా ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలుగు ప్రజలను చైతన్యం చేయడానికి కృషి చేశారు.

వారానికి రెండుసార్లు వెలువడే 'గోల్కొండ' పత్రిక కొంతకాలానికి దినపత్రికగా మారింది. తన పత్రికద్వారా ప్రతాపరెడ్డి నిజాం రాష్ట్రంలో ఆంధ్రోద్యమ ఉధృతికి జీవితాన్ని అర్పించారు. అంతకుముందున్న 'ఆంధ్ర జనసంఘం"కు "ఆంధ్ర మహాసభ" అనే పేరును పెట్టింది ఆయనే. 1930 మార్చి 3వ తేదీన మెదక్‌జిల్లాలోని జోగిపేటలో జరిగిన మొట్టమొదటి ఆంధ్రమహాసభకు ప్రతాపరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆయనకు అండగా రాజాబహదూర్ వెంకటరామారావుగారు తోడ్పడేవారు.

గోల్కొండ పత్రికను 1948 వరకు నిర్వహించారు. ఆ తర్వాత కొంతకాలం నూకల నరోత్తమరెడ్డి సంపాదకత్వం వహించారు. ఆంధ్రోద్యమ ఆరంభం, విజయసాధనకు పరిపూర్ణ సాక్షి అయిన 'గోల్కొండ' పత్రిక 41 ఏళ్ల అనంతరం 1966లో ఆగిపోయింది. ◆



సురవరం ప్రతాపరెడ్డి

సోషల్ మీడియా... భిన్న ధోరణలు

మీడియా అంటే సమాచారం కోసం
జనం గొంతు వినిపించడం కోసం
ప్రజాసమస్యలపై కదిలించడం కోసం
కదులుతున్న ప్రజలకు తోడు కావడం కోసం
ప్రభుత్వాలను నిలదీయడం కోసం
మీడియా అంటే ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు తోడు కావడం కోసం

ఇలాంటి అనేక లక్షణాలతో ఉన్నదే మీడియా అనుకుంటే సంప్రదాయ మీడియా సాధానాలకంటే ఈ లక్షణాలను మరింత ప్రస్ఫుటంగా చాటుతున్నదే సోషల్ మీడియా. వేగంగా సమాచారం అందించడంలో సోషల్ మీడియా ముందుంటుంది. అందరికీ అందుబాటులోకి రావడంతో ప్రతీ ఒక్కరూ సమాచారం అందించే పాత్రికేయుడిగా అవకాశం అందుతోంది. మీడియాలో జనం గొంతు వినిపించడం అంటే సోషల్ మీడియా తర్వాతేనని చెప్పవచ్చు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో మెజార్టీ సంస్థలు పెట్టుబడులకు, కట్టుకథలకు పరిమితం అయిపోతుంటే, వాస్తవాలను, జనవాణీని వినిపించడంలో సోషల్ మీడియా పదునైన సాధనంగా మారింది. జనాలను కదిలించడంలో, కదులుతున్న జనాలకు తోడుగా నిలవడంలో మీడియా ముందుండడం ప్రధాన కర్తవ్యం అనుకుంటే దానిని నెరవేర్చడంలో సోషల్ మీడియాది అందెవేసిన చేయి. గడిచిన రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు సోషల్ మీడియా ఆయుధంగా మారింది. జనాలను కదిలించడానికి తోడ్పడింది. ఉద్యమ కదనరంగంలో ఉన్న వారికి చేదోడయ్యింది. ప్రభుత్వాలను నిలదీయడంలో సోషల్ మీడియాదే ప్రధాన పాత్రగా మారింది. మీడియా యాజమాన్యాలు నేడు ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతూ పాలకుల గొంతు వినిపించడమే తమ పని అన్నట్టుగా మార్చుకున్న నేపథ్యంలో జనం గొంతు వినిపించడానికి సోషల్ మీడియా వేదికగా మారింది. ప్రజోపయోగ కార్యక్రమాలకు ఇప్పుడు సోషల్ మీడియా కేంద్రం అవుతోంది. సమాజానికి ఏదో చేయాలనే తలంపు ఉన్న యువతను ఓ వేదిక మీదకు తీసుకురావడంలో, వారిని పలు కార్యక్రమాలకు పురిగొల్పడంలో సోషల్ మీడియాదే పెద్ద పాత్రగా తయారయ్యింది. మొత్తంగా ప్రజాస్వామ్యయుత మీడియాగా సోషల్ మీడియానే ఇప్పుడు మిగిలిన సంప్రదాయ మీడియా కన్నా ముందు నిలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికలు వ్యాపార సాధనాలుగా మారాయి. ప్రజాభిప్రాయం తయారుచేయడంలో మీడియా సంస్థలను మించి సోషల్ మీడియాని వినియోగించుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఫేస్ బుక్, వాట్సాప్, యూ ట్యూబ్, ట్విట్టర్ వంటి ప్రధాన యాప్స్ ని నియంత్రించడం ద్వారా ఆయా సంస్థలు ప్రజాభిప్రాయాన్ని రూపొందించే ప్రయత్నం చేస్తున్నాయి. ఉదా. ఫేస్ బుక్ లో 2వేల మంది మిత్రులుగా ఉన్న ఓ అకౌంట్ నుంచి పోస్ట్ చేస్తే కేవలం ఆ సర్కిల్ లోని కేవలం 100మందికే ఆ పోస్ట్ పరిమితం అవుతోంది. బూస్ట్ చేయడం ద్వారా ఫేస్ బుక్ కి డబ్బులు చెల్లించిన పోస్టులను మాత్రమే ప్రమోట్ చేయడం ద్వారా సాధారణ జనాలను నియంత్రించడం జరుగుతోంది. దానికితోడుగా డేటాను వివిధ సంస్థలకు అమ్ముకుంటూ ఖాతాదారుల వివరాలు సొమ్ము చేసుకుంటున్న తీరు బట్టబయలవుతోంది. ముఖ్యంగా ఫేస్ బుక్ ఖాతా తెరిచినప్పుడు ఇచ్చిన వివరాలతో పాటు, పోస్టుల ద్వారా ఆయా వ్యక్తుల అభిరుచులను గమనించి, వారిని తమకనుకూలంగా మలుచుకోవాలనుకునే సంస్థలు, రాజకీయ పార్టీలకు ఆ వివరాలు అమ్ముకోవడం ద్వారా ఫేస్ బుక్ దొరికిపోయింది. కానీ ఈ విషయంలో ఫేస్ బుక్ తో పాటు గూగుల్ సహా అన్ని సంస్థలు అదే రీతిలో వ్యవహరిస్తున్నాయి. ప్రతీ ఖాతాదారుడి సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, దానిని తమ వ్యాపారాభివ ద్ధికి ఎలా ఉపయోగించాలన్న విషయంలో కార్పోరేట్ సంస్థలకు సోషల్ మీడియా బాగా ఉపయోగపడుతున్నట్టు స్పష్టం అవుతోంది. అంతేగాకుండా పాలకవర్గ రాజకీయ పార్టీలు కూడా దానిని ఉపయోగించుకుని జనాలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంబ్రిడ్జ్ ఎనలటికా వ్యవహారం చాటిచెప్పింది. ఎన్నికల సమయాల్లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, జేడీయూ వంటి పార్టీలు కేంబ్రిడ్జ్ ఎనలటికా నుంచి డేటా వివరాలు తీసుకున్నట్టు ఆ సంస్థ స్వయంగా అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. సోషల్ మీడియా ప్రాధాన్యాన్ని సామాన్యుల కన్నా కార్పోరేట్ వర్గాలే ముందు గుర్తించాయి. అందుకు తగ్గట్టుగానే కార్పోరేట్ సంస్థలు నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. సోషల్ మీడియా నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి. అంతకుమించి మతోన్మాద సంస్థలు, తీవ్రవాద గ్రూపులు కూడా సోషల్ మీడియా నెట్‌వర్క్‌ని వినియోగించుకోవడంలో ఆరితేరినట్టు కనిపిస్తోంది. ట్విట్టర్ ద్వారా ఐసిస్ రిక్రూట్‌మెంట్లు చేస్తుంటే, మనదేశంలో ఆర్‌ఎస్‌ఎస్ సంస్థలు సోషల్ మీడియాని కేంద్రంగా చేసుకుని విద్వేషాలు పెంచడానికి తపనపడుతున్నాయి. అనేక అపోహలు సృష్టించి సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్నాయి. ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోల సహకారంతో మతకల్లోల మంటలు రాజేసేందుకు శతవిధాలా సాగుతున్నాయి. ఆ క్రమంలోనే అనేకమార్లు బండారం బయటపడినప్పటికీ అబద్ధాలను మరింత అందంగా చెప్పేయత్నంలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ మతకల్లోలాలు మరింత పెంచేందుకు హిందూ స్త్రీలను చెరస్తున్న మరో మతస్తులంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. ఉద్రిక్తలు పెంచింది. పలువురు సామాన్యుల జీవితాలు సమిధలయ్యేందుకు దోహదం చేసింది. కానీ తీరా చూస్తే ఆ పిక్ భోజ్ పురి సినిమాలో

ఓ రేప్ సీన్ లో విలన్ సాగించిన వ్యవహారంగా తేలింది. మరింత విచారకరమైన అంశం ఏమంటే అలాంటి సినిమా సీన్ ఫోటోని వాస్తవంగా జరిగిందని చెప్పి, మతకలహాలు పెంచేందుకు కారణమయిన వ్యక్తిని ట్విట్టర్ లో ఏకంగా ప్రధానమంత్రి మోడీ ఫాలో అవుతుండడం. ఫేక్ ఫోటోలు, సమాజాన్ని చీల్చే యత్నాలు సాగించే ఓ టీమ్ ని ఆర్‌ఎస్‌ఎస్ నిర్వహిస్తున్న విషయం, అలాంటి వాళ్లందరికీ మోడీ అండగా ఉన్నారన్న వాస్తవం ఓ అంతర్జాల పోకిరి అనే పరిశోధనాత్మక గ్రంథంలో స్వాతి చతుర్వేది అనే జర్నలిస్ట్ ఆధారాలతో నిరూపించారు. ఇంకా వెలుగులోకి రాని అనేక అవాస్తవాలు మతోన్మాదుల క్యాంప్ నుంచి సోషల్ మీడియా క్యాంప్ నిండా వెదజల్లుతూ ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అటు కార్పోరేట్లు, ఇటు తిరోగామి మతోన్మాద ముఠాలు ఇరువైపులా సోషల్ మీడియాని దుర్వినియోగం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అలాంటి వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ప్రజాస్వామ్యవాదులందరి మీద ఉంది. సోషల్ మీడియా కారణంగా పలు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉదా. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తనయుడి జే షా ఆస్తులు ఏకంగా 16వేల రెట్లు పెరిగిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి తెచ్చారు. సంప్రదాయ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఆధారాలతో సహా బయలపెట్టిన అలాంటి అవినీతి బండారాన్ని కప్పిపుచ్చేందుకు కూడా కొందరు ప్రయత్నించడం వాస్తవ పరిస్థితిని చాటుతోంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాని నియంత్రించాలని, సోషల్ మీడియా కేంద్రంగా ప్రజా సమస్యల కోసం, వాటి పరిష్కారాల కోసం ప్రయత్నిస్తున్న వారిపై నిర్బంధం పెట్టాలని కూడా పాలకులు ప్రయత్నిస్తున్నారు. అనేక నియంత్రణ లతో నిజాలు కప్పిపుచ్చాలని చూస్తున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు బురదజల్లుకోవడానికి, వ్యంగ్యం పేరుతో విష ప్రచారాలకు సోషల్ మీడియాని వినియోగించుకోవడం పెరుగుతోంది. అలాంటి వాటిని అదుపు చేయాలంటే జనం ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలు, ప్రజలకు అవసరమైన అంశాలు ప్రస్తావించే వారి సంఖ్య పెరగాలి. అప్పుడే సోషల్ మీడియా నిజమైన ప్రజాస్వామ్య సాధనంగా, ప్రజల చేతుల్లో ఆయుధంగా మారడానికి ఆస్కారం లభిస్తుంది. ◆

అక్షర సమరమే దీక్షగా మున్ముందుకు

ప్రజాశక్తి నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 42వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / గడిచిపోయిన రోజులు...ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం, భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు కదలాడతాయి.

తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాలలో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వార పత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభై ఒకటవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడం లోను, ప్రగతిశీల భావాలను వ్యాపింపచేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొకు, ఉప్పల వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు ఒరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్-ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. మళ్లీ ఆరేళ్లకు 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారినా నాడు విశాలాంధ్ర కోసం జరుగుతున్న పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని పత్రికకు కూడా అదే పేరు పెట్టారు. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం

ప్రజాశక్తి ప్రారంభోత్సవంలో ఇఎంఎస్ నంబూద్రిపాద్‌తో పుచ్చలపల్లి సుందరయ్య

కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కళ్ల ముందు కదలాడుతున్నట్టుంది. చాలా మంది ఈ పత్రిక నడవటం కష్టమని మాతోనే అనేవారు. కాని సందేహాలు పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత భావం గల నాయకత్వం, పాత్రికేయులు, కార్మికులు సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోబిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి.

ఒకప్పుడు వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి మెయిన్ స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా, స్టీమ్‌లుగా మారాయి. ఈ పరిస్థితుల్లో విశ్వసనీయత, స్వతంత్రత, నిష్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ప్రజాశక్తి వంటి పత్రికలే. అందుకే ప్రజలు వీటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురాను ఈ సవాళ్ల తీవ్రమవుతాయే గాని తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా వుంది. మోడీ అధికారం లోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించుకుంటే అపరాధమైపోతున్నది. సుప్రీం కోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి సమయంలో కాలపరీక్షకు నిలిచిన ప్రజాశక్తిని పటిష్టం చేసుకోవడం, మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఆలోచనా పరులు ఎవరైనా పాలకపక్ష మీడియా పోకడలకే కొట్టుకుపోవడంగాక ప్రత్యామ్నాయ, ప్రజాస్వామిక సమాచార స్రవంతిగా ఆశయాలకు ఆలవాలంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తిని తమదిగా భావించాలి. ఎంతో జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగు దశాబ్దాలను దాటి ముందుకు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు ఎందరో కొత్త శక్తుల చేరిక, చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక అందుకు విశ్వాసమిస్తుంది. ◆

సన్నగిల్లుతోన్న కుటుంబ వైద్యుల సంస్కృతి

నేటి సమాజంలో కుటుంబ వైద్యుల సంస్కృతి సన్నగిల్లడం ఆందోళన కలిగించే విషయం. మన కుటుంబానికి దగ్గర, మన గురించి సంపూర్ణంగా తెలిసిన, మనకు అందుబాటులో ఉండటమనేది ఎల్లవేళల శ్రేయస్కరం. నేటి ఆధునిక పరిస్థితులలో ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే సూపర్ స్పెషాలిటీ వైద్యుని దగ్గరకు వెళ్తున్నారు. దీని వల్ల ఈ సమస్య ఆ వైద్యుని పరిధి లేకపోయినప్పటికీ కొన్ని పరీక్షలు చేయాల్సి వస్తున్నది. ఆ తర్వాత గాని ఆ సమస్యకు సంబంధించిన వైద్యునికి రెఫర్ చేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియలో అనవసరంగా డబ్బు వ్యయం చేయడం, కాలయాపన కావడం జరుగుతోంది. అదే మన కుటుంబ వైద్యుడు ఉన్నట్లయితే తన పరిధిలో సాధా రణంగా వచ్చే చిన్న చిన్న సమస్యలు చికిత్స చేయడం, తన పరిధి దాటిన సమస్య అయితే వెంటనే దానికి సంబంధించిన స్పెషలిస్టుకు రెఫర్ చేసి మనకు మంచి జరిగేటట్లు చేయడం జరుగుతోంది. అధిక వ్యయంతో ప్రాచీన వైద్యసేవలున్న నేటి పరిస్థితులలో వైద్యులను నిందించడం రాకుండా ప్రజల్లో ఈ విషయంలో అవగాహన పెంచుకోవాలి. రోగాలు వచ్చినపుడు కాకుండా ముందే అన్ని విషయాల పట్ల అన్ని వయసుల వారు అవగాహన తప్పని సరిగా పెంచుకోవాలి. దీర్ఘకాలికంగా మనల్ని కృంగదీసే అనేక దీర్ఘకాలిక రుగ్మతలు రావడానికి ప్రధాన కారణాలు మానసిక ఒత్తిడులు, వాతావరణ కాలుష్యం, దుర్వ్యసనాలు. వీటిలో వ్యసనాలకు బానిసలు కావడం, వాటి నుంచి బయటపడటం ప్రజల పరిధిలోనివి. అయినప్పటికీ, ప్రభుత్వాలు కూడా పొగాకు, మద్యపానంను నిషేధించడం చాలా అవసరం. వీటిని కేవలం ఆదాయ వనరులుగా మాత్రమే ప్రభుత్వాలు చూస్తున్నాయి. కాని వాస్తవంగా గణాంకాలను చూస్తే పొగాకు, మద్యం ఉత్పత్తులు, అమ్మకాల వల్ల ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం కన్నా అనేక రెట్లు ఎక్కువగా పొగాకు, మద్యపానం వల్ల వ్యాధులకు గురవుతున్న ప్రజల వైద్యానికి ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదే ఎక్కువగా ఉంది. ఆవేశాలను, అసూయలను దూరం చేసుకోవడం ఇతరులతో పోల్చుకొనకుండా సంతృప్తికరమైన జీవనం కొనసాగించడం వల్ల మానసిక ఒత్తిడులను తగ్గించుకోవచ్చు. అనేక వేల సంవత్సరాల కిందట స్వతహాగా దర్శించి అనుభూతి చెంది అనేక యోగ ప్రక్రియలను మన రుషులు, యోగులు మానవాళికి అందించారు. ఈ ప్రక్రియలు నేటి ఆధునిక జీవితంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ పరిష్కారాన్ని చూపిస్తున్నారు. మన యోగులు చెప్పిన విషయాన్నీ నిజాలేననీ, నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అనేక శాస్త్రీయ పరిశోధనల వల్ల తెలుస్తున్నది. యోగాలో భాగమైన ప్రాణాయామం సాధాన చేయడం వల్ల పారాసింపొథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితం చెంది, స్ట్రెస్ హార్మోనుల స్థాయి తగ్గి క్రమంగా అన్ని రకాల వల్ల ఒత్తిడులు తగ్గిపోయి రోగాలు నయమయ్యే పరిస్థితులు ఉన్నాయి. యోగాసనాలు, సూర్యనమస్కారాలు వల్ల ప్రపంచంలో ఏ శారీరక వ్యాయామాలకన్నా తక్కువ సమయంలో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా శరీరానికి వ్యాయామం జరగడమే కాకుండా, మానసికంగా భావోద్వేగాలపరంగా అనేక సానుకూల మార్పులు జరుగుతాయి. ఆరోగ్యం విషయంలో రాబోయే కాలంలో మరింతగా ఎక్కువ సమస్యలకు గురయ్యే పరిస్థితులు కనపడుతున్నాయనీ, వీటి బారిన పడకుండా ఉండాలంటే బాల్యంలోనే బలమైన పునాదులు పడాలి. ఆహార నియమాలతో పాటు యోగా, ప్రాణాయామాలు జీవితంలో ఒక ప్రధాన భాగమైతే శరీరం వ్యాధిగ్రస్తం కాకుండా నిండు నూరేళ్ళు చల్లగా ఉంచవచ్చు.

- డాక్టర్ కె.కల్పన, వైద్యులు, ప్రముఖ యోగా థెరపిస్టు.

" ప్రతి అక్షరం - ప్రజల పక్షం "
అన్న నినాదంతో నిజాలను
నిర్భయంగా వ్రాస్తూ నేడు
44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా 'ప్రజాశక్తి'
యాజమాన్యానికి,
సిబ్బందికి, రిపోర్టర్లకు,
పాఠకులకు,
అభిమానులకు ఇవే
మా హార్థిక శుభాకాంక్షలు.
44వ
వార్షికోత్సవం
పి.రాజశేఖర్‌రెడ్డి
తెలుగుదేశం పార్టీ యూత్ లీడర్,
కుంబగిరి గ్రామపంచాయతి, అట్లూరు మం॥, కడప జిల్లా.

ప్రజాశక్తి దినపత్రిక
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దిన పత్రిక
నిజాన్ని నిర్భయంగా ఎలుగెత్తి చాటుతూ...
ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా వార్తలు
ప్రచురిస్తూ ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే
దినపత్రిక 44వ వార్షికోత్సరం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
44వ
వార్షికోత్సవం
డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,
అసిస్టెంట్ ఇంజనీర్స్, టెక్నికల్ సెక్షన్
నీటిపారుదలశాఖ సర్కిల్ సిబ్బంది,
కడప, వైఎస్ఆర్ జిల్లా.

శుభాకాంక్షలు
శ్రీ శ్రీ శ్రీ
అవధూత
కాశినాయన
ఆరాధన
ఉత్సవాలు
డిసెంబర్
మాసంలో
జరుగును.
భక్తాదులు
స్వామివారి
ఆరాధనలో
పాల్గొని
నాయన వారి
ఆశీస్సులు
పొందగలరు.
ఇక్కడ నిత్య అన్నదానం ప్రత్యేకత. కాశినాయన భక్తులు అన్నదాన
కార్యక్రమానికి విరాలాలు ఇచ్చి సహకరించండి.
కాశినాయన మండలం, కడప జిల్లా.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
44వ
వార్షికోత్సవం
శ్రమజీవుల పత్రిక, కార్మిక,
కర్షక, ఉద్యోగుల అభిమాన
పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ,
ప్రజల పక్షాన నిలిచి నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు
గురుయాదవ్
విద్యానగర్, బద్వేల్.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే
పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ
వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు
44వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక
విలేకరులకు, సిబ్బందికి
శుభాకాంక్షలు...
44వ
వార్షికోత్సవం
కాసల. గురుప్రసాద్
ఆర్.ఎం.పి.వైద్యులు,
గురప్పస్వామి ప్రథమ చికిత్స కేంద్రం,
పోరుమామిళ్ల.

ప్రజాశక్తి వెన్నుదన్ను బొమ్మారెడ్డి

అన్ని దశలలోనూ బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై తొమ్మిదవ వసంతంలోకి అడుగు పెట్టిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది.

1917లో కృష్ణాజిల్లా తేలప్రోలు గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. 2006 అక్టోబరు 13న కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వున్నారు. ఆ ముగ్గురికి ఆయన కోరుకున్న పద్ధతిలోనే సంస్కరణ వివాహం జరిపించారు. తొమ్మిది పదుల నిండైన జీవితంలో అయిదు పదులు కమ్యూనిస్టు పత్రికా సంపాదకునిగా ప్రస్థానం సాగించారు. 1942లో కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రజాశక్తి రావడంతో అందులో సబ్ ఎడిటర్‌గా చేరారు. కొన్నాళ్లకే పత్రికను ప్రభుత్వం నిషేధించినా బొమ్మారెడ్డి పత్రికా రంగాన్ని విడనాడలేదు. ఆనాటి 'ఆనంద వాణి' పత్రికకు వ్యాసాలు రాస్తుండేవారు. కమ్యూనిస్టు నాయకులందరూ అజ్ఞాత వాసంలోకి వెళ్లగా బొమ్మారెడ్డి మాత్రం గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం వద్ద రహస్యంగా రాజకీయ తరగతులు నిర్వహిస్తుండేవారు. అప్పట్లో 'జనత' పత్రికను ఉపయోగించుకోవలసిందిగా గంగినేని వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి కబురంపారు. 'జనత' పత్రికను కమ్యూనిస్టు పార్టీ తీసుకుని బొమ్మారెడ్డి, మా భూమి నాటక కర్త వాసిరెడ్డి భాస్కరరావును సంపాదక వర్గంగా నిర్వహించాడు. ఆలోగా విజయవాడలో పార్టీ నాయకులపై నిర్బంధం ముమ్మరం కావడంతో పత్రికను మూసేసి బొమ్మారెడ్డిని మద్రాసు వెళ్ళమని పార్టీ ఆదేశించింది. మద్రాసులో కమ్యూనిస్టు పార్టీ ఒక లా విద్యార్థి పేరుతో 'సందేశం' అనే వార పత్రికను నడిపింది. బొమ్మారెడ్డి ఆ పత్రికలో కొద్దికాలం పనిచేశారు. ఇంతలో తాపీ ధర్మారావు గారి 'జనవాణి'లో చేరవలసిందిగా పార్టీ ఆదేశించింది. దాంతో బొమ్మారెడ్డి తాపీధర్మారావు కుమారుడు మోహనరావుతో కలిసి ఆ పత్రికలో పనిచేశాడు.

మద్రాసులో బొమ్మారెడ్డి లాంటి కమ్యూనిస్టుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా వుండేది. ఆంధ్రలో పార్టీమీద ప్రభుత్వ నిఘా ఎక్కువ కావడంతో నాయకులు మద్రాసుకొచ్చి తలదాచుకునేవారు. వారికి వసతి ఏర్పాట్లు చేసే బాధ్యత బొమ్మారెడ్డి లాంటి యువకులపై వుండేది. ఎప్పుడు పోలీసులు కన్ను తమపై పడుతుందోననే వాతావరణంలో నాయకులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. ఇంతలో తెలంగాణా పోరాటం ముగిసి ఆంధ్రలోకి తిరిగి వచ్చి పని చేయడానికి అనువైన పరిస్థితులేర్పడడంతో బొమ్మారెడ్డి విజయవాడ చేరుకుని 'ప్రజాశక్తి' వారపత్రికలో పనిచేయడం ప్రారంభించారు. విశాలాంధ్ర సంపాదకవర్గంలో చేరి పన్నెండేళ్లపాటు అంటే పార్టీలో చీలిక వచ్చేవరకు అందులో పనిచేశారు. చీలిక తరువాత సిపిఐ(ఎం) తరపున 'జనశక్తి' వార పత్రిక నిర్వహించబడుతుండేది. అప్పట్లో 'జనశక్తి' ఎడిటర్‌ను అరెస్టు చేయడంతో పత్రికా నిర్వహణ బాధ్యత పార్టీ బొమ్మారెడ్డికి అప్పగించింది. నాయకులు విడుదలైన తరువాత 'జనశక్తి' దినపత్రికగా మారినా కొన్నాళ్లకు అది మార్క్సిస్టు లెనినిస్టుల చేతికిపోయింది. ఆ తరువాత 'ప్రజాశక్తి' వారపత్రికగా మొదట కొంత కాలం నడిచి తరువాత ద్వైవార పత్రికగా, అటుపిమ్మట దినపత్రికగా మారింది. అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై ఏడవ వసంతంలోకి అడుగిడిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి 'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది. ◆

ప్రజాశక్తి తొలి సంపాదకుడు

మద్దుకూరి చంద్రం

కృష్ణాజిల్లా వెంట్రప్రగడ గ్రామంలో 1907లో జన్మించిన మద్దుకూరి చంద్రశేఖరరావుగారు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి అనేకసార్లు జైలుశిక్షను అనుభవించారు. ఆ తరువాత అంచెలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగి 1935-36లో కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆ పిమ్మట కొంతకాలం కాంగ్రెస్‌లోనే వామపక్షవాదిగా ఉండి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. అటుపిమ్మట కమ్యూనిస్టు పార్టీలో చేరి నాయకత్వ స్థాయికి ఎదిగారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యంలో ఉన్న కంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకత్వంలో 1973లో రాజమండ్రిలో నెలకొల్పిన నవశక్తి వారపత్రికకు ముద్దుకూరి చంద్రశేఖరరావుగారు సంపాదకులుగా వ్యవహరించారు. ఆ తరువాత ఆ పత్రిక విజయవాడకు తరలించారు. నిర్బంధ కాలంలో రహస్యంగా నిర్వహించిన స్వతంత్ర భారత్‌కు ఆయన సంపాదకుడిగా ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీకి బహిరంగంగా పనిచేయడానికి అవకాశాలు ఏర్పడిన తరువాత పార్టీ అధికార పత్రికగా ప్రారంభించబడిన ప్రజాశక్తి వారపత్రికకు 1942 నుండి 45 వరకూ సంపాదకులుగా ఆయన పనిచేశారు. అటుపిమ్మట 1952లో విశాలాంధ్ర దినపత్రికగా మారినప్పుడు దాని సంపాదకత్వ బాధ్యతలను ఆయన నిర్వహించారు. ప్రారంభంలో ప్రచురించబడిన నవశక్తి, ప్రజాశక్తి , విశాలాంధ్ర పత్రికలకు సంపాదకత్వాన్ని నెరపిన కారణంగా ఆయనకు కమ్యూనిస్టు పత్రికల పితామహుడుగా పేర్కొనడం జరిగింది. పత్రిక సంపాదకుడుగా ఉంటూనే తన వ్యాసాలద్వారా ఆయన అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి ప్రజానాట్యమండలి కృషికి ఎంతగానో తోడ్పడి తెలుగు ప్రజల సాంస్కృతిక పునరుజ్జీవనానికి సహాయపడిన వారిలో ఆయన ప్రముఖులు. ◆

ప్రజాశక్తి! రా!

గొంతులేని వాళ్ల గోడు తెలపడానికి రా!
డంబాలను, ఆడంబరాలను హతమ ర్చడానికి
అబద్ధాల చీకట్ల మీదికి స్వేచ్ఛా స్వతంత్రపు
స్వర్ణకాంతులు ప్రసరించడానికి
ప్రపంచాన్ని మార్చడానికి
ప్రజాశక్తి!రా!
- మహాకవి శ్రీశ్రీ

పత్రికా రంగం - సుందరయ్య

విజయవాడలో ప్రస్తుతమున్న విశాలాంధ్ర భవన నిర్మాణం జరిగే సందర్భంగా ఆ ప్రాంతానికి 'సుందరయ్య నగర్' అని నామకరణం చేయాలని అప్పటి పార్టీ విజయవాడ నగర కమిటీ నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ననుసరించి ఆయన పేరుతో ఒక బోర్డు పెట్టి ఆ సందర్భంగా జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఆ వార్తను 'సుందరయ్య నగర్ ప్రారంభోత్సవం' శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించారు. ఆ వార్త పేపరులో పడిన సాయంత్రమే సుందరయ్య ఎక్కణ్ణుంచో విజయవాడ వచ్చారు. పత్రికలో ఆ వార్త చూసి ఆయనెంతో చికాకు పడ్డారు. తతిమ్మా ఎడిషన్లలో ఆ వార్త ప్రచురించవద్దని ఆయన సంపాదకవర్గాన్ని కోరారు. తర్వాత తన పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును కూడా తీసివేయించారు. ఆ విధంగా ఆయన వ్యక్తి ఆరాధనాతత్వాన్ని వ్యతిరేకించి ఆనాడే తన విలక్షణమైన వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నారు. జనశక్తి దినపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా జరిగే సభ అది. హాజరైన జనం 'సుందరయ్య జిందాబాద్' అని నినాదాలు చేస్తుంటే ఆయన వారిని వారించారు. అలాంటి నినాదాలు తనకు నచ్చవనీ, తాను చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగా ఉండి విధి నిర్వహణలో మృతి చెందినప్పుడే అలాంటి పొగడ్తలు కురిపించవచ్చుగానీ.. తాను జీవించి ఉండగా జిందాబాద్ నినాదాలు ఇవ్వొద్దని ఆయన నిర్ధ్వంధంగా చెప్పారు. అలాగే తన పేరిట విగ్రహాలను వేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టేవారు. విగ్రహాలకు బదులుగా గ్రంథాలయాల వంటివాటిని స్థాపించి ప్రజల్లో చైతన్య, విజ్ఞాన కాంతులను ప్రసరింపచేయాలని కోరేవారు.

సుందరయ్యకు ఓసారి పెద్ద జబ్బు చేసింది. ఆయన మాస్కోకు చికిత్సకు వెళ్లేముందు మద్రాసు ఆసుపత్రిలో ఉంటున్న ఆయనను పరామర్శించి వీడ్కోలు చెప్పేందుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మద్రాసు వెళ్లారు. మీరు ఆరోగ్యంతో తిరిగి రావాలని తాను ఆంకాంక్షిస్తున్నాననీ, అయితే ఈ సందర్భంగా మీ కోరిక ఏమిటనీ సుందరయ్యను ప్రశ్నించారు. దీనికాయన తనకెలాంటి సదుపాయాలూ సమకూర్చవద్దనీ, తెలంగాణా పోరాటంలో పాల్గొని ఇంకా జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టులను విడుదల చేస్తే సంతోషించగలననీ చెప్పారు. ఈ విషయమై ఎంతోకాలంగా విన్నపాలు పంపినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సుందరయ్య కోరిక మేరకు ఆనాటికి జైళ్లలో ఉన్న తెలంగాణా పోరాట యోధులందరినీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణా వీరుడు నల్లా నరసింహులు తన ఆత్మకథలో రాసుకున్నారు.

సుందరయ్య మాస్కోలో చికిత్స పొందుతున్న సందర్భంలో జనశక్తి పత్రికలో.. ఆసుపత్రిలో ఉన్న సుందరయ్యను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుస్లోవ్ వచ్చి పరామర్శించారనే వార్త వచ్చింది. ఈ వార్తను సుందరయ్య మాస్కోలో చూశారు. వెంటనే అప్పటి జనశక్తి సంపాదక బాధ్యతలు చూస్తున్న బొమ్మారెడ్డికి సుందరయ్య మాస్కో నుంచి ఓ ఉత్తరం రాశారు. 'నేనుగానీ, లీలగానీ ఈ వార్తను పంపలేదు. ఇక్కడ డాక్టర్లు తదితరులు నన్ను శ్రద్ధగా చూస్తున్నారనేది వాస్తవమే. కానీ సుస్లోవ్ వచ్చి నన్ను పరామర్శించారన్నది నిజంకాదు. ఆ వార్త మీకెలా వచ్చిందో. అది సున్నితమైన అంశమిది. మన పత్రికలో ఆ పొరబాటును సరిదిద్దండి' అని ఉత్తరంలో రాశారు. సుస్లోవ్ అంతటి గొప్ప నాయకుడు తనను పరామర్శించడానికి వచ్చినా.. ఆనాటి రాజకీయ పరిస్థితి దృష్ట్యా నిర్మోహమాటంగా ఆ వార్తను సరిచేయమనడం సుందరయ్య సున్నిత రాజకీయ దృక్పథానికి చిహ్నం. ఆయన అనారోగ్యంతో ఉన్నా అదే ఉత్తరంలో.. ఇక్కడ కామ్రేడ్స్ పరిస్థితి గురించి సవివరంగా తెలుపాల్సిందిగా రాయడం విశేషం. సుందరయ్య క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించేవారు. ఓసారి ప్రజాశక్తిలో పనిచేసేవారిలో అకస్మాత్తుగా నలుగురు సబెడిటర్లు జబ్బు పడ్డారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మారెడ్డి వద్దకు సుందరయ్య వచ్చి.. అస్వస్థత చెందిన సబెడిటర్లు తిరిగి పనిలోకి వచ్చేంతవరకూ రచయితలుగా ఉన్న

నలుగురిని నేను పంపుతాను. అందుకు నీవు అంగీకారం తెలుపుతావా? అని అనుమతి కోరారు. నిజంగా ఆయన స్థానమేమిటీ, నా స్థానమేమిటీ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సంపాదక బాధ్యతలు నిర్వహిస్తున్న తన అంగీకారాన్ని కోరడం సుందరయ్య క్రమశిక్షణకూ, నమ్రతకూ ప్రబల నిదర్శనమని బొమ్మారెడ్డి తన స్వీయ గ్రంథం 'జ్ఞాపకాలు-అనుభవాలు'లో పేర్కొన్నారు. ◆

పత్రికా రచనలో వీరేశలింగం కొత్త ఒరవడి

పత్రికారచనలోనూ వీరేశలింగానికి కొత్త ఒరవడే! వివేకవర్ధని పత్రిక ద్వారా అవినీతిపరులపై యుద్ధం సాగించి వారిని హడలెత్తించాడు. సంఘంలోని ఇతర దురాచారాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడానికి పత్రికను ఆయుధంగా వాడుకున్నాడు. 1881 డిసెంబరు 11న తమ ఇంట్లో మొట్టమొదటి వితంతు వివాహం చేశాడు. ఈ పెళ్ళి పెద్ద ఆందోళనకు దారి తీసింది. పెళ్ళికి వెళ్ళినవాళ్ళందరినీ సమాజం నుంచి వెలి వేశారు. అయినా, పట్టువదలని వీరేశలింగం తరువాతి కాలంలో సుమారు 40 వితంతు వివాహాలు జరిపించాడు. మూఢ విశ్వాసాలు, సనాతనాచారాలపై ఆయన జరిపిన పోరాటం చిరస్మరణీయం, ఇప్పటికీ అనుసరణీయం. ఆయన కాలక్షేపం కోసం చేసిన రచన ఒక్కటీ లేదు. అన్నీ సంఘ సంస్కరణ, ఉద్ధరణ కోసమే!

తెలుగు నాట మూఢాచారాలు, కులమత భావబేధాలూ, కుతర్క కుహనా విలువలూ రాజ్యమేలుతున్న నాటి తరుణంలో–ప్రచండ భాస్కరుడిలా ప్రభవించాడు వీరేశలింగం. పుట్టటమే సంఘసంస్కరణ కోసం పుట్టాడా అన్నట్టు జీవితమంతా ఆ దిశగా అవిరళమైన, అసామాన్యమైన కృషి చేశాడు. ఎవరు నిరసించినా, ఎందరు అవహేళన చేసినా పట్టించుకోలేదు. తాను చేస్తున్నది సమాజానికి మేలు చేసేదని బలంగా నమ్మాడు. అదిలింపులకు, బెదిరింపులు తలవొంచలేదు. అసలు సిసలు కార్యవాదిగా ముందుకు దూసుకుపోయాడు. దెయ్యాలు లేవని నిరూపించ టం కోసం బాల్యంలోనే శ్మశానాన్ని సందర్శించిన గుండెధైర్యం తనది. పుస్తకం కొనేంత డబ్బు చేతిలో లేనప్పుడు– పూర్తి సొమ్ము సమకూరేదాకా దుకాణంలోనే కూచొని వసు చరిత్రను చదివిన జిజ్ఞాస తనది. జీవితాంతం అదే ఒరవడి.

వీరేశలింగం 1848 ఏప్రిల్ 16న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. నాలుగేళ్ళ వయసులో తండ్రి చనిపోయాడు. పెదతండ్రి, నాయనమ్మల పెంపకంలో అల్లారుముద్దుగా పెరిగాడు. ఐదో ఏట బడిలో చేరి, బాల రామాయణం, ఆంధ్ర నామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం వంటివి నేర్చుకున్నాడు. పన్నెండో ఏట రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు చదువులో చేరాడు. చిన్నప్పటినుంచి అన్ని తరగతుల్లో ప్రథమ శ్రేణిలోనే ఉండేవాడు. తన పదమూడో ఏట ఎనిమిదేళ్ళ రాజ్యలక్ష్మమ్మతో బాల్యవివాహం జరిగింది. పెద్దయ్యాక వీరేశలింగం ఇటువంటి దురాచారాల నిర్మూలనకే కృషి చేశాడు. చదువుకునే రోజుల్లో కేశవ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు వంటి వాటి వల్ల ప్రయోజనం లేదని, దయ్యాలు, భూతాలు వంటివి లేనేలేవని చిన్నప్పుడే బలంగా నమ్మేవాడు.

1867లో పెదనాన్న మరణంతో ప్రభుత్వోద్యోగంలో చేరాలని ప్రయత్నించాడు. కానీ లంచం ఇవ్వనిదే ఉద్యోగం రాదని తెలిసి, ఆ ప్రయత్నం విరమించాడు. కొన్నాళ్ళ న్యాయవాద వృత్తి ఆసక్తి చూపినా, అందులోనూ అవినీతి, అబద్ధాలూ ప్రబలంగా ఉన్నాయని భావించి, అదీ మానుకున్నాడు. ఆఖరికి బోధనా వృత్తిని స్వీకరించాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చేయడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని పత్రికను ప్రారంభించాడు. 'సంఘంలోని అవకతవకలను ఎత్తిచూపడం, దురాచారాల నిర్మూలన, ప్రభుత్వ వ్యవస్థలో ప్రబలంగా ఉన్న అవినీతిని ఎత్తిచూపి, అవినీతిపరులను సంఘం ముందు పెట్టడం' లక్ష్యాలుగా పత్రిక నడిపాడు. ఎంతోమంది అవినీతిపరుల బాగోతాలను సోదాహరణంగా బయటపెట్టి, ఇన్వెస్టిగేషన్ జర్నలిజానికి కూడా ఆయనే తొలి అడుగు వేశాడు. తరువాత హాస్య సంజీవిని అనే హాస్య పత్రికను ప్రారంభించాడు. తెలుగులో మొట్టమొదటి ప్రహసనాన్ని ఈ పత్రికలోనే ప్రచురించాడు. కందుకూరి ఇటు సంఘ సంస్కరణకు, అటు సాహిత్య సృజనకూ సమ ప్రాధాన్యం ఇచ్చి, ఎంతో సేవ చేశారు. అనేకానేక రంగాల్లో ఆయన ప్రజ్ఞాశాలి, కార్యవాది. అందుకనే తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా పేరొందాడు. చెప్పటం కన్నా చేయటమే పనిగా పెట్టుకున్న మహా మనీషి ఆయన. స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కోసం పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు. అన్ని కులాల పిల్లలూ ఒకేచోట కూర్చొని విద్యాభ్యాసం చేసే మార్పుకు శ్రీకారం చుట్టాడు. అంటరాని కులాలుగా సమాజం దూరం పెట్టిన వారికి చదువు చెప్పడంతో పాటు పలకాబలపం, పుస్తకాలూ సమకూర్చారు. అప్పటి సమాజంలో బాలికలకు చిన్నప్పుడే పెళ్ళిళ్ళు చేస్తే– వారు కాపురాలకు పోకముందే భర్తలు మరణిస్తే– వితంతువులై అనేక కష్టనష్టాలు ఎదుర్కొనేవారు. వారికి మరోక వివాహం నిషిద్ధం. అది దురాచారమని చెప్పటమే కాదు; ఎన్నో సాహసాలకు తెగించి, విమర్శలకు తలొగ్గి వితంతు పునర్వివాహాలకు పూనుకున్నాడు వీరేశలింగం. తొలుత ఆయన వెంట నడిచిన మిత్రులు అనేకమంది తరువాత తప్పుకున్నారు. అప్పటి కుల కట్టుబాట్లకు జడిచి, వెనక్కు మళ్ళారు. అయినా, వీరేశలింగం వెనుదిరిగి చూడలేదు. కుల బహిష్కరణను ఎదుర్కొన్నాడు. సామాజిక వెలిని బేఖాతరు చేశాడు. వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసే దుష్ప్రచారం ఎంత చేసినా చలించలేదు. ఒకానొక దశలో వితంతు పునర్వివాహాలు చేస్తున్నప్పుడు– ఊళ్లో అందరూ సహాయ నిరాకరణ చేసినా– పనులన్నీ ఆయనా, ఆయన జీవనసహచరి రాజ్యలక్ష్మమ్మ చక్కబెట్టారు. గోదావరి నది నుంచి నీళ్ళు మోసి వీరేశలింగం సదాశయాన్ని నెరవేర్చటంలో రాజ్యలక్ష్మమ్మ అడుగడుగునా తోడుగా నిలిచారు.



ఆంధ్రదేశంలో ఆయనే బ్రహ్మ సమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా ఆయనతోనే మొదలయింది. సమాజసేవ కోసం 1905లో హితకారిణి సమాజం నెలకొల్పి, తన యావదాస్తిని దానికి ఇచ్చేశాడు. తెలుగు పండితుడిగా 25 ఏళ్ల పాటు పాటు రాజమండ్రిలో, ఐదేళ్ల పాటు మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో పనిచేశాడు. 130కి పైగా గ్రంథాలు రాశాడు. అనేక సాహిత్య ప్రక్రియలకు ఆయనే ఆద్యుడు. తొలి తెలుగు నవల రాజశేఖర చరిత్రను రాశాడు. అప్పటివరకూ కథల్లో దేవుడో, రాజాధిరాజులో కథానాయకులైతే – రాజశేఖర చరిత్రలో సామాన్యుడే కథానాయకుడు. ప్రహసనాలు పేరిట సమాజంలో మూఢాచారాలను, దురాచారాల ను దుయ్యబట్టారు. తన రచనలతో ఛాందసవాదుల వాదనలను పూర్వపక్షం చేస్తూ, ఆధునిక ఆలోచనాపరుల్లో చైతన్యం నింపారు. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. పిల్లల కోసం వాచకాలు తయారు చేశాడు. ఆయన వెలువరించిన ఆంధ్ర కవుల చరిత్ర ప్రత్యేక ఖ్యాతి గడించింది. ఆయన ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉన్నా– ఎక్కడా ఏ విషయంలోనూ జాప్యం చేసి ఎరగడు. పగటివేళ సంఘ సంస్కరణ, రాత్రుళ్ల గ్రంథరచన చేసేవాడు.

సమాజం మార్పు కోరే ప్రతి ఒక్కరికీ వీరేశలింగం జీవితం ఒక పాఠ్యపుస్తకం. ఉన్న సమాజాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నప్పుడు యథాతథవాదులు, స్వార్థపరులూ అనేక రూపాల్లో ఆటంకాలు కల్పిస్తారు. అపప్రథలకు గురి చేస్తారు. అయినా, లక్ష్యపెట్టకముందుకు వెళ్లటమే– కార్యశీలుర లక్షణం. అదే వీరేశలింగం జీవిత సందేశం.

- సాహితి

తెలుగు తొలి దినపత్రిక ఆంధ్రపత్రిక

తెలుగులో పూర్తిస్థాయి దినపత్రిక ఆంధ్రపత్రికను స్థాపించి, నిర్వ హించిన కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు చిరకాలం స్మరించుకోదగిన మహనీయుడు.

అంతకుముందు అనేకమంది కొద్దికాలంపాటు చిన్నా పెద్దా పత్రికలు నెలకొల్పి నడిపించి వుండవచ్చు. అవి అంతగా పత్రికా వ్యవస్థలో రాణించలేకపోయాయి. నాగేశ్వరరావు గారు 1908 ఆగస్టు 8వ తేదీన ఆంధ్రపత్రికను తెలుగు వారపత్రికగా స్థాపించారు. ఆయన స్వదేశీ పరిశ్రమలను స్థాపించాలన్న వాంఛతో కలకత్తా, బంబాయివంటి నగరాలను సందర్శించి చివరికి బంబాయిలో అమృతాంజనం పరిశ్రమను నెలకొల్పారు. తెలుగువారిలో స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించాలనే లక్ష్యంతో ఆంధ్రపత్రికను స్థాపించారు. ఆంధ్రపత్రికను 1914 ఏప్రిల్ 1వ తేదీన మద్రాసుకు తరలించి, దానిని దినపత్రికగా వెలువరించారు.

రాజద్రోహం నేరం కింద మూడు సంవత్సరాలపాటు కఠిన కారాగార శిక్ష అనుభవించిన గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారితో మాట్లాడేందుకే కొందరు భయపడే ఆ రోజుల్లో ఆయన్ను 'ఆంధ్రపత్రిక' దినపత్రికకు మొదటి సంపాదకుడిగా నియమించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ యజమాని రామనాథ్ గోయెంకా మద్రాస్‌లో 1938లో తెలుగు దినపత్రికగా 'ఆంధ్రప్రభ'ను స్థాపించేవరకూ తెలుగువారికి ఆంధ్రపత్రిక

ఏకైక దినపత్రికగా వెలుగొందింది.

ఆంధ్రపత్రిక ద్వారా తెలుగు ప్రజలను రాజకీయంగానూ, సాంఘికంగానూ చైతన్య పరిచారు. అంతేకాదు. 'భారతి' అనే సాహిత్య పత్రికను కూడా నెలకొల్పి సాహిత్య, సాంస్కృతిక, కళారంగాలను ప్రోత్సహించారు. తన పత్రిక ద్వారా అనేక మంది పాత్రికేయులను, రచయితలను పెంపొందించడానికి సహాయపడ్డారు.

దినపత్రికను నిర్వహించడం ఆ రోజుల్లో ఎంతగానో నష్టదాయకమైనప్పటికీ నాగేశ్వరరావుగారు వెనుకాడకుండా ఆంధ్రపత్రికను కొనసాగించారు.

తెలుగు ప్రజలకు దినపత్రికను తొలిసారిగా అందించి మహత్తర సేవచేసిన కాశీనాధుని నాగేశ్వరరావుగారు అత్యంత పూజనీయుడనీ, ఆయన ఫొటోను ప్రజాశక్తి కార్యాలయంలో వుంచడం సముచితమని సుందరయ్యగారు సలహా ఇచ్చారంటే

ఆయన కృషి పట్ల ఎంతగా గౌరవాభిమానాలున్నాయో గ్రహించవచ్చు. నాగేశ్వరరావుగారు కృష్ణా, ఉభయ గోదావరుల సంయుక్త నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర శాసనసభకు పెద్ద మెజారిటీతో ఎన్నికయ్యారు. విజయవాడలోని ఆయనకు చెందిన దుర్గాభవనం కాంగ్రెస్ కార్యకలాపాలకు నిలయంగా ఉండేది. ◆

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

J.Bala Narayana Reddy, Contractor

A-1 Facility and property Managers Private Limited

XPERT Security Agency

Cin:U74999MH20079TC170689

Governament Medical Colloge Governament General Hospital, Governament Dental College And Hospital, Nursing College, Rims, Kadapa.